30-6Pg1exHMNWJQE.qxd:30-6Pg1exHMNWJQE.qxd 1/1/02 6:48 AM Page 1


WWW.VAARTHA.COM
epaper.vaartha.com
: fb.com/vaartha

Published from ,Srikakulam Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

శ్రీకాకుళం
30-6-2024 ఆదివారం
సంపుటి: 30 సంచిక: 151
పేజీలు: 12 వెల: 8.00

# ఇక ఇళ్లవద్దకే పెన్షన్లు



- రేపటినుంచి పంపిణీ చేయనున్న గ్రామ సచివాలయ ఉద్యోగులు
- బకాయిలతో కలిపి రూ. 7 వేలు చొప్పున పంపిణీ
- పెన్షన్ల పెంపువల్ల రూ. 819 కోట్ల అదనపు భారం
- ప్రజా సంక్షేమానికి 'ఎన్టీఆర్ భరోసా': సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల ఆశలు,ఆకాంక్షలు నెరవేర్చటమే కూటమి ప్రభుత్వ కర్తవ్యమని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.రాష్ట్రంలో ఎన్టీఆర్ పెన్షన్ భరోసా లబ్దిదారులందరికి సిఎం చంద్రబాబు బహిరంగ లేఖను రాసారు.ప్రజలందరి మద్దతుతో అండగా నిలుస్తూ, సంక్షేమం చూసే ప్రజా ప్రభుత్వం ఏర్పాటైంది. ఏ ఆశలు, ఆకాంక్షలతో ప్రజలు ఓట్లేసి గెలిపించారో వాటిని నెరవేర్చడమే తక్షణ,ప్రథమ కర్తవ్యం అన్నారు.ఎన్నికల ప్రణాళికలో చెప్పినట్లు పెన్షన్లు ఒకే సారి రూ.1000లు పెంచామన్నారు. అంతే కాకుండా వాటిని ఏప్రిల్ నెల నుంచి అమలు చేస్తున్నామన్నారు.ఇందు వలన పెన్షన్‌దారులకు ఈ నెల బకాయిలతో కలిపి రూ.7వేలు, ఆగస్టు నుంచి నెలకు రూ.4వేలు అందుతాయన్నారు. దివ్యాంగులకు రూ.3000 పెంచామన్నారు. ఇక నుంచి వారికి రూ.6000 పెన్షన్ ఇస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు.28 వర్గాలకు చెందిన 65,18,496 మంది పెన్షన్ లబ్దిదారులకు జూలై1వ తేది నుంచి పెంచిన ఫించన్లు ఇంటి వద్దనే గ్రామసచివాలయ సిబ్బంది ద్వారా అందిస్తామని తెలిపారు.

కొత్త ప్రభుత్వం ముందు అనేక ఆర్థిక సమస్యలు ఉన్నా, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుంచే మంచి చేసే నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు.పెన్షన్లు పెంపువల్ల ప్రభుత్వంపై నెలకు అదనంగా రూ.819కోట్లు భారం పడుతుందన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం ఈ నిర్ణయం వెంటనే అమలులోకి వస్తుందన్నారు.

ఎన్నికల సమయంలో వికృత రాజకీయాల >>2

## స్వయంగా పెన్షన్లు పంపిణీ చేయనున్న సిఎం

**అమరావతి, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జూలై 1వ తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. మంగళగిరి నియోజకవర్గం పెనుమాకలో ఉదయం 6 గంటలకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎం పాల్గొంటారు. అనంతరం జరిగే ప్రజావేదిక కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులు, ప్రజలతో సిఎం ముచ్చటిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 65,18,496 మంది లబ్దిదారులకు రూ.4,408 కోట్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా స్వయంగా సిఎం కూడా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, ఎంపిలు అంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కానున్నారు.



# జయహో భారత్

## రెండోసారి టి-20 ప్రపంచకప్ కైవసం

## నెరవేరిన 17 యేళ్ల కల

## 7 పరుగుల తేడాతో సౌతాఫ్రికాపై విజయం

## ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ విరాట్ కోహ్లీ

**బ్రిడ్జిటౌన్(బార్బడోస్),జూన్ 29:** హోరాహోరీగాసాగిన పొట్టికప్పు టోర్నీలో భారత్ విజయభేరి మోగించింది.చివరి రెండు ఓవర్లు అత్యంత ఉత్కంఠగా సాగిన ఫైనల్‌మ్యాచ్‌లో ఏడు పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై టీమిండియా విజయం సాధించింది. పొట్టిప్రపంచకప్‌ఫైనల్‌పోరులో దక్షిణాఫ్రికా తొలి టైటిల్ ఆశలకు టీమిండియా చెక్‌పెట్టింది. ఆల్‌రౌండ్‌షోతో చెలరేగిన టీమిండియా 17 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతు సగర్వంగా టి20 ట్రోఫీని ముద్దాడింది. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ ఏడు వికెట్ల నష్టానికి 176 పరుగులుచేసి దక్షిణాఫ్రికాకు భారీ లక్ష్యం విధించింది.తదనంతరం బ్యాటింగ్‌చేపట్టిన దక్షిణాఫ్రికా ఎనిమిది వికెట్ల నష్టానికి నిర్ణీత 20 ఓవర్లలో 169 పరుగులు >>2



## కాంగ్రెస్ అగ్రనేత, మాజీమంత్రి డిఎస్ కన్నుమూత

### కొంత కాలంనుంచి అస్వస్థతతో శ్రీనివాస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్29:** సీనియర్ రాజకీయ నేత,మాజీ మంత్రి, రాష్ట్ర మాజీ పిసిసి చీఫ్, మాజీ రాజ్యసభ సభ్యుడు ధర్మపురి శ్రీనివాస్(75) కన్నుమూశారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో తెల్లవారుజమున 3 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. డిఎస్ >>2

## మాజీ ఎంపి రమేష్ రాథోడ్ కన్నుమూత



**హైదరాబాద్, జూన్ 29 ప్రభాతవార్త:** ఆదిలాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు రమేష్‌రాథోడ్(59) కన్ను మూసారు. శుక్రవారం అర్ధరాత్రి ఉట్నూర్‌లోని తన నివాసంలో అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు ఆయన్ను జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి తరలించారు. అక్కడ పరిస్థితి >>2

## యుద్ధవిన్యాసాల్లో అపశ్రుతి

### కాల్వపల్లె ఆర్మీ జవాన్ మృతి



**గిద్దలూరు టౌన్, ప్రభాతవార్త :** భారత సైన్యం లద్దాఖ్ సమీపంలో చేపట్టిన యుద్ధ విన్యాసాల్లో అపశృతి చోటు చేసుకోవడంతో గిద్దలూరు నియోజకవర్గం రాచర్ల మండలం కాల్వపల్లెకు చెందిన ఆర్మీ జవాన్ మృతి చెందాడు. ఈ మేరకు ఆర్మీ అధికారులు కుటుంబీకులకు సమాచారం అందించారు. శనివారం తెల్లవారుజామున చోటు చేసుకున్న సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కాల్వపల్లెకు చెందిన ముత్తుముల రామక్రిష్ణారెడ్డి (47) ఆర్మీలో విధులు నిర్వహిస్తున్నారు. కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్ సమీపంలోని భారతదేశ వాస్తవాధీనరేఖ సమీపంలో భారత సైన్యం యుద్ధవిన్యాసాలు చేప >>2



శనివారం సిఎం చంద్రబాబును సత్కరిస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ డా.మధబానందకర్

# పూర్తి స్థాయిలో ఎయిమ్స్ అభివృద్ధి

## జాతీయ స్థాయిలో నిలబెడతాం

### సిఎం చంద్రబాబుతో మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్ డా.మధబానందకర్ భేటీ

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎయిమ్స్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.దేశంలో టాప్-3 స్థానంలో ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. సిఎం చంద్రబాబు నాయుడుతో మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్ డా.మధబానందకర్ భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయనను సిఎం చంద్రబాబు సత్కరించారు. ఎయిమ్స్ డైరెక్టర్ డా.మధబానందకర్ కూడా సిఎం చంద్రబాబును సత్కరించారు.వారిద్దరి భేటీలో ఎయిమ్స్‌కు ఎదురవుతున్న పలు సమస్యలను సంస్థ డైరెక్టర్ చంద్రబాబుకు వివరించారు.అటవీ భూమిగుండా పైప్ లైన్ నిర్మాణం విషయంలో సమస్యలు ఉన్నాయని ఆయన తెలిపారు. అదే విధంగా విద్యుత్ సరఫరా విషయంలో కూడా ఉన్న సమస్యలు సిఎం దృష్టికి తెచ్చారు. 192 ఎకరాలకు గాను 182 ఎకరాలు సంస్థ కోసం ఇచ్చారని మరో 10 ఎకరాలు ఇస్తే ఎయిమ్స్ విస్తరణ పనులు చేస్తామని సిఎంకు డైరెక్టర్ వివరించారు. ఎయిమ్స్‌లో అందుతున్న సదుపాయాలపై ఒకసారి వచ్చి పరిశీలించాలని సిఎం చంద్రబాబు నాయుడుని డైరెక్టర్ ఆహ్వానించారు. ప్రతిష్టాత్మక ఎయిమ్స్ సమస్యల వలయంలో చిక్కుకుపోవడంపై సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో దీనిపై పూర్తి స్థాయి సమీక్ష చేసి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 5 ఏళ్ల పాటు గత ప్రభుత్వం కనీసం నీటి సమస్య తీర్చకపోవడంపై ఆయన విస్మయం వ్యక్తం చేశారు. సాంకేతిక, ఆర్థిక సమస్యలతో ఎయిమ్స్‌కు మంచినీటి సరఫరా చేసే పనులు నిలిచిపోవడం సరికాదని సిఎం అన్నారు.

సమస్యలు సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని సిఎం హామీ ఇచ్చారు.గతంలో తమ తెలుగుదేశం ప్రభుత్వంలో రూ.1,618 >>2



## ఇంటెలిజెన్స్ చీఫ్‌గా మహేష్‌చంద్ర లడ్హా

**విజయవాడ.జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఇంటిలిజెన్స్(నిఘా) విభాగం అధిపతిగా మహేష్‌చంద్ర లడ్హా నియమించే దిశలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఆ దిశలో చర్యలు చేపట్టనున్నది.1998 బ్యాచ్ ఐపిఎస్ అధికారైన లడ్హా సీఆర్‌పీఎఫ్‌లో ఐజీగా కొనసాగుతున్నారు. ఆయనను కేంద్ర సర్వీసుల్లో డిప్యూటేషన్ ముగించుకుని తిరిగి రాష్ట్రానికి రెండు రోజుల్లో రానున్నారు.ఆయన రిపోర్టు చేసిన వెంటనే లడ్హాను ఎపి నిఘా విభాగం అధిపతిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసే దిశలో చర్యలు తీసుకుంది.2005 ప్రకాశం జిల్లా >>2

# తెలంగాణ నుంచి ఇంకా ఎంత రావాలి!

## విభజన చట్టం ప్రకారం రావలసిన ఆస్తులపై మంత్రి నారాయణ సమీక్ష

### షీలాబిడే కమిషన్ నివేదిక మేరకే ముందుకు వెళ్లాలని నిర్ణయం



**సచివాలయం. జూన్ 29. ప్రభాతవార్త:** విభజన చట్టం ప్రకారం ఏపీకి రావాల్సిన ఆస్తులపై మంత్రి నారాయణ విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో హౌసింగ్ బోర్డ్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్లుగా హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు కూడా పదేళ్లు ముగిసింది. అయినప్పటికి రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉమ్మడి ఆస్తుల విభజన ఇంకా పూర్తి కాలేదు. ఇప్పటికే వేల కోట్ల ఆస్తుల ఉన్న సంస్థల విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా తొమ్మిది, పదో షెడ్యూల్‌లో ఉన్న సంస్థల మధ్య విభజన ఇంకా కొలిక్కి రాండం లేదు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్లు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలు జనాభా ప్రాతిపదికన ఆస్తులు, అప్పులు పంపిణి చేసుకోవాలని ఉందని, కానీ ఆ తరువాత పంపకాల విషయంలో ఎక్కడ ఉన్నవి ఆ రాష్ట్రానికే చెందాలని తెలంగాణ ప్రభుత్వం కొత్త అంశాన్ని తెరమీదకు తెచ్చిందని, దీంతో ఇప్పటికే కొన్ని సంస్థలు విషయంలో పీటముడి వీడటం లేదన్నారు. ఇలాంటి సంస్థల్లో కొన్ని సంస్థలు మున్సిపల్ శాఖకు చెందినవి కూడా ఉన్నాయన్నారు.

**షీలా బిడే కమిటీ నివేదిక ప్రకారమే ముందుకెళ్లాలని నిర్ణయం**

హైదరాబాద్‌లో ఉన్న ఏపీ హౌసింగ్ బోర్డ్, డెక్కన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ల్యాండ్ హోల్డింగ్ ఆస్తులపై గతంలోనే ఆస్తులు అప్పులు, జనాభా ప్రాతిపదికన విభజించడమైంది. విభజన ప్లాన్‌ను కూడా అధికారుల కమిటి ముందుంచారు. సదరు ప్లానును పరిశీలించిన తరువాత ఎక్స్ పర్ట్ కమిటీ కొన్ని సిఫార్లులు చేసిందని, ఈ సిఫార్సులను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లగా అక్కడ ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు మంత్రి వివరించారు. ఏపీ హౌసింగ్ బోర్డ్ లెక్కల ప్రకారం తెలంగాణ నుంచి సుమారు 5170 కోట్లు ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సి ఉందన్నారు. ఆయా సంస్థల ఆస్తులకు సంబంధించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి నారాయణ ఆదేశించారు. ఈ సమావేశానికి పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సంఘాల్ తదితర అధికారులు హాజరయ్యారు.



శనివారం తెలంగాణలోని కొండగట్టు ఆలయాన్ని సందర్శించి మొక్కులు తీర్చుకున్న డి.సిఎం పవన్ కల్యాణ్

# కొండగట్టు అంజన్నను దర్శించిన పవన్

## ముడుపు విప్పి మొక్కులు చెల్లించుకున్న డిప్యూటీ సిఎం

### అపూర్వ స్వాగతం పలికిన అభిమానులు

**మల్యాల,జూన్ 29, ప్రభాత వార్త:** జనసేన అధినేత, పవర్ స్టార్, డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ శనివారం తెలంగాణలో ప్రసిద్ధి చెందిన జగిత్యాల జిల్లాలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయన రాక సందర్భంగా అభిమానులు వేల సంఖ్యలో వచ్చి స్వాగతం పలికారు. కాగా పవన్ కల్యాణ్ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అంజన్న సన్నిధిలో కట్టిన ముడుపులను చెల్లించేందుకు కొండగట్టుకురాగా ఆలయ అర్చకులు, వేద >>2

# అమరావతిలో ప్రభుత్వ భవనాలకు 1575 ఎకరాలు

## నోటిఫై చేస్తూ గెజిట్ జారీ

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని అమరావతి ప్రాంతంలో చేపట్టనున్న ప్రభుత్వ భవన సముదాయాలను నోటిఫై చేస్తూ ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. మాస్టర్ ప్లాన్ ప్రకారం అమరావతిలో ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలు నిర్మించనున్నారు.,ప్రభుత్వ కాంప్లెక్స్ ప్రాంతమైన 1575 ఎకరాల ప్రాంతాన్ని సీఆర్డీఏ నోటిఫైచేసింది. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా జోనింగ్ నిబంధనల ప్రకారం నోటిఫై చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటన జారీ చేసింది.సీఆర్డీఏ చట్టం సెక్షన్ 39 ప్రకారం బహిరంగ ప్రకటనను జారీ చేసింది. రాయపూడి, నేలపాడు, లింగాయపాలెం, శాఖమూరు, కొండమరాజుపాలెం సరిహద్దుల్లో ఉన్న ప్రాంతాన్ని నోటిఫై చేసినట్లు సీఆర్డీఏ కమిషనర్ భాస్కర్ వెల్లడించారు.అమరావతి ప్రాంతంలో ఇప్పటికే చంద్రబాబు నేతృత్వంలోని తాజా ప్రభుత్వం పనులను వేగవంతం చేసింది.ఇటీవల సిఎం చంద్రబాబు ఈ ప్రాంతంలో పర్యటించారు. తమ ప్రభుత్వం అయిదేళ్లలో వ్యూహాత్మకంగా, వడివడిగా అడుగులు వేస్తూ రాజధానిని నిర్మించే దిశలో చర్యలు తీసుకుంటుంద >>2

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు రూ.50 కోట్లతో ప్రత్యేక డ్రైవ్

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** వర్షాకాలంలోపట్టణ ప్రాంతాల్లో ఎటు వంటి సీజనల్ వ్యాధులు విస్తరించకుండా ఉండేందుకై ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపరారు. దాదాపు రూ.50 కోట్ల అంచనా వ్యయంతో త్రాగునీటి సరఫరా పైపుల లీకేజీల నియంత్రణక, కాలువల్లో చెత్తాచెదారాన్ని తొలగించి పారిశుద్య పరిస్థితులకు మెరుగు పర్చేందుకు ఈ డ్రైవ్‌లో ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 124 మున్సిపాలిటీలు ఉన్నాయని. వాటిలో 17 కార్పొరేషన్లు, 24 నగర పంచాయితీలు మరియు >>2

30-6pg2exHMNWJQE.qxd:30-6pg2exHMNWJQE.qxd 1/1/02 6:49 AM Page 1





శనివారం కొండగట్టు ఆలయం వద్ద డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

# అంజన్నను దర్శించిన పవన్

>> పండితులు, అధికారులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా పవన్ కళ్యాణ్ కొండగట్టులో శ్రీ స్వామివారి దర్శనం షెడ్యూలు ఉదయం 11 గంటలకు ఉండగా రెండు గంటల ఆలస్యంగా చేరుకున్నారు. దీంతో ఆలయంలో భక్తుల రద్దీ పెరిగి క్యూలైన్లలో అవస్థలు పడగా అభిమానులు, అధికారులు ఆయన రాక కోసం ఎదురు చూడాల్సి వచ్చింది. మధ్యాహ్నం ఒంటి గంటకు కొండగట్టు ఆలయానికి ఓపెన్ టాప్ వాహనంలో చేరిన పవన్ నేరుగా ప్రధాన ద్వారం నుండి ఆలయంలోకి రాగానే అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి ఘన సత్కారం చేశారు. ఇదిలా ఉండగా పవన్ కల్యాణ్ ఇప్పటికే నాలుగోసారి కొండగట్టు అంజన్న ఆలయానికి రావడం, ఆలయ అర్చకులు, అధికారులు కూడా ఇక్కడ నెలకొన్న సమస్యలను పవన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయితే ఆలయ ఇఒ చంద్రశేఖర్ ఆలయంలో భక్తుల కోసం వంద గదుల నిర్మాణం, డార్మెటరీ హాల్ వంటి సౌకర్యాలు భక్తులకు కల్పిస్తే బాగుంటుందని ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఇఒ తెలిపారు. కొండగట్టులో పూజలు నిర్వహించిన అనంతరం పవన్ కల్యాణ్ ఆలయం నుండి వాహనంలో నేరుగా వెళ్లిపోయారు. మీడియా సమావేశం నిర్వహిస్తారని అనుకున్నప్పటికి ఆ అవకాశాన్ని కల్పించలేదు. వారాహి అమ్మవారి దీక్షలో ఉన్న పవన్ కళ్యాణ్‌ను కలవాలని అనేక మంది అభిమానులు, భక్తులు, అధికారులు ప్రయత్నించినా సెక్యూరిటీ కారణాల వల్ల నిరాశ చెందారు. అంతేకాకుండా కవరేజ్‌కి వచ్చిన మీడియాకు కూడా అడుగడుగునా సెక్యూరిటీ పేరుతో పోలీసుల అత్యుత్సాహంతో మీడియా కూడా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఇదిలా ఉండగా జనసేన నాయకులు సైతం తమ నాయకున్ని కలవడానికి సెక్యూరిటీ అడ్డుపడడంతో పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. ఇదిలా ఉండగా కొండగట్టు దర్శనానికి వచ్చిన పవన్ కల్యాణ్ ని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మర్యాపూర్వకంగా కలిశారు. జగిత్యాల ఎస్‌పి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల డిఎస్‌పి రఘు చందర్, మల్యాల సిఐ నీలం రవి భారీ భద్రత ఏర్పాట్లను నిర్వహించారు.

# యుద్ధవిన్యాసాల్లో అపశ్రుతి

>>ట్టింది. లేహ్‌కు సమీపంలోని బోధి నదిలో యుద్ధ ట్యాంకర్లతో నది దాటుతుండగా ఒక్కసారిగా వరదలు సంభవించాయి. ఈ క్రమంలో చోటు చేసుకున్న నీటి ఉధృతిలో యుద్ధ ట్యాంకు నీటిలో మునిగిపోయింది. ఈ ప్రమాదంలో ట్యాంకులో ఉన్న ఐదు మంది ఆర్మీ జవాన్లు నీటిలో కొట్టుకొని పోయారు. వారి కోసం ఆర్మీ గాలింపు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో జవాన్ల మృతదేహాలను గుర్తించారు. అందులో కాల్వపల్లెకు చెందిన ఆర్మీ జవాన్ రామక్రిష్ణారెడ్డి మృతదేహం గుర్తించారు. ఆ మేరకు కుటుంబీకులకు సమాచారం అందించారు. రామక్రిష్ణారెడి ్డకి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమారులు ఇరువురు కూడా ఆర్మీ, ఎయిర్‌ఫోరు ్సలో విధులు నిర్వహిసు ్తన్నారు. మరో ఐదు నెలల్లో రామక్రిష్ణారెడ్డి ఉద్యోగ విరమణ చేయాల్సి ఉంది.

# ఇక ఇళ్లవద్దకే పెన్షన్లు

>> కోసం నాటి అధికార పక్షం పెన్షన్ విషయంలో వృద్ధులను ఎంతో క్షోభ పెట్టింది. ఈ మూడు నెలల పాటు పెన్షన్ అందుకోవడానికి పడిన కష్టాలు చూసి చలించిపోయానన్నారు. మండుటెండలో వడగాడ్పులు మధ్య మీరు పడిన అగచాట్లు చూసి, ఏప్రిల్ నెల నుంచే ఫించను పెంపు వర్తింపచేస్తానని మాటిచ్చాను. అందులో భాగంగానే ఏప్రిల్,మే,జూన్ నెలలకు కుడా ఈ పెంపు వర్తింపచేసి మీకు అందిస్తామన్నారు. మొత్తం రూ.7000లును సచివాలయ ఉద్యోగులు ఇంటికి తీసుకుని వస్తారన్నారు. వృద్ధులు, వితంతువు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, డప్పు కళాకారులు, హిజ్రాలు, హెచ్‌ఐవీ బాధితులు, కళాకారులకు ఇప్పటి వరకు అందుతున్న రూ.3వేల ఫించన్‌ను పెంచి ఒకేసారి రూ.4వేలు అందజేయనున్నారు. వీరికి ఏప్రిల్ నుంచే పెంపును అమలు చేయనున్నారు. జూలై1 పింఛను కింద వీరికి రూ.7వేలు అందిస్తారు. ఇందులో ఏప్రిల్,మే,జూన్ నెలల్లో రూ.3వేలు మాత్రమే జమచేసినందున మిగిలిన రూ.1000ని జూలైతో కలిపి ఇస్తారు. దివ్యాంగులకు ప్రస్తుతం అందుతున్న రూ.3వేలను ఒకే సారి రూ.6వేలకు పెంచారు. పూర్తి స్థాయిలో అస్వస్థతకు గురైన వారికి, తీవ్ర అనారోగ్యంతో మంచాన పడినవారికి, వీల్‌చైర్‌లో ఉన్న వారికి అందే రూ.5వేలు ఫించను రూ.15వేలకు పెంచారు, కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేసుకున్న వారికి, డయాలసిస్ స్టేజ్‌కు ముందున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఫించను కింద అందే రూ.5వేలను రూ.10వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. కుష్ఠు కారణంగా బహుళ వైకల్యం సంభవించిన వారికి రూ.6 వేలు ఫించను ఇవ్వనున్నారు. సంక్షేమ పాలకుడు, సామాజిక పెన్షన్ విధానానికి ఆద్యుడు స్వర్గీయ ఎన్టీఆర్ పేరును తిరిగి ఈ ఫింఛన్ల కార్యక్రమానికి పెట్టామని చెప్పారు. ఎన్టీఆర్ భరోసాపేరుతోనే ఇకపై మీ ఇంటి వద్ద సామాజిక పెన్షన్ పంపిణీ జరుగుతుందన్నారు. పెరిగిన పింఛనుతో మీకు ఆర్థిక స్వావలంబన, భరోసా లభిస్తుందని ఆశిస్తున్నామన్నారు. ప్రజా భద్రత మా బాధ్యతని పునరుద్ఘాటించారు. ప్రజలు సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. పేదరికం లేని రాష్ట్రంగా తయారు చేసేందుకు ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు అడుగులు పడాలన్నారు. మరో పక్క రాజధాని విషయంలో జగన్ ప్రభుత్వం దురాన్యాయంగా వ్యవహరించిందన్నారు. రాజధాని ఉనికి లేకుండా చేసిందన్నారు. ఇప్పుడు అధికార బాధ్యతలు మనం చేపట్టిన క్రమంలో రాజధాని నిర్మించుకునే విషయంలో ఒక స్పష్టతతో ముందుకు వెళ్లాలన్నారు. రెండున్నర నుంచి మూడేళ్లలో రాజధాని నిర్మాణం మనం పూర్తి చేసుకోవాలన్నారు. ఇందుకు అనుగుణంగా అడుగులు వేస్తున్నామన్నారు. కీలక కార్యచరణ చేపట్టామన్నారు. రాజధాని పునర్మిణం కూడా మనకు ఒక పెద్ద సవాలు లాంటిది. ఇందుకు ప్రజా సహకారం ఎంతో అవసరం ఉందన్నారు. ప్రజాబలంతో మనం రాజధాని నిర్మించుకోవాలన్నారు. ఈ అయిదేళ్లలో వ్యూహాత్మకంగా, వడి.వడిగా అడుగులు వేస్తూ రాజధానిని నిర్మించాలి. భవిష్యత్తులో మరొకరు జగన్‌లా విధ్వంస ఆలోచనలకు తావివ్వకుండా అమరావతిని రాజధానిగా సుస్థిరపరచాలని రైతులు కోరుతున్నారు. ఆచరణాత్మక లక్ష్యాలను నిర్దేశించుకొని, తన హయంలోనే అందరి ఆశలను నెరవూరస్తూ మొదటి దశను పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇవ్వాల్సిన బృహత్తర బాధ్యత మన ప్రభుత్వం భుజస్కందాలపై ఉంది. అఖిల భారత సర్వీసు అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల అపార్ట్‌మెంట్లు 72శాతం, ఎన్జీవోల నివాస సముదాయాలు, 62శాతం గెజిటెడ్ అధికారుల క్వార్టర్లు 65వాతం మేరకు పూర్తయ్యాయి, ఇక్కడ మనం వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాల్సి ఉంది. గతంలో మనం చేపట్టిన పనులు ఎక్కడ ఆగిపోయాయో గమనిస్తే మనం ప్రారంభించిన ఆయా డిపార్డుల అధికారుల, సచివాలయం, శాశ్వత హైకోర్టు భవనాల పునాదులు అయిదేళ్లగా నీటిలో నానుతున్నాయి. ఈ నిర్మాణాల పటిష్టతకు సాంకేతిక నిపుణులతో అంచనా వేయించాలి. సవరించిన అంచనాలతో తిరిగి పనులు మొదలు పెట్టడానికి చర్యలు చేపట్టాలి. ఇందుకోసం కాంట్రాక్టర్లుకు పెండింగ్ బిల్లుల చెల్లింపు, మొబిలైజేషన్ అడ్వాన్సులు, గడవు పొడిగింపు ప్రస్తుత కాంట్రాక్టర్లకే పనులు అప్పగించాలా మళ్లీ టెండర్లు పిలవాలా అన్న అంశాలపై సాధ్యమైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలన్నారు. పెండింగ్ భూ సేకరణ, ఈ ప్రాంతంలో రైతులకు కేటాయించిన ప్లాట్లు వాటికి సంబంధించిన న్యాయపరమైన చిక్కులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఏపీ సీఆర్డీఏ చట్టం, పునర్విభజన చట్టం, అమరావతి బృహత్ ప్రణాళిక, కేంద్ర ప్రభుత్వం అమరావతిని రాజధానిగా నోటిఫై చేసేందుకు తీసుకోవాల్సిన న్యాయపరమైన చర్యలు ప్రారంభించాలన్నారు. రైతుల రిటర్నబుల్ ప్లాట్లు కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. వాటిని అన్ని వసతులతో అభివృద్ధి చేయాలన్నారు. దీని వల్ల రాజధానిలో నివాసయోగత్య స్థాయి పెరుగుతుందన్నారు. ఎప్పుడు మంచి చేయాలని చూసే ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండన్నారు.



శనివారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌తో భేటీ అయిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్

# మహేష్‌చంద్ర లడ్డా

>> ఎస్పీగా లడ్డా ఉండగా ఒంగోలు నడిబొడ్డున మావోయిస్టులు క్లైమోర్ మైన్లతో లడ్డా వాహనాన్ని పేల్చేసారు. అది బుల్లెట్ ప్రూఫ్ కావడంతో, లడ్డా ఆయన ఇద్దరు గన్‌మెన్, డ్రైవరు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ దుర్ఘటనలో సామాన్యపౌరులు ఇద్దరు మృతి చెందారు. నలుగురు తీవ్రగాయాలు పాలయ్యారు. గ్రేహౌండ్స్‌లోఓ అసాల్ట్ కమాండర్ మొట్టమొదట ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన మహేష్ చంద్ర లడ్డా ఆ తరువాత చింతపల్లి ఏఎస్పీగా ,ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఆపరేషన్స్ విభాగం ఓఎస్డీగా పనిచేసారు. ప్రకాశం, నిజామాబాద్ గుంటూరు జిల్లాల్లో ఎస్పీగా, హైదారాబాద్ ఈస్ట్‌జోన్ డీసీపీగా పనిచేసారు. జాతీయ దర్యాప్తుసంస్థ(ఎన్ఐఏ)లో దాదాపు ఐదేళ్లపాటు ఎస్పీగా, డీఐజీ బాధ్యతలను నిర్వహించారు.

# జయహో భారత్

>>మాత్రమే చేయగలిగింది. దీనితో ఏడు పరుగుల తేడాతో టీమిండియా విజయం సాధించింది. మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా మూడు వికెట్లు తీయగా అర్ష్‌దీప్‌సింగ్ రెండు వికెట్లు తీసి మ్యాచ్ విజయానికి కీలక బౌలర్లుగా నిలిచారు. బ్యాటింగ్‌చేపట్టిన సఫారీల్లో రీజా హెండ్రిక్స్ నాలుగు పరుగులచేసి నిరాశపరిచినా క్వింటన్ డీకాక్ మాత్రం 39 పరుగులుచేసాడు. ఎయిడెన్ మార్క్‌రమ్ నాలుగే పరుగులకు కెప్టెన్‌ను అర్షదీప్‌సింగ్ బౌలింగ్‌లో రిషబ్‌పంత్‌కు కాచౌట్ అయ్యాడు. తదనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన ట్రిస్టన్ స్టబ్స్ 31 పరుగులుచేసాడు. హెన్రిచ్‌క్లాసెన్ 52 పరుగులుచేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. హార్ధిక్‌పాండ్యా బౌలింగ్‌లో రిషబ్ పంత్‌కు క్యాచౌట్ అయిన తర్వాత వచ్చిన డేవిడ్ మిల్లర్ కూడా 21 పరుగులుచేసి హార్ధిక్ పాండ్యా బౌలింగ్‌లో సూర్యకుమార్‌యాదవ్‌కు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. తదనంతరం వచ్చిన మార్కొ జాన్సెన్ రెండుపరుగులకే ఔట్ అయ్యాడు. కగిసో రబాడా కూడా నాలుగే నాలుగుపరుగులుచేసి పాండ్యా బౌలింగ్‌లో సూర్యకుమార్‌యాదవ్‌కు క్యాచ్ ఇచ్చి పెవియన్‌కు నడిచాడు. చివరిగా కేశవ్‌మహరాజ్, అన్రిచ్‌నోర్జేలు ఉన్నప్పటికీ ఒకే ఒక్కబంతికి ఏడు పరుగులు అవసరం అయ్యాయి. బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్‌చేయడంతో 169 పరుగులచేసి ఎనిమిది వికెట్లు నష్టపోయిన సఫారీలపై భారత్ ఏడు పరుగుల తేడాతో విజయం సాధించింది. లక్ష్యఛేదనలో సఫారీ టీమ్‌లో హెన్రిచ్‌క్లాసెన్ 52పరుగులుచేసి సుడిగాలి ఇన్నింగ్స్‌తో భయపెట్టినా బుమ్రా, హార్ధిక్ పాండ్యాలు మ్యాచ్‌ను మలుపుతిప్పారు. చివరి ఓవర్‌లో రెండు వికెట్లు తీసిన పాండ్యా భారత్‌కు విజయాన్ని అందించాడు. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌చేసిన భారత్ ఏడు వికెట్లు నష్టానికి 176 పరుగులుచేసింది. కెప్టెన్‌రోహిత్‌శర్మ తొమ్మిది పరుగులకే ఔట్ అయ్యాడు. కేశవ్‌మహరాజ్ బౌలింగ్‌లో క్లాసెన్‌కు క్యాచ్ ఇచ్చి క్రీజును వీడాడు. తర్వాతక్రీజులోకి వచ్చిన రిషబ్‌పంత్ ఒక్క బంతికే డకౌట్‌గా వెనుదిరిగాడు. స్వల్ప వ్యవధిలోనే మూడు పరుగులుచేసి సూర్యకుమార్ యాదవ్ కూడా కగిసో రబాడా బౌలింగ్‌లో షాట్ తీయబోయి క్లాసెన్‌కుక్యాచౌట్ అయ్యాడు. ఐదు ఓవర్లలోనే కీలకమైన మూడు వికెట్లుకోల్పోయి కష్టాల్లో పడిన భారత్‌ను అక్షర్‌పటేల్‌తో కలిసి కోహ్లీ ఆదుకున్నాడు. ఇద్దరు కలిసి క్రీజులో నిలదొక్కుకుని వీలు చిక్కినపుడల్లా ఫోర్లు, సిక్సర్లు బాదేశారు. అర్ధశతకానికిచేరువలో సమన్వయ లోపంతో అక్షర్‌పటేల్ రనౌట్‌గా వెనుదిరిగాడు. చివరిలో శివమ్ దూబే 16 బంతుల్లో మూడు ఫోర్లు ఒక సిక్స్‌తో 27 పరుగులుచేసాడు. మొత్తంగా టీమ్‌లో కోహ్లీ మళ్లీ మెరుపులు మెరిపించాడు. రవీంద్ర జడేజా రెండు, హార్ధిక్ పాండ్యా ఐదు పరుగులకే వెనుదిరిగి నిరాశపరిచారు.

# రమేష్ రాథోడ్ కన్నుమూత

>> విషమించడంలో హైదరాబాద్‌కు తీసుకుని వెళ్లాలని వైద్యులు సూచించారు. చికిత్స అందిస్తున్న సమయంలో కోమాలోకి వెళ్లినట్లు సమాచారం. అక్కడి నుంచి హైదరాబాద్‌కు తీసుకు వస్తుండగా, మర్గమద్యంలో ఇచ్చోడ వద్ద తుదిశ్వాస విడిచారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:29/06/24

DAY - SINGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 657921
2nd Prize Rs.7000/- 48086
3rd Prize Rs.3500/-
12266 16100 18661 24717 26521
28590 39319 58666 79292 98808
4th Prize Rs.200/-
0533 1602 3449 3886 4240 5451 8439
9064 9247 9909
5th Prize Rs.100/-
3152 3357 3788 5486 6183 6282 7758
8029 8551 9255
6th Prize Rs.50/-
0013 1154 3060 4164 5631 7938 9330
0102 1230 3161 4272 6079 8149 9340
0170 1292 3233 4273 6419 8189 9412
0222 1453 3393 4338 6511 8603 9515
0375 1622 3580 4355 6524 8630 9554
0529 2112 3590 4621 6539 8815 9586
0664 2176 3643 4658 6988 8865 9609
0798 2315 3660 4770 7218 8902 9677
0901 2440 3704 4863 7233 8910 9837
0917 2505 3803 4906 7294 9012 9879
0954 2653 3953 5300 7382 9035
0979 2721 4053 5381 7619 9083
0990 2740 4056 5477 7763 9177
1051 2938 4122 5478 7872 9216
1055 3003 4129 5509 7875 9256

DAY - KUIL SERIES Dr No:245
1st Prize Rs.100000/- 514202
2nd Prize Rs.7000/- 05375
3rd Prize Rs.3500/-
03822 25564 33381 34056 34783
43439 52706 55888 62207 89419
4th Prize Rs.200/-
0295 0655 0979 1077 2868 4695 5506
5978 7558 9809
5th Prize Rs.100/-
1529 3127 3967 4781 4898 5347 5471
5502 6092 7524
6th Prize Rs.50/-
0566 1140 3247 5137 6171 7582 8932
0596 1298 3330 5246 6210 7614 9086
0646 1401 3449 5280 6357 7615 9205
0684 1624 3537 5305 6497 7637 9256
0693 1884 3804 5365 6518 7641 9413
0712 2074 4224 5407 6522 7717 9483
0789 2163 4326 5426 6582 7769 9690
0792 2206 4335 5475 6594 7876 9857
0819 2331 4398 5529 7163 7974 9949
0845 2633 4409 5570 7240 8024 9992
0868 2665 4481 5792 7369 8139
0923 2722 4516 5823 7392 8460
1097 2961 4908 5916 7415 8570
1136 2989 4947 6037 7484 8868
1137 3075 5113 6165 7485 8895

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:29/06/24

DAY - ROSA SERIES Dr No:245
1st Prize Rs.100000/- 127961
2nd Prize Rs.7000/- 51108
3rd Prize Rs.3500/-
03014 23710 27768 35708 36188
37982 43554 47183 62834 68558
4th Prize Rs.200/-
0656 2917 4410 5211 6464 6894 7539
9002 9585 9603
5th Prize Rs.100/-
0780 2046 2618 5359 5747 6041 6113
6622 7309 7828
6th Prize Rs.50/-
0034 1811 3222 4500 6387 7839 9134
0060 2044 3615 4578 6471 7972 9142
0406 2183 3677 4611 6484 8011 9236
0458 2317 3755 4847 6616 8191 9334
0474 2339 3798 5131 6629 8267 9552
0606 2437 3814 5248 7105 8360 9736
0628 2446 4043 5263 7139 8547 9839
0650 2722 4050 5399 7141 8599 9932
0841 2826 4119 5661 7160 8772 9951
0865 2911 4155 5689 7256 8829 9981
0934 2953 4161 5750 7325 8953
1096 3016 4258 5828 7393 8962
1198 3050 4289 5851 7591 9041
1441 3091 4390 6244 7613 9050
1516 3203 4479 6291 7812 9093

DAY - DEAR SERIES Dr No:245
1st Prize Rs.100000/- 925793
2nd Prize Rs.7000/- 57041
3rd Prize Rs.3500/-
50812 51117 51308 57052 72651
76309 78188 90349 99225 99964
4th Prize Rs.200/-
0004 0213 1104 1567 2304 4573 4873
5911 7611 9938
5th Prize Rs.100/-
0625 0728 1292 1818 1976 6788 7387
7757 8659 9484
6th Prize Rs.50/-
0090 1950 3123 4364 6055 7202 8379
0147 2344 3171 4508 6127 7225 8795
0185 2354 3244 4556 6168 7350 8861
0682 2364 3293 4834 6183 7457 8863
0827 2665 3338 5039 6208 7515 8866
0840 2672 3414 5266 6289 7530 8974
0854 2693 3488 5301 6319 7640 9085
1003 2701 3638 5439 6372 7707 9433
1307 2706 3738 5517 6392 7957 9452
1323 2729 3786 5529 6461 8046 9702
1356 2766 3905 5636 6507 8060
1399 2896 4067 5666 6818 8110
1426 2918 4090 5754 6987 8165
1468 2922 4112 5912 7083 8224
1717 2939 4116 5921 7119 8360

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:29/06/24

DAY - THANGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 769345
2nd Prize Rs.7000/- 62358
3rd Prize Rs.3500/-
00777 16611 21983 33978 34500
59381 66676 78406 85077 85548
4th Prize Rs.200/-
0507 0639 1152 2272 2708 6017 7735
7809 8417 9113
5th Prize Rs.100/-
0057 2546 3485 5103 6183 6766 6841
7452 7644 7657
6th Prize Rs.50/-
0014 1797 3132 4970 6238 7903 9089
0121 1857 3188 4999 6260 8061 9119
0158 1953 3261 5036 6263 8091 9162
0174 2083 3508 5342 6437 8107 9177
0318 2094 3528 5357 6471 8120 9238
0478 2244 3575 5468 6565 8273 9514
0490 2308 3634 5477 6664 8484 9608
0576 2409 3756 5763 6742 8647 9635
0666 2410 3845 5775 6778 8670 9921
0680 2430 3912 5890 7125 8774 9995
0723 2538 3939 5928 7132 8796
0924 2756 3970 5978 7196 8884
1052 2778 3971 6082 7295 8957
1588 2825 4420 6086 7763 8969
1704 2832 4831 6162 7799 9030

DAY - VAIRAM SERIES Dr No:104
1st Prize Rs.50000/- 292458
2nd Prize Rs.7000/- 61993
3rd Prize Rs.3500/-
02031 06574 07297 11180 18475
37524 39587 39765 54852 98775
4th Prize Rs.200/-
0483 0510 1041 1492 2273 3823 4166
5846 8078 9158
5th Prize Rs.100/-
0731 1370 1769 1938 2679 2714 3415
4519 5055 8282
6th Prize Rs.50/-
0001 1546 2945 3965 5578 7118 9069
0203 1637 2947 4085 5686 7276 9073
0308 1689 3028 4239 5875 7284 9086
0396 1714 3112 4350 5889 7325 9188
0620 1721 3187 4377 5989 7351 9361
0632 1743 3239 4410 6064 7696 9507
0642 1753 3278 4547 6140 7837 9529
0666 1816 3366 4587 6229 7872 9652
0804 2111 3411 4755 6246 8000 9755
0833 2274 3431 4872 6249 8393 9962
0910 2284 3601 4906 6466 8656
0947 2488 3628 5082 6713 8739
1163 2576 3705 5127 6796 8814
1298 2579 3730 5179 6876 8883
1330 2903 3883 5197 6918 8906

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:29/06/24

DAY - NALLANERAM SERIES Dr No:245
1st Prize Rs.50000/- 212697
2nd Prize Rs.7000/- 25799
3rd Prize Rs.3500/-
03931 13217 22260 24498 35162
36663 38783 50909 66730 84797
4th Prize Rs.200/-
0880 3337 3688 4029 4104 7534 7888
8993 9402 9931
5th Prize Rs.100/-
0525 1857 1991 3689 4971 8148 8507
8798 9546 9584
6th Prize Rs.50/-
0035 1786 3354 4227 5831 7643 8819
0134 1982 3401 4238 6020 7657 8874
0301 1984 3402 4570 6060 7691 8981
0897 2266 3460 4580 6073 7805 9093
0931 2291 3586 4696 6316 7907 9473
0943 2330 3633 4899 6429 8313 9746
1088 2363 3780 4913 6484 8333 9761
1122 2378 3803 4943 6724 8368 9817
1237 2415 3842 4970 6978 8427 9886
1241 2439 3908 5070 7053 8483 9969
1313 2510 3933 5107 7059 8495
1513 2968 3936 5483 7069 8505
1526 3062 3967 5541 7098 8741
1541 3126 3984 5593 7127 8763
1576 3219 4209 5626 7352 8791

DAY - MANI SERIES Dr No:104
1st Prize Rs.50000/- 454994
2nd Prize Rs.7000/- 36109
3rd Prize Rs.3500/-
05274 06575 13082 21616 43953
53088 59897 61311 66584 95629
4th Prize Rs.200/-
3142 3195 4547 4766 5188 5638 6426
7302 7994 8871
5th Prize Rs.100/-
2204 3561 4139 4507 4665 6174 6274
7034 7602 8498
6th Prize Rs.50/-
0126 1518 2973 4858 6225 7184 8946
0171 1523 3237 5136 6382 7258 8996
0200 1612 3397 5272 6396 7382 9114
0295 1697 3601 5288 6458 7515 9121
0355 1742 3616 5448 6530 7643 9235
0406 1789 3657 5670 6547 7781 9300
0486 1842 3956 5774 6617 8101 9484
0511 2031 4155 5776 6738 8183 9599
0581 2108 4254 5850 6792 8377 9738
0709 2122 4351 5855 6836 8470 9781
0773 2421 4393 5867 6882 8531
0974 2820 4443 5937 6998 8550
1002 2822 4461 5965 7063 8627
1101 2865 4567 5998 7125 8673
1515 2936 4689 6095 7178 8913

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:29/06/24

DAY - KUMARAN SERIES Dr No:245
1st Prize Rs.50000/- 327736
2nd Prize Rs.7000/- 37526
3rd Prize Rs.3500/-
29244 43410 52663 53964 60875
67546 72940 74845 77042 87524
4th Prize Rs.200/-
0155 1029 1388 1867 2071 2676 3280
3785 4958 6512
5th Prize Rs.100/-
1243 1474 1545 2564 2707 4080 4797
5236 6149 6429
6th Prize Rs.50/-
0103 1682 3198 4453 6106 7840 9061
0116 1750 3224 4570 6187 7861 9077
0415 1765 3252 4982 6213 7896 9302
0459 1773 3421 5005 6375 8031 9339
0488 1810 3478 5058 6516 8097 9390
0540 1819 3683 5110 6570 8139 9625
0541 1873 3721 5147 7017 8190 9681
0845 1987 3743 5244 7020 8196 9798
1210 2049 3800 5302 7029 8683 9801
1271 2114 3966 5361 7308 8707 9954
1279 2186 3977 5479 7320 8738
1371 2223 4042 5543 7362 8924
1538 2559 4084 5550 7428 9017
1607 2889 4201 5619 7483 9032
1613 2983 4401 5701 7595 9056

DAY - VISHNU SERIES Dr No:245
1st Prize Rs.50000/- 935871
2nd Prize Rs.7000/- 62557
3rd Prize Rs.3500/-
18069 26463 42046 43067 52853
60432 76048 91822 98239 99951
4th Prize Rs.200/-
1153 2463 2586 2724 3233 4208 8627
9608 9611 9616
5th Prize Rs.100/-
0016 0029 0240 0347 1733 2047 4109
5899 6250 9257
6th Prize Rs.50/-
0109 1469 3425 4804 6825 7850 9524
0165 1484 3494 5036 7019 7870 9622
0179 1544 3672 5153 7023 8307 9679
0435 1553 3724 5168 7042 8378 9693
0476 1588 3748 5213 7049 8501 9732
0526 1768 4047 5218 7076 8653 9764
0590 1871 4128 5294 7154 8693 9785
0639 1948 4225 5488 7180 8722 9897
0753 2014 4287 5545 7245 8778 9929
0969 2148 4310 5830 7355 8916 9983
1050 2219 4333 6294 7390 8967
1117 2387 4345 6392 7433 9190
1395 2790 4516 6509 7460 9328
1426 2867 4555 6514 7514 9447
1435 3185 4765 6740 7760 9481

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:29/06/24

SWARNALAXMI SERIES Dr No:245
1st Prize Rs.50000/- 169718
2nd Prize Rs.7000/- 58238
3rd Prize Rs.3500/-
14362 25566 36850 47495 58708
69506 71171 71971 82831 93284
4th Prize Rs.200/-
1069 1651 1909 1943 3309 4080 4225
4420 9584 9971
5th Prize Rs.100/-
2252 3136 3247 3271 3313 4279 6386
8197 8472 9823
6th Prize Rs.50/-
0000 1415 2596 4126 6187 7356 9048
0068 1629 2620 4238 6244 7436 9123
0086 1632 2890 4361 6357 7460 9163
0278 1634 2898 4372 6399 7699 9195
0312 1654 3024 4417 6486 7840 9213
0330 1705 3045 4434 6530 7913 9238
0374 1764 3302 4547 6584 7929 9756
0402 1778 3352 4593 6624 8221 9804
0437 1855 3469 4662 6670 8307 9826
0446 1902 3619 4858 6877 8330 9839
0599 2093 3796 5065 6913 8416
0908 2352 3945 5236 6940 8554
0935 2473 3977 5414 7007 8692
1027 2487 4061 5727 7142 8705
1170 2500 4115 6032 7200 8746

DAY - LION SERIES Dr No:104
1st Prize Rs.50000/- 768958
2nd Prize Rs.7000/- 81414
3rd Prize Rs.3500/-
13207 13755 24557 24938 35598
46859 57833 57951 68407 79977
4th Prize Rs.200/-
0774 2325 4268 4318 5063 5359 5712
6515 9326 9443
5th Prize Rs.100/-
0215 0263 0556 1093 1665 5604 5927
7067 8611 8871
6th Prize Rs.50/-
0046 1684 3292 5159 6983 8111 9044
0261 1702 3468 5213 7003 8191 9138
0525 1729 3530 5515 7004 8219 9154
0555 1892 3692 5699 7043 8245 9359
0653 1923 3749 5730 7063 8280 9365
0688 1929 3847 5795 7072 8282 9370
0998 1976 3953 5983 7300 8336 9629
1005 2358 4059 6060 7542 8576 9654
1041 2417 4263 6138 7546 8637 9668
1072 2508 4482 6166 7624 8728 9902
1221 2542 4545 6373 7723 8729
1472 2715 4741 6444 7800 8860
1585 2724 4763 6691 7916 8865
1600 2854 4920 6783 7917 8976
1621 2955 5024 6907 7995 9028

# రూ.50 కోట్లతో ప్రత్యేక డ్రైవ్

>>72 మున్సిపాలిటీలు ఉన్నట్లు తెలిపారు. 17 కార్పొరేషన్ల కమిషనర్లతో సమీక్షించి, వారికి స్పెషల్ డ్రైవ్ విషయంలో పలు మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. జూలై 1వ తేదిన నగర పంచాయితీల అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. నేడు కమిషనర్‌తో జరిగిన సమీక్షా సమావేశంలో మున్సిపల్ ప్రాంతాల్లో త్రాగునీరు కలుషితం కాకుండా ఉండేందుకై పైపుల లీకేజీని 24 గంటల్లో అరికట్టాలని కాలువల్లో చెత్తా చెదారాన్ని జులై మాసాంతానికల్లా తొలగించాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికీ 24 గంటల పాటు త్రాగు నీరు అందించడంతో పాటు, మురునీటి పారుదల పైపులు, మురుగు నీటిశుద్ధి ప్లాంట్లు, వరద నీరు పారుదల కాలువలు ఏర్పాటు పనులను చేపట్టడం జరిగిందన్నారు. దీనికోసం ఏషియన్ ఇన్ ప్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు ద్వారా రూ.5,350 కోట్లు కేటాయించామన్నారు.

# డిఎస్ కన్నుమూత

>> పార్థివదేహాన్ని బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఆయన నివాసానికి తరలించారు. డిఎస్‌కు ఇద్దరు కుమారులు, వారిలో చిన్నకుమారుడు ధర్మపురి అర్వింద్ ప్రస్తుతం బిజెపి తరఫున నిజామాబాద్ ఎంపీగా ఉన్నారు. పెద్దకుమారుడు సంజయ్ గతంలో నిజామాబాద్ మేయర్‌గా పనిచేశారు. డి.శ్రీనివాస్ రెండు సార్లు పిసిసి చీఫ్‌గా, ముగ్గురు సిఎంల వద్ద మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.

**అధికార లాంఛనాలతో నేడు అంత్యక్రియలు**

నిజామాబాద్‌కు డిఎస్ పార్థివ దేహాన్ని తరలించారు. ఆదివారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంత్యక్రియలకు ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కాగా, డిఎస్ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు సిఎం రేవంత్ రెడ్డి ఆదివారం నిజామాబాద్ వెళ్లనున్నారు.

# భవనాలకు 1575 ఎకరాలు

>> న్నారు. అమరావతిని రాజధానిగా సుస్థిరపరచాలని రైతులు కోరుతు న్నారు. ఆచరణాత్మక లక్ష్యాలను నిర్దేశించుకొని, తన హయంలోనే అందరి ఆశలను నెరవూరస్తూ మొదటి దశను పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇవ్వాల్సిన బృహత్తర బాధ్యత మన ప్రభుత్వం భుజస్కందాలపై ఉంది. అఖిల భారత సర్వీసు అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల అపార్ట్‌మెంట్లు 72శాతం, ఎన్జీవోల నివాస సముదాయాలు, 62శాతం గెజిటెడ్ అధికారుల క్వార్టర్లు 65శాతం మేరకు పూర్తయ్యాయి, ఇక్కడ మనం వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాల్సి ఉంది. గతంలో మనంచేపట్టిన పనులు ఎక్కడ ఆగిపోయాయో గమనిస్తే మనం ప్రారంభించిన ఆయా డిపార్డుల అధికారులు, సచివాలయం, శాశ్వత హైకోర్టు భవనాల పునాదులు అయిదేళ్లు నీటిలో నానుతున్నాయి. ఈనిర్మాణాల పటిష్టతకు సాంకేతిక నిపుణులతో అంచనా వేయించాలి. సవరించిన అంచనాలతో తిరిగి పనులు మొదలు పెట్టడానికి చర్యలు చేపట్టాలి. ఈ అయిదేళ్లలో వీటిని పూర్తయేలా చూడాలన్నారు. ఇందుకోసం కాంట్రాక్టర్లుకు పెండింగ్ బిల్లుల చెల్లింపు, మొబిలై జేషన్ అడ్వాన్సులు, గడవు పొడిగింపు ప్రస్తుత కాంట్రాక్టర్లకే పనులు అప్పగించాలా మళ్లీ టెండర్లు పిలవాలా అన్న అంశాలపై సాధ్యమైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలన్నారు.

పెండింగ్ భూ సేకరణ, ఈ ప్రాంతంలో రైతులకు కేటాయించిన ప్లాట్లు వాటికి సంబంధించిన న్యాయపరమైన చిక్కులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. అనంతరం భూములను సీఆర్డీఏ పరిధిలోకి చేర్చి, ముందుకు నడపాలనిఆదేశించారు. రాజధాని ప్రాంతంలో చేపట్టనున్న ప్రభుత్వ భవన సము దాయాలను నోటిఫై చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# పూర్తి స్థాయిలో ఎయిమ్స్ అభివృద్ధి

>> కోట్ల కేంద్ర నిధులతో ఎయిమ్స్ ఏర్పాటు అయ్యిందన్నారు. అప్పట్లో ఎయిమ్స్‌ను అభివృద్ధి చేయడంలో తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందించిందన్నారు. ఎయిమ్స్ నిర్మాణానికి అవసరమైన భూములు, అనుమతులు ఇచ్చి నాటి తెలుగుదేశం ప్రభుత్వం వేగంగా పనులు పూర్తి చేసింది. అయితే 2019లో వైఎస్సార్సీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ ప్రతిష్టాత్మక సంస్థను సమస్యలు చుట్టుముట్టాయి. రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఇవ్వాల్సిన చేయూత ఇవ్వకపోవడం మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో ఎయిమ్స్ సమస్యల భారిన పడింది. ముఖ్యంగా తీవ్ర నీటి సమస్య పరిష్కారం కోసం తలపెట్టిన పైప్ లైన్ పనులుకూడా ఆగిపోయాయని తెలిపారు. రోజుకు 7ఎఎల్‌డి నీరు అవసరం పడగా. ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా కేవలం 2 ఎంఎల్‌డి నీరు మాత్రమే అందుబాటులో ఉంటుందని డైరెక్టర్ వివరించారు.

ఈ విషయంలో ఎటువంటి ఇబ్బంది పడవద్దని తమ ప్రభుత్వం ఎయిమ్స్ జాతీయ స్థాయిలోనే అత్యుత్తమ వైద్యసంస్థగా రూపొందించేందుకు సహకరిస్తామని సిఎం చంద్రబాబు ఎయిమ్స్ డైరెక్టర్ డా.మధబానందకర్‌కు వాగ్దానం చేసారు. ఇప్పటికిప్పుడు తమ దృష్టిలో ఉంచిన మంచినీటి సరఫరా, స్థల సేకరణ వంటి సమస్యలపై దృష్టి పెట్టి చేస్తామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 30-06-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
నవమి మ.12.20,
రేవతి ఉ.7.33,
వర్జ్యం రా.2.37-4.08,
దు.సా.5.04-5.57
రాహుకాలం : సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** గృహ నిర్మాణ ఆలోచనలు కార్యం దాలుస్తాయి. ప్రముఖుల కలయిక. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం:** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. మిత్రుల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**మిథునం:** ముఖ్యమైన పనులు ఎదురైనా ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. భూవివాదాలు పరిష్కరించుకుంటారు.

**సింహం:** బాధ్యతలు సమర్థవంతంగా నెరవేరుస్తారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కన్య :** కొత్త మిత్రులు పరిచయమై సహాయసహకారాలు అందుతాయి. వాహన కొనుగోలు

**తుల :** బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకుంటారు. గృహ నిర్మాణ ఆలోచనలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** అనుకోని ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ఎంతకష్టపడ్డా ఫలితం ఉండదు.

**ధనుస్సు:** నూతన వ్యాపారాలు చేపడతారు. ఆకస్మిక ధనలాభం. విద్యార్థులకు అనుకోనిఅవకాశాలు లభిస్తాయి.

**మకరం:** అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** కొత్త ప్రయత్నాలు కలిసి వస్తాయి. బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**మీనం :** ప్రయాణాలు లాభిస్తాయి. ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

30-6Pg3exHMNWJQE.qxd:30-6Pg3exHMNWJQE.qxd 1/1/02 5:47 AM Page 1



# 'విజిలెన్స్' విచారణ జరిపించాలి

## అలసత్వం, నిర్లక్ష్యం సహించేది లేదు

## జిజిహెచ్‌లో కాంట్రాక్టుల నిర్వహణ తీరుపై ఆగ్రహం

## విచారణ జరిపించాలని కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని గుంటూరు జిల్లా కలెక్టర్‌కు ఆదేశం



శనివారం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో పలువిభాగాలను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

**అమరావతి, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణాలు, తదితర కాంట్రాక్టులపై విజిలెన్స్ విచారణ జరగాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్లశాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి సూచించారు. ఏ స్థాయిలో తప్పు జరిగిందో వెలికి తీయాలన్నారు. ఆసుపత్రిలో సౌకర్యాలు, పార్కింగ్, సిటి స్కాన్ సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. శనివారం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని నాట్కో క్యాన్సర్ సెంటర్‌లో గల సమావేశ మందిరంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, అధికారులతో కేంద్ర మంత్రి పెమ్మ సాని సమావేశం అయ్యారు. కార్యక్రమంలో ముందుగా ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డు, క్యాజువాలిటీ, ఎంఆర్‌ఐ విభాగం, ఐసియు, అడ్వర్స్ ఐసియు విభాగాలను ఆయన స్వయంగా వెళ్లి పరిశీలించారు. రోగులతో మాట్లాడి అక్కడి సౌకర్యాలు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ వార్డు రిసెప్షన్, ఈసీజీ యంత్రాల అదనపు అవసరాలను వైద్యులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పలువురువైద్యులు మాట్లాడుతూ..పార్కింగ్ ప్రాంగణంనిర్వహించలేని, రోగుల రాకపోకలకు మార్గంసుగమంచేయాలని కోరారు.

**ఏడాదిగా మూలనపడ్డ సి.టి స్కాన్ యంత్రం : కేంద్ర మంత్రి విస్మయం:** సమావేశంలో భాగంగా పలు సౌకర్యాల గురించి మంత్రి మాట్లాడుతూ, సిటి స్కాన్ పనితీరుపై వైద్యులనుకేంద్ర సహాయ మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా గడచిన ఏడాది కాలంగా సిటి స్కాన్ పనిచేయటం లేదని, సంబంధిత వ్యక్తులకు సమాచారం అందించినా స్పందించటం లేదని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ వివరించారు. దీనిపై కేంద్ర మంత్రి పెమ్మసాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది నుంచి సిటి స్కాన్ పనిచేయపోతే, నేటికీ కారణాలు చెబు తున్న అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు. తక్షణమే సిటి స్కాన్ యంత్రాలకు మరమ్మతులు పూర్తి చేయాలని, లేనిపక్షంలో శాశ్వతమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు.

**ఆగారిన నిర్మాణాలు:** గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మితమవుతున్న నిర్మాణాలకు సంబంధించి సమావేశంలో ఆయన అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల సౌకర్యార్థం వెయిటింగ్ హాల్ భవనం నిర్మించాలని గతంలో నిర్ణయాలు జరిగాయి. అందుకు తగ్గట్టుగానే మాజీఎంపి గల్లా జయదేవ్, దాతల నిధులను సమకూర్చారు.. అయితే ఎన్నికల ఏళ్ల గడుస్తున్నా, ఆ నిర్మాణాలు నేటికీ పూర్తికాకపోవటం పై సమావేశంలో కేంద్ర మంత్రి పెమ్మసాని విస్మయం వ్యక్తంచేశారు. అప్పటి డిపిఆర్‌లను అనుసరించి నిధులు విడుదలై ఏళ్లు గడుస్తున్నా పనులు పూర్తికాకపోవటం, అందుకు అధికారులు చెప్పిన సమాధానాలు సంతృప్తికరంగా లేకపోవటంతో నిర్మాణాల కాంట్రాక్టులపై విజిలెన్స్ విచారణకు కలెక్టర్‌కు ఆయన ఆదేశించారు. తప్పుడ చేసింది నిజమే అయితే కఠిన చర్యలు తీసుకోవాలని, ఏ స్థాయిలో తప్పు జరిగిందో పూర్తివివరాలను వెలికి తీయాలని కలెక్టర్‌కు కేంద్ర మంత్రి సూచించారు. హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీని త్వరలోనే ఏర్పాటు చేసి, ఆ కమిటీ ఆధ్వర్యంలో జిజిహెచ్‌లో సౌకర్యాలలేమి, లోపాలు, సమస్యలపై విచారణ జరిపించాలని అధికారలకు స్పష్టం చేశారు.

**అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలు**

ప్రభుత్వా సుపత్రిలో సౌకర్యాల లేమి, నిర్వహణ లోపాలపై పలు పత్రికల్లో వచ్చిన కథనాలపై వైద్యాధి కారులను కేంద్ర మంత్రి ప్రశ్నించారు. ఎసీలు, రోగులకు ఉపయోగపడే లిఫ్ట్‌లు పనిచేయక పోవటం వంటి సమస్యలకు గల కారణాపై వివరాలు అడిగారు. తక్షణమే సమస్యలకు పరిష్కారంచూపాలని ఆదేశించారు. పలు ఘట నల్లో వైద్యులపై ఆసుపత్రి సిబ్బందిపై జరుగు తున్న దాడులను కూడా నియంత్రించాలన్నారు. అవసరమైతే భద్రతా సిబ్బందిని మరింత పెం చుకోవాలని సూచించారు. అలాగే మహాప్రస్థానం వాహనాలను రాత్రివేళలో కూడా అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరిన అధికారుల వినతులపై కేంద్ర మంత్రి పెమ్మసాని సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఎమ్మె ల్యేలు మొహమ్మద్ నశీర్, పిడుగురాళ్ల మాధవి, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్‌కుమార్‌తోపాటు ఆసుపత్రి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముగ్గురు ఐఎఎస్ అధికారులను జిఎడికి రిపోర్టు చేయాలని ఆదేశించిన ప్రభుత్వం

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** ముగ్గురు అఖిలభారత సర్వీసు అధికారులను సాధారణపరిపాలన శాఖ(జీఏడీ)కు రిపోర్టు చేయాలని ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో పలు ఆరోపణలు ఎదుర్కొన్న అధికారులపై చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దశల వారిగా చర్యలు చేపట్టింది.అప్పట్లో అత్యుత్సాహం చూపించిన అధికారులందరిపైన చర్యలుం టాయని ఆయన స్పష్టం చేసారు. ఇప్పటికే తాజా ప్రభుత్వం పలు ఐఎఎస్,ఐపీఎస్ అధికారులపై బదిలీ వేటువేసింది. పలువురు అధికారులను సాధారణ పరిపాలన శాఖకు రిపోర్టు చేయాలని ఆదేశించింది.ఈ నేపథ్యంలో మరో ముగ్గురు ఐఎఎస్ అధికారులకు తాజాగా జీఏడీకి రిపోర్టు చేయాలని కోరింది.పులివెందుల ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఓఎస్డీ బి.అనిల్‌కుమార్, ఏపీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ ఇన్కాప్ ఎండీ నీలకంఠారెడ్డి, సంప్రదాయేతర ఇంధన వనరులు కార్పొరేషన్ ఎండీ నందకిశోర్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది.ఈ ముగ్గురు వెంటనే జీఏడీకి రిపోర్టు చేయాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది.ఇరిగేషన్, రెవెన్యూ పరిధిలోని మరోనలుగురు అధికారులను జీఏడీకి రిపోర్టు చేయాలనే దిశలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయనున్నట్లు సమాచారం.

# 1 నుండి ఇంజినీరింగ్ ప్రవేశాలు

## 19 నుండి రాష్ట్ర వ్యాప్తంగా తరగతులు ప్రారంభం

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్ధేశించిన ఎపి ఈఎపిసెట్ 2024 అడ్మిషన్ల ప్రక్రియ జులై 1నుండి ప్రారంభం అవుతుందని సాంకేతిక విద్యాశాఖ సంచాలకులు, ప్రవేశాలు కన్వీనర్ డాక్టర్ బి నవ్య తెలిపారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు ప్రక్రియను విద్యార్థులు జులై ఒకటి నుండి జులై ఏడవ తేదీ లోపు పూర్తి చేయవలసి ఉంటుందన్నారు. జులై 4నుండి 10వ తేదీ వరకు సర్టిఫికేట్ల వెరిఫికేషన్ ఉంటుందని 8నుండి 12 వరకు 5రోజుల పాటు అప్షన్ల ఎంపిక పూర్తి చేసుకోవాలని కన్వీనర్ స్పష్టం చేశారు. ఇచ్చికాల మార్పుకు 13వ తేదీ నిర్దేశించామని 16వ తేదీన సీట్ల కేటాయింపును పూర్తి చేస్తామని తెలిపారు. సెల్ఫ్ జాయినింగ్, కళాశాలలో రిపోర్టింగ్ కోసం జులై 17నుండి 22 వరకు ఆరురోజుల పాటు అవకాశం ఉంటుందని అయితే జులై 19వ తేదీ నుండే తరగతులు ప్రారంభం అవుతాయని డాక్టర్ నవ్య వివరించారు. బి ఫార్మసీ అడ్మిషన్లుకు సంబంధించి ప్రత్యేకంగా నోటిఫికేషన్ విడుదల కానుంది.

# సీనియర్ కాంగ్రెస్ నేత ధర్మపురి శ్రీనివాస్ మృతికి సిఎం చంద్రబాబు సహా పలువురి సంతాపం

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ కాంగ్రెస్ నేత,మాజీ ఎంపీ,ఉమ్మడి ఏపీ పీసీసీ చీఫ్ ధర్మపురి శ్రీనివాస్ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేసారు.ధర్మపురి నిబద్దత కలిగిన రాజకీయనాయకుడుని సీఎం చంద్రబాబు అన్నారు.ఆయన జీవితం స్పూర్తిదాయకమన్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి కొలుసు పార్ధసారధి,పీసీసీ నాయకులు నరహరశెట్టి నరసింహారావు, సుంకర పద్మశ్రీ, మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్, మాజీ మంత్రి మల్లాది విష్ణు తదితరులు ధర్మపురి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసారు.

# మాజీ ఎంపి రమేష్ రాథోడ్ మృతికి సిఎం సంతాపం

**అమరావతి, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణకు చెందిన ఆదిలాబాద్ మాజీ ఎంపి రమేష్ రాథోడ్ మృతిపట్ల ఎపి సిఎం చంద్రబాబునాయుడు సంతాపం తెలిపారు. రమేష్ రాథోడ్ అకాల మరణం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. తెలుదేశం పార్టీతో రమేష్ రాథోడనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. ఆదిలాబాద్ ఎంపీగా,జడ్పీచైర్మన్‌గా, ఖానాపూర్ ఎమ్మె ల్యేగా గిరిజన ప్రజలకు రమేష్ రాథోడ్ విశేష సేవలందించారన్నారు.ఆయన కుటుంబసభ్యులకు సిఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# రేషన్ బియ్యం పంపిణీలో జరుగుతున్న లోపాలను సిఐడితో దర్యాప్తు చేయిస్తాం

## రాష్ట్ర పౌర సరఫరాలు, ఆహారం వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహార్



శనివారం గోడౌన్‌లోని రేషన్ బియ్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహార్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 29, ప్రభాతవార్త :** కాకినాడ ఎంకరేజ్ పోర్ట్‌లో భాజీలలో లోడ్ అవుతున్న బ్రోకెన్ రైసును రాష్ట్ర పౌరసరఫరాలు, ఆహారం వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పేదలకు పంపిణీ చేయవలసిన రేషన్ బియ్యం పంపిణీలో జరుగుతున్న లోపాలను సిఐడితో దర్యాప్తు చేయిస్తామని దోషులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బ్రోకెన్ రైస్‌లో పిడిఎస్ రైస్‌ను ఏమైనా కలిపి రవాణా చేస్తున్నారా అని మంత్రి నాదెండ్ల పరిశీలించారు.

చంద్ర షిప్పింగ్ ఏజెన్సీ, హెచ్ 1 గోడౌన్ పరిశీలించారు. గోడౌన్‌లో స్టాక్ ఎంత ఉందని ప్రశ్నించగా స్టాక్ రిజిస్ట్రార్ లేకపో వడంతో అధికారులపై మంత్రి నాదెండ్ల మండి పడ్డారు. ఈ రోజు ఎంకరేజ్ పోర్ట్‌లో ఎగుమతి అయ్యే బ్రోకెన్ రైస్ క్వాలిటీ చూస్తే దేశమే సిగ్గు పడేలా ఉందని ద్వారంపూడి కుటుంబం పోర్ట్‌ను ఆక్రమించి అన్యాయాలు చేస్తున్నారని ఇకపై వారి దోపిడీలు చెల్లవని హెచ్చరించారు. చంద్ర షిప్పింగ్ ఏజెన్సీ, హెచ్ 1 గోడౌన్ 5300 మెట్రిక్ టన్నులు సీజ్ చేశామన్నారు. ఎండి, జాయింట్ కలెక్టర్‌తో ఒక టీం వేస్తామని పేద ప్రజల కోసం ఖర్చు చేసే పిడిఎస్ రైస్ ఏ గోడౌన్‌లో ఉన్న తనిఖీలు చేసి సీజ్ చేస్తామని, పోర్ట్ అధికారులు అప్రమత్తం అవ్వాలని అందరూ కలిసి పనిచేయాలని సమగ్ర రిపోర్ట్ వచ్చిన తర్వాత ఈ కేసును సిఐడికి అప్పజెప్పుతామన్నారు. నూటికి నూరుశాతం వీరిపై క్రిమినల్ కేసులు పెడతామని మంత్రి నాదెండ్ల మనోహార్ తెలిపారు.

# బుర్రిపాలెంలో కేంద్రమంత్రి 'పెమ్మసాని'కి ఘన స్వాగతం

## డంపింగ్‌యార్డు సమస్యలపై స్థానికుల వినతి



శనివారం సాయంత్రం బుర్రిపాలెంకు సమీపంలో తన తండ్రి పెమ్మసాని సాంబశివరావు విగ్రహానికి నివాళులర్పించిన కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని

**అమరావతి, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం తన స్వగ్రామం తెనాలికి సమీపంలోని బుర్రిపాలెం గ్రామంలో పర్యటించారు. గ్రామంలో ఆత్మీయులను ఆయన కలుసు కున్నారు. తొలుత సంగంజాగర్లమూడి గ్రామం నుంచి బుర్రిపాలెం గ్రామం వరకు దారిపొడవునా 'కూటమి' నాయకులు స్వాగతం పలికారు. బుర్రి పాలెం రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డు వల్ల ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. డంపింగ్ యార్డు వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మునిసిపల్ అధికారులను కేంద్రమంత్రి పెమ్మసాని సూచించారు. కాగా కేంద్ర సహాయ మంత్రిగా బాధ్యతలు తీసు కున్న తర్వాత తొలిసారిగా తన స్వగ్రామమైన బుర్రిపాలెం వెళ్తూ మార్గం మధ్యలో తండ్రి పెమ్మసాని సాంబశివరావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

# తిరుమల సమాచారం

# గోవిందుని 'లడ్డూ'నాణ్యత పెంపునకు చర్యలు

## దిట్టం ప్రామాణిక విలువలతో తయారీ



**తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదాలు మరింత రుచిగా, నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. ఇందుకు మరింత నాణ్యమైన నెయ్యిని కొనుగోలుచేయాలని, కొనుగోలు చేసిన నెయ్యిని ప్రస్తుతం పరీక్షిస్తున్న విధంగా గాకుండా మరింత అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞా నంతో ఎలా పరీక్షించాలి తదితర అంశాలపై ,తీసుకోవాల్సి న మార్పులను తెలియజేయాలని నిపుణులను కోరారు. వారంరోజులక్రిందట వార్తదినపత్రికలో ప్రచురితమైన గోవిందుని 'లడ్డు'నాణ్యత మెరుగయ్యేనా!?జీడిపప్పు, ఎం డుద్రాక్ష దిట్టం సరిచేస్తారా??"అనే ప్రత్యేక కథ నంపై తరచూ ఇఒ శ్యామలరావు సమీక్షించారు. దీనిపై శనివారం మధ్యాహ్నం డైరీ నిపుణుడు విజయభాస్కర్‌రెడ్డి, సురేంద్రనాథ్ లడ్డూ నాణ్యత పెంచేందుకు ఎస్ఎస్ఐ నిబంధనల ప్రకారం నాణ్యమైన నెయ్యిని ఎలా తయారుచేస్తున్నారు, ఫుడ్‌సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా అగ్‌మార్క్, టిటిడి నిబంధనల మేరకు నెయ్యినాణ్యత తదితర అంశాలపై సూచనలు చేశారు. త్వరలో లడ్డూ నాణ్యత మరింత పెంచడానికి అవసరమైన నెయ్యి, ముడిపదార్థాలు సమకూర్చుకోవాలన్నారు. వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రమైన లడ్డూ ప్రసాదం నాణ్యతపై కొంతకాలంగా భక్తుల నుండి వినిపిస్తున్న విమర్శలకు చెక్‌ఫెట్టే దిశగా ఇఒ శ్యామ

# తిరుమల ఆర్జితం ఇడిపి కార్యాలయంలో మంటలు

## ఏసి గ్యాస్‌లో లీకేజీ కారణమని నిర్ధారణ

## మంటలు అదుపుతో తప్పిన ప్రమాదం

**తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆర్జితసేవలకు సంబంధించి భక్తులకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో జారీచేసే సేవాటిక్కెట్లు వివరాలు రికార్డుచేసే ఆర్జితం ఈడిపి కార్యాలయంలో శనివారం ఉదయం మంటలు వ్యాపించాయి. తిరుమలలో వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌కు ఎదురుగా ఉన్న ఈ కార్యాలయంలోని ఏసి కంప్రెజర్‌పైపునుండి మంటలు రేగడంతో ఫైర్‌అలారమ్ మోగింది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. మంటలను అదుపుచేయడంతో కంప్యూటర్లకు పెద్దప్రమాదం తప్పింది. భక్తులకు కేటాయించిన, జారీచేసే అన్ని ఆర్జి తసేవలకు సంబంధించిన ఈడిపి కార్యాలయం ఉన్నచోట అకస్మాత్తుగా ఏసిలో మంటలు లేవడంతో ఆర్జితం కార్యాలయంలో కలకలం రేగింది. టిటిడిలో పలు అక్రమాలపై, ఇంజనీరింగ్ పనులకు సంబంధించిన నిధులు వ్యయంపై ప్రభుత్వ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభా గం అధికారులు తనిఖీలుచేసి విచారణ చేపట్టిన సమయంలో ఈ మంటలు లేవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఏదేని రికార్డులను కనిపించకుండా డాటాను దాచేయడానికి ఇలా చేశారా?అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని సంవత్సరాల క్రిందట నుండి పూర్తి సేవా టిక్కెట్‌వివరాలు, భక్తుల దర్శనాల సమాచారం ఈడిపిలో నిక్షిప్తమైంది.ప్రస్తుత తరుణంలో ఈడిపిలో మంటలు రేగడంమాత్రం సంచలనంగా మారింది. అయితే ఈ ఏసిలో మంటలుపై మాత్రం తిరుమల అగ్నిమాపకశాఖ అధికారులు పెద్ద ప్రమాదంలేదని, మంటలు అదుపు చేయడంతో రికార్డులు, డాటా సురక్షితమని తెలిపారు.

# తిరుమలలో విశాఖ శారదా పీఠంకు 30 సంవత్సరాలు స్థలంలీజు: టిటిడి



**తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో మఠం నిర్మించడానికి విశాఖ శారదాపీఠంకు 5వేల చదరపు అడుగులు స్థలం టిటిడి లీజుకు ఇచ్చిందని టిటిడి పేర్కొంది. తిరుమలకు వచ్చే యాత్రికులకు సేవలందించేందుకు 2005 ఫిబ్రవరిలో 30 సంవత్సరాల పాటు లీజుకు ఇవ్వడానికి టిటిడి ధర్మకర్తలమండలి నిర్ణయించింది. శారదాపీఠం మఠం పక్కనే ఉన్న 4,817 చదరపు అడుగుల స్థలాన్ని మఠం అధికారులు వినియోగించుకుంటున్నారు. 2019లో ఈ అదనపు స్థలాన్ని క్రమబద్ధీకరించి ,అదనపు గదులు నిర్మించడానికి అనుమతించబడిన అంశాన్ని ప్రభుత్వానికి తెలియజేయడమైందని తెలిపింది. మఠంకు లీజుకు ఇవ్వబడిన స్థలం విషయంగా ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయస్థానం హైకోర్టుపరిధిలో ఉందని టిటిడి పేర్కొంది.

# సిఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లపై గుంటూరు జిల్లా కలెక్టర్ సమీక్ష

## పెనుమాకలో పింఛన్ల పంపిణీ అనంతరం ప్రజలతో సిఎం ముఖాముఖి



శనివారం రాత్రి అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

**అమరావతి, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** తాడేపల్లి మండలం పెనుమాకలో జూలై1 తేదీన ఉదయం 6 గంటలకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్నందున అధికారులందరూ సమన్వయంతో విధులు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. శనివారం రాత్రి కలెక్టరేట్‌లోని విసీ సమావేశ మందిరంలో సిఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జెసి రాజకుమారి, తెనాలి సబ్‌కలెక్టర్ ప్రఖార్‌జైన్, డిఆర్వో పెదినద రోజాలతో కలిసి అధికారులతోసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, జూలై 1వ తేదీ ఉదయం 6 గంటలకు తాడేపల్లి మండలం పెనుమాకలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబునాయుడు స్వయంగా పాల్గొననున్నారని తెలిపారు. అనంతరం జరిగే 'ప్రజావేదిక' కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులు, ప్రజలతో సిఎం ముఖాముఖీ మాట్లాడతారని అన్నారు. కార్యక్రమంలోపాల్గొనే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, మంచినీరు అందుబాటులో ఉంచాలని, పారిశుద్ధ్యఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పోలీసు శాఖాధికారుల బందోబస్తు ఏర్పాట్లు, ఆర్‌అండ్‌బి అధికారులు బారికేడింగ్ ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. నింతర విద్యుత్‌సరఫరా జరిగేట్టు విద్యుత్ శాఖాధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులందరూ తమకు కేటాయించిన విధులను తప్పకుండా పాటించి సిఎం పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పి.శ్రీఖర్, పీడి డిఆర్డీఏ హరిహరనాథ్, సిపిఓ శేషశ్రీ, డిఇఒ శైలజ, డిఎస్ఓ కోమలి పద్మ, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలి: జిల్లా కలెక్టర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 29, ప్రభాతవార్త :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జూలై 1 నుండి మూడు రోజుల పాటు జిల్లాలో జరుపనున్న పర్యటనలకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ వివిశ శాఖల అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటనకు చేపట్ట వలసిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి జూలై 1 నుండి 3వ తేదీ వరకూ పిఠాపురం నియోజక వర్గంలోనూ, కాకినాడ లోనూ పర్యటిస్తారని తెలిపారు. ఆయన జూలై 1 వతేదీన గొల్లప్రోలు చేరుకుని ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకూ విల్లాస్ సత్యకృష్ణ కన్వెన్స్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఫించన్లను లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకు అవసరమైన ప్రణాళిక, ఏర్పాట్లను చేపట్టాలని డిఆర్డి ఏ పిడికి సూచించారు. జూలై 2వ తేదీ ఉదయం 10గంటల నుండి 2గంటల వరకూ ఉప ముఖ్యమంత్రి డ్వామా, పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఫారెస్ట్, ఆర్‌అండ్‌బి, ఆర్‌డబ్ల్యూఎస్, జడ్పి, పర్యావరణ శాఖల అధికారులతో శాఖల వారీగా అమలవుతున్న కార్యక్రమాలు చేపట్ట వలసిన పనులపై సమీక్షిస్తారన్నారు. ఈ సమీక్షకు ఆయా శాఖల సమగ్ర సమాచారంతో సంబంధిత అధికారులు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. జూలై 3వ తేదీ ఉదయం 10.45 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకూ ఉప్పాడ తీరంలో సముద్ర కోతకు గురైన ప్రాంతాలను సందర్శించి, తీర రక్షణకు చేపట్ట వలసిన చర్యలపై అధికారులు, నిపుణులతో చర్చిస్తారన్నారు. 3వతేదీ సాయంత్రం 4గంటలకు పిఠాపురంలో నియోజక వర్గ ప్రజలకు ధన్యవా దాలు తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన వారా హిసభలో పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్‌రెడ్డి, డిఆర్ఓ డాక్టర్ కె.తిప్పే నాయక్, డిఆర్డిఏ పిడి శ్రీ రమణి, డిపిఓ కె.భారతి సౌజన్య, డ్వామా పిడి ఎ.వెంకటలక్ష్మి, జడ్పి సిఈఓ శ్రీరామచంద్రమూర్తి, డిఎంహెచ్ఓ డాక్టర్ జె.నరసింహనాయక్, డిఐపిఆర్ డి.నాగార్జున, కాకినాడ ఆర్డీఓ ఇట్ల కిషోర్, పెదా పురం ఆర్‌డిఓ జె.సీతారామారావు, డిఎల్డి ఓకాకినాడ

# తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే మరికొన్ని రైళ్లు సెప్టెంబర్ దాకా పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, జూన్ 29 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు దక్షిణ మధ్య రైల్వే నడుపుతున్న మరికొన్ని రైలు సర్వీసులను, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సెప్టెంబర్ వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి సోమవారం సికింద్రాబాద్ నుంచి అగర్తలకు బయల్దేరే నెంబర్07030 ఎక్స్‌ప్రెస్‌ను జులై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు పొడిగించారు. అలాగే ప్రతి శుక్రవారం అగర్తల నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07029 ఎక్స్‌ప్రెస్‌ను జులై 5 నుంచి అక్టోబర్ 4 వరకు, ప్రతి శుక్రవారం హైదరాబాద్ నుంచి జైపూర్‌కు బయల్దేరే నెంబర్ 07115 ఎక్స్‌ప్రెస్‌ను జులై 5 నుంచి సెప్టెంబర్ 27 వరకు, ప్రతి ఆదివారం జైపూర్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07116 ఎక్స్‌ప్రెస్‌ను జులై 7 నుంచి సెప్టెంబర్ 29 వరకు ప్రతి శనివారం కాచిగూడ నుంచి లాల్‌ఘుర్‌కు బయల్దేరే నెంబర్ 07053 ఎక్స్‌ప్రెస్‌ను జులై 6 నుంచి సెప్టెంబర్ 28 వరకు ప్రతి మంగళశారం లాల్ ఘర్ ను ంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07054 ఎక్స్‌ప్రెస్‌ను జులై 9 నుంచి అక్టోబర్ 1 వరకు పొడిగించారు. ప్రతి శుక్రవారం హైదరాబాద్ నుంచి గోరఖ్ పూర్‌కు బయల్దేరే నెంబర్ 02575 ఎక్స్‌ప్రెస్ జులై 5 నుంచి సె ప్టెంబర్ 27 వరకు, ప్రతి ఆదివారం గోరఖ్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 02576 ఎక్స్‌ప్రెస్‌ను జులై7 నుంచి సెప్టెంబర్ 29 వరకు, ప్రతి బుధవారం సికింద్రాబాద్ నుంచి రామనాధాపురంకు బయల్దేరే నెంబర్ 07695 ఎక్స్‌ప్రెస్‌ను జులై 3 నుంచి 17 వరకు, ప్రతి శుక్రవారం రామనాధపురం నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07696 ఎక్స్‌ప్రెస్‌ను జులై 5 నుంచి 19 వరకు ప్రతి సోమవారం కాచిగూడ నుంచి మధురైకు బయల్దేరే నెంబర్ 07191 ఎక్స్‌ప్రెస్‌ను జులై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు, ప్రతి బుధవారం మధురై నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07192 ఎక్స్‌ప్రెస్‌ను జులై 3 నుంచి అక్టోబర్ 02 వరకు, ప్రతి శుక్రవారం నాందేడ్ నుంచి ఈరోడ్‌కు బయల్దేరే నెంబర్ 07189 ఎక్స్‌ప్రెస్‌ను జులై 05 నుంచి సెప్టెంబర్ 27 వరకు ప్రతి ఆదివారం ఈరోడ్ నుంచి నాందేడ్‌కు బయల్దేరే నెంబర్ 07190 ఎక్స్‌ప్రెస్‌ను జులై 7 నుంచి సెప్టెంబర్ 29 వరకు ప్రతి శుక్రవారం కాచిగూడ నుంచి నాగర్‌కోయిల్‌కు బయల్దేరే నెంబర్ 07435 ఎక్స్‌ప్రెస్‌ను జులై 5 నుంచి సెప్టెంబర్ 27 వరకు, ప్రతి ఆదివారం నాగర్ కో యిల్ నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07436 ఎక్స్‌ప్రెస్‌ను జులై7 నుంచి సెప్టెంబర్ 29 వరకు పొడిగించారు. ప్రతి శనివారం హైదరాబాద్ నుంచి రాక్సువల్‌కు బయల్దేరే నెంబర్ 07051 ఎక్స్‌ప్రెస్‌ను జులై6 నుంచి సెప్టెంబర్ 28 వరకు, ప్రతి మంగళవారం రాక్సువల్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07052 ఎక్స్‌ప్రెస్‌ను జులై9 నుంచి అక్టోబర్1 వరకు, ప్రతి బుధవారం సికింద్రాబాద్ నుంచి రాక్సువల్‌కు బయల్దేరే నెంబర్ 07007 ఎక్స్‌ప్రెస్‌ను జులై 10 నుంచి సె ప్టెంబర్ 25 వరకు, ప్రతి శుక్రవారం రాక్సువల్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07008 ఎ క్స్‌ప్రెస్‌ను జులై 12 నుంచి సెప్టెంబర్ 27వరకు, ప్రతి సోమవారం సికింద్రాబాద్ నుంచి రాక్సువల్‌కు బయల్దేరే నెంబర్ 07005 ఎక్స్‌ప్రెస్‌ను జులై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు, ప్రతి గురువారం రాక్సువల్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07006 ఎక్స్‌ప్రెస్‌ను జులై 4 నుంచి అక్టోబర్ 3 వరకు, ప్రతి శనివారం సికింద్రాబాద్ నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 07647 ఎక్స్‌ప్రెస్‌ను జులై 6 నుంచి సెప్టెంబర్ 28 వరకు ప్రతి సోమవారం దానాపూర్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07648 ఎక్స్‌ప్రెస్‌ను జులై 8 నుంచి సెప్టెంబర్ 30 వరకు ప్రతి శనివారం సికింద్రాబాద్ ను ంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 07419 ఎ క్స్‌ప్రెస్‌ను జులై 6 నుంచి సెప్టెంబర్ 28 వరకు ప్రతి సోమవారం దానాపూర్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07420 ఎక్స్‌ప్రెస్‌ను జులై 08 నుంచి సెప్టెంబర్ 30 వరకు పొడిగించారు. ప్రతి బుధవారం జాల్నా నుంచి ఛాప్రాకు బయల్దేరే నెంబర్ 07651 ఎక్స్‌ప్రెస్‌ను జులై 3 నుంచి సెప్టెంబర్ 25 వరకు సెప్టెంబర్ 27 వరకు, ప్రతి ఆదివారం సికింద్రాబాద్ నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 07031 ఎక్స్‌ప్రెస్‌ను జులై 7 నుంచి సెప్టెంబర్ 29 వరకు, ప్రతి మంగళవారం హజరత్ నిజాముద్దీన్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07032 ఎక్స్‌ప్రెస్‌ను జులై9 నుంచి అక్టోబర్ 1 వరకు, ప్రతి మంగళ, శనివారాల్లో సికింద్రాబాద్ నుంచి శాంత్రగచ్చికు బయల్దేరే నెంబర్ 07221 ఎక్స్‌ప్రెస్‌ను జులై2 నుంచి సెప్టెంబర్ 28 వరకు, ప్రతి బుధవారం, ఆదివారాల్లో శాంత్రగచ్చి నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07222 ఎక్స్‌ప్రెస్‌ను జులై 3 నుంచి సెప్టెంబర్ 29 వరకు, ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి షోలాపూర్‌కు బయల్దేరే నెంబర్ 01438 ఎక్స్‌ప్రెస్‌ను జులై5 నుంచి సెప్టెంబర్ 27 వరకు ప్రతి గురువారం షోలాపూర్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 01437 ఎక్స్‌ప్రెస్‌ను జులై 4 నుంచి సెప్టెంబర్ 26వరకు పొడిగించామన్నారు.

30-6pg5.qxd:30-6pg5.qxd 1/1/02 5:50 AM Page 1



# నెహ్రూ 'పంచశీల' ఒప్పందమే మేలు!

## చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు



**బీజింగ్, జూన్ 29 :** విదేశీ విధానానికి సంబంధించి భారత్ తీసుకొచ్చిన పంచశీల ఒప్పందం మెరుగైందని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అన్నారు. ఈ సందర్భంగా భారత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ విధానాలపై ఆయన ప్రశంసలు కురిపించాయి. వాస్తవాధీన రేఖ వెంబడి సరిహద్దు వివాదానికి సంబంధించి భారత్‌తో ప్రతిష్టంభన కొనసాగుతున్న వేళ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత విదేశాంగ విధానంలో ప్రధానమైన పంచశీల ఒప్పందాన్ని ఆయన ప్రస్తావించారు. ప్రస్తుతం ప్రపంచంలో నెలకొన్న ఘర్షణలకు ముగింపు పలకడానికి ఆఐదు సూత్రాలు మెరుగ్గా పని చేస్తాయన్నారు. భారత్ - చైనా మధ్య కుదిరిన ఒప్పందాన్ని 'పంచశీల ఒప్పందాన్నికి 70 ఏళ్ల పూర్తయిన సందర్భంగా బీజింగ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిన్‌పింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఈ ఒప్పందం అనివార్యమైన చారిత్రక పరిణామం.. శాంతి, అభివృద్ధికి ఈ ఐదు సూత్రాలు సమాధానమిచ్చాయి. చైనా-భారత్, చైనా మయన్మార్‌తో సంయుక్త ప్రకటనల్లోనూ ఈ సూత్రాలను మా నాయకత్వం చేర్చింది. దేశాల మధ్య బలమైన సంబంధాలకు వీటిని ప్రాథమిక నిబంధనలుగా చేర్చాలని సంయు క్తంగా పిలుపునిచ్చింది' అని జిన్‌పింగ్ గుర్తుచేశారు. మొదట ఈ పంచశీల ఒప్పందం ఆసియాలో పుట్టింది. ఆ తర్వాత ప్రపంచ వ్యాప్తంగా విస్తరించింది. 1960ల్లో మొదలైన అలీనోద్యమానికీ ఈ ఐదు సూత్రాలు మార్గదర్శకంగా నిలిచాయి. అంతర్జాతీయ సంబంధాలు, అంతర్జాతీయ చట్టాలకు ఈ సూత్రాలు ఓ ప్రమాణాన్ని నిర్దేశించాయి. వర్తమాన సంఘర్షణలను అంతం చేయడంలోనూ ఇవి ఉపయోగపడతాయి. ప్రపంచ భద్రత కోసం మేం తీసుకొస్తున్న గ్లోబల్ సెక్యూరిటీ ఇనిషియేటివ్‌లోనూ ఈ విధానాలను అనుసరించాలనుకుంటున్నాం' అని చైనా అధినేత వెల్లడించారు. పంచశీల ఒప్పందం: పొరుగుదేశాలకు సంబంధించి ఒకరి అంతరంగిక వ్యవహారాల్లో మరొకరు జోక్యం చేసుకోకూడదనే ఉద్దేశంతో భారత్ - చైనా మధ్య ఈ ఒప్పందం కుదిరింది. 1954లో ఇరు దేశాల అప్పటి ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, చౌ - ఎన్‌లై దీనిపై సంతకాలు చేశారు. 1960లో నెహ్రూ ప్రారంభించిన అలీనోద్యమంతో ఈ విధానాలు ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందాయి. దీనిలోని అంశాలు : సార్వభౌమత్వం, భౌగోళిక సమగ్రతను పరస్పరం గౌరవించడం, ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకపోవడం, దాడులు, అక్రమణలకు దిగకపోవడం, వివాదాలను పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవడం, అంతర్జాతీయ సంబంధాల్లో పరస్పర గౌరవం, సహకారం కోసం కృషి చేయడం, పొరుగు దేశాలతో శాంతియుత సహజీవాన్ని ప్రోత్సహించడం.



## జెడియు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సంజయ్ ఝా

**న్యూఢిల్లీ,జూన్ 29:** జనతాదళ్ యునైటెడ్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపి సంజయ్‌ఝాను నియమించారు. ఢిల్లీలోజెడియు జాతీయ కార్యనిర్వాహక కమిటీ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్‌పై నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎన్నో ఏళ్లుగాపెండింగ్‌లోఉన్న ప్రత్యేక హోదాను బీహార్‌కు ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్‌చేస్తూ ఆమీటింగ్‌లో బీహార్ సిఎం నితీశ్‌కుమార్ తీర్మానంచేసారు. బీహార్ రాష్ట్ర వృద్ధికి ప్రత్యేక ప్యాకేజి అవసరం అన్నారు. ఇటీవలే రిజర్వేషన్‌కోటాను 65శాతానికి పెంచుతూ బీహార్‌లో తీర్మానంచేసిన విషయం తెలిసిందే. ఆ కోటా పెంపుఅంశాన్ని రాజ్యాంగం లోనితొమ్మిదవ షెడ్యూలులో చేర్చాలని జెడియు ప్రతిపాదించింది. అలాగేనీటిపేపర్ లీకేజిపై కఠిన చర్యలు తీసుకోవాలని పరీక్షల్లో అక్రమాలు అరికట్టేందుకు పార్లమెంట్‌లో బలమైన చట్టం ఆమోదించాలని జెడియుకోరింది. తాము ఎప్పటికీ ఎన్డీయే భాగస్వామిగానే కొనసాగుతామని జెడియు సమావేశంలో పలువురునేతలు స్పష్టంచేసారు. శనివారం నాటి సమావేశంలో సంజయ్‌ఝా నియామకం, ఎన్డీయేలోనే కొనసాగడం వంటి రెండు కీలక నిర్ణయాలను ఆమోదించారు.

# ఎమర్జెన్సీలోకూడా మమ్మల్ని దేశద్రోహులనలేదు!

## ఆర్జేడి అధినేత లాలూప్రసాద్ యాదవ్



**పాట్నా,జూన్ 29:** ఎమర్జెన్సీలో ఇందిరాగాంధీ మమ్మల్ని కూడా జైలులో పెట్టారు. కానీ మమ్మల్ని దేశద్రోహులని ఏనాడూ విమర్శించలేదని ఆర్జేడి వ్యవస్థాపక అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ అన్నారు. కానీ ప్రధానిమోడీ ఇపుడు ఎమర్జెన్సీపై పదేపదే ప్రసంగాలుచేస్తూ విపక్ష నేతలను దేశద్రోహులుగా చిత్రిస్తున్నారని విమర్శించారు. జర్నలిస్టు నళిని వర్మతో కలిసి లాలూప్రసాద్ రాసిన ది సంఘ్ సైలెన్స్ ఇన్ 1975 పుస్తకాన్ని ఆవిష్కరించారు. వ్యాసంలో బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. 1975 దేశ ప్రజాస్వామ్యంపనై మచ్చవంటిదే అయినా కూడా 2024లో దేశంలోప్రతిపక్షాలను గౌరవించని పరిస్థితిని చూస్తున్నామన్నారు. జయప్రకాష్ నారాయణ్ ఆధ్వర్యంలో ఆనాడు ఏర్పాటుచేసిన కమిటీకి తాను కన్వీనర్‌గా వ్యవహరించానని, ఎమర్జెన్సీ కాలంలో ఇందిరాగాంధీ ప్రభుత్వం అమలుచేసిన అకృత్యాలపై పోరాడేందుకు ఈ కమిటీ ఉద్యమాన్ని నడిపిందన్నారు.

మీసా చట్టం కింద తాను 15 నెలలపాటు జైలులో ఉన్నానని గుర్తుచేస్తూ ఇపుడు ఎమర్జెన్సీపై మాట్లాడుతున్న నేతలెవ్వరూ ఆనాడు కనిపించలేదన్నారు. ఇప్పటి మోడీ, జెపి నడ్డా ప్రధాని కేబినెట్‌సహ చరులు ఇపుడు ఊక దంపుడు ప్రసంగాలు చేస్తున్నారని స్వాతంత్ర్య విలువలు అంటూ లెక్చర్లు ఇస్తున్నారన్నారు. ఆనాడు ఇందిరాగాంధీ మాలో చాలామందిని జైళ్లలో పెట్టారని కానీ ఎప్పుడూ మమ్మల్ని దూషించలేదన్నారు. ఆమె కానీ ఆమె మంత్రులు కానీ మమ్మల్ని దేశ ద్రోహులుగాను, జాతి వ్యతిరేకులని ఎప్పుడూ మాట్లాడలేదన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాం గాన్ని విస్మరించే పని ఎప్పుడూ చేయలేదన్నారు. 1975 ఎమర్జెన్సీ ప్రజాస్వామ్యంపై మచ్చ వంటిదేనని కానీ ఇపుడు ప్రతిపక్షాన్ని గౌరవించని పరిస్థితిని 2024లోనే చూస్తున్నామన్నారు.

ఇదిలా ఉంటే పార్లమెంటు ఉభయసభలనుద్దేశించి చేసిన ప్రసంగంలో రాష్ట్రపతి ముర్ము సైతం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎమర్జెన్సీ చీకటిరోజులని అభివర్ణించారు. దేశం మొత్తం ఎమర్జెన్సీలో హాహాకారాలుచేసిందని, అయితే దేశం రాజ్యాంగేతర శక్తులపై విజయం సాధించిందని రాష్ట్రపతి అన్నారు. రాష్ట్రపతిప్రసంగంపై విపక్షనేతలనుంచి భారీ ఎత్తున నిరసన వెల్లడయిన సంగతి తెలిసిందే. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ చౌకబారుప్రశంసలు పొందాలనిచూస్తున్నారని, అందుకనే రాష్ట్రపతి ప్రసంగాన్ని కూడా అబద్ధాలతో నింపి ఇచ్చారని అన్నారు. అందువల్లనే భారతప్రజలు 2024 ఎన్నికల్లో బిజెపికి కొంత గుణపాఠం చెప్పినా ఎన్డీయే నేతలు మారలేదన్నారు.

# ఎమర్జెన్సీ అంశం ఇప్పుడెందుకు?: పవార్

**న్యూఢిల్లీ, జూన్ 29 :** ప్రధాని ఇందిరాగాంధీ నాడు దేశంలో విధించిన 'ఎమర్జెన్సీ'పై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా చేసిన వ్యాఖ్యలపై ఎన్సీపీ అధినేత శరద్ పవార్ మండి పడ్డారు. స్థాయికి తగినట్లు ఆయన సభలో మాట్లాడలేదని విమర్శలు గుప్పించారు. శనివారం విలేకరు సమావేశంలో పాల్గొన్న పవార్. స్పీకర్ పై ఈ వ్యాఖ్యలు చేశారు.'లోక్‌సభ స్పీకర్ పదవిలో ఉన్న ఓం బిర్లా అసందర్భంగా ఎమర్జెన్సీ గురించి ప్రస్తావించారు ఇది ఆయన స్థాయికి ఏమాత్రం తగదు. ఈ చీకటి అధ్యాయం ముగిసిన 50 ఏళ్లు కావస్తోంది. ప్రస్తుతం ఈ అంశాన్ని తెర మీదకు ఎందుకు తీసుకొస్తున్నారు? రాజకీయంగా ఇలాంటి ప్రకటనలు చేయడం స్పీకర్ విధుల్లో భాగమా? ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యంకాద్దు అని శరద్‌పవార్ ప్రశ్నించారు?



లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఆగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఎన్నుకోవడాన్ని పవార్ స్వాగతించారు. రాహుల్ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగలరంటూ విశ్వాసం వ్యక్తం చేశారు. పార్లమెంటులో బిజెపి మెజారిటీ లేదనడంలో ఏ సందేహం లేదు. బీహార్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు నీతీష్ కుమార్, చంద్రబాబు మద్దతే లేకుంటే కేంద్రలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయేవారు. దీన్ని మోడీ సర్కార్ అంగీకరించకపోయినా..దేశ ప్రజలకు వాస్తవమేంటో స్పష్టం అవుతోంద్ది అని ఆరోపించారు. కాగా .. మహారాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంపై శరద్‌పవార్ తీవ్ర విమర్శలు చేశారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలదృష్టిని ఆకర్షించేందుకు చేస్తున్న ప్రయత్నం మాత్రమేనని అన్నారు. ఇచ్చిన వాగ్దానాలకు బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. మన దగ్గర రూ.70 ఉన్నప్పుడు రూ.100 ఎలా ఖర్చుచేయగలమో ఆలోచించండి? అధికారం చేజిక్కించుకునేందుకు ఇదొక వ్యూహం మాత్రమే. ఈ బడ్జెట్‌ను స్వీకరించేందుకు ప్రజలు సిద్ధంగా లేర్రు అని పేర్కొన్నారు.

## ఎఐ స్వరంతో లేడీ మాయ

### మహిళ నుంచి రూ.6 లక్షలు దోపిడి!

**ముంబయి, జూన్ 29:** ఎఐ సాంకేతిక ద్వారా ఫోన్లో పురుషుడిలా వాయిస్‌తో పొరుగింటి యువతి మోసం చేసింది ఓ మహిళ. బాధితురాలి నుంచి రూ.6 లక్షలకు పైగా కాజేసింది. ఈ సాంకేతిక ద్వారా కొందరు మోసాలకు తెరలేపుతున్నారు. తాజాగా ఓ మహిళ ఎఐ ద్వారా పురుషుడిలా వాయిస్ మార్చి మరో యువతిపై బెదిరింపులకు దిగింది. ఆమె నుంచి రూ.6 లక్షలకు పైగా కాజేసింది. ఈ ఘటన మహారాష్ట్రలో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. థానే జిల్లాకు చెందిన ఓమహిళ ఎఐను ఉపయోగించి ఈ మోసానికి పాల్ప డింది. పురుషుడిలా తన పొరుగింటి యువతికి ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడింది. ఆమెను మానసికంగా ఇబ్బందులకు గురిచేసింది. ఈ క్రమంలో బాధితురాలి నుంచి డబ్బు డిమాండ్ చేసింది. అలా రూ. 6 లక్షలకు పైగా దోపిడీ చేసింది. వేధింపులు తాళలేని బాధితురాలు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ మోసం వెలుగులోకి వచ్చింది. ఎఐ సాంకేతికతో ఇదంతా చేసింది పొరుగింటి మహిళ అని తెలిసి అంతా షాకయ్యారు. దీనిపై కేసు నమోదు చేసి శనివారం ఆ మహిళను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం

## తొలి బ్యాచ్‌ను జెండా ఊపి ప్రారంభించిన లెఫ్టినెంట్ గవర్నర్



**జమ్ము, జూన్ 29:** అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం అయిన సందర్భంగా జమ్ముకాశ్మీర్‌లో భారీ ఎత్తున భద్రతా ఏర్పాట్లుచేసారు. యాత్రీకుల భద్రతముఖ్యమని ఇటీవలి ఉగ్రవాదుల దాడులతో అటు రాష్ట్రపోలీసులు, కేంద్ర బలగాలు కూడా మరింత అప్రమత్తం అయ్యాయి. జమ్ము కాశ్మీర్‌యంత్రాంగం ఈసారి జమ్ము శ్రీనగర్ నేషనల్ హైవేపై ఉద్ధంపూర్‌జిల్లాలో భారీ ఎత్తున భద్రత ఏర్పాట్లుచేసింది. 52 రోజులపాటుసాగే అమర్‌నాథ్ యాత్రకు యాత్రీకులతోపాటే సమగ్ర భద్రతా ఏర్పాట్లు కొనసాగేలా చూస్తోంది. అమర్‌నాథ్ యాత్రకు బేస్‌క్యాంప్‌గా భావిస్తున్న టిక్రిలోని మంథాల్ ప్రాంతంవద్ద ఉన్న కాళి మాతా మందిరం వద్ద మరింత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లుచేసారు. ముందురోజు ఉదయం నుంచే జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా మొదటి బ్యాచ్ యాత్రీకులను అమర్‌నాద్ యాత్రకు జెండాఊపి ప్రారంభించారు. జమ్ములోని బేస్‌క్యాంప్‌నుంచే ఈ యాత్రను ప్రారంభించారు. గడచిన మూడునాలుగేళ్లుగా భారీ ఏర్పాట్లుచేస్తున్నామని,జమ్ముకాశ్మీర్ యంత్రాంగం యాత్రీకుల భద్రతకోసం అన్ని ఏర్పాట్లుచేసిందన్నారు. ఉధంపూర్ డిప్యూటి కమిషనర్ సలోని రాయ్ మాట్లాడుతూ అదనంగా సిసిటివి కెమేరాలను కూడా ఏర్పాటుచేసామని, జాతీయ రహదారిపైనా ఈ కేమేరాలుపనిచేస్తాయన్నారు. సుమారు పది సిసిటివి పాయింట్లు ఉధంపూర్ నుంచి బనిహాల్‌వరకూ నిరంతరం నిఘాతో పనిచేస్తాయని అన్నారు. మార్గమ ధ్యంలో అమర్‌నాథ్‌యాత్రీలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఆహారం, మంచినీరు అందిస్తారని, అలాగే వారియాత్రకు అనుగుణంగా నిరాఘాటంగా విద్యుత్‌సరఫరాకొనసాగిస్తారని చెప్పారు.

## కేరళలో అధికార సిపిఎంపై హవాలా లావాదేవీల ఆరోపణలు

**తిరువనంతపురం, జూన్ 29:** కేరళలో అధికార సిపిఐ(ఎం)కు చెందిన భూమి, బ్యాంకు డిపాజిట్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) జప్తు చేసింది. కరువాన్నూర్ సర్వీస్ కోఆపరేటివ్ బ్యాంకు కుంభకోణంలో హవాలా లావాదేవీలపై ఇడి దర్యాప్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో సిపిఐ(ఎం) భూమి, బ్యాంకు డిపాజిట్లు జప్తు చేశామని ఇడి వర్గాలు తెలిపాయి. కానీ తాము హవాలా లావాదేవీలకు పాల్పడలేదని, తప్పు చేయలేదని సిపిఐ(ఎం) వాదిస్తోంది. సిపిఐ(ఎం) ఆస్తులను హవాలా లావాదేవీల నిరోధక చట్టం (పిఎంఎల్‌ఎ) కింద జప్తు చేశామని ఇడి వర్గాలు తెలిపాయి. త్రిసూర్ జిల్లాలో రూ. 10 లక్షల విలువైన భూమి, సిపిఎంకు చెందిన ఐదు గుర్తుతెలియని రూ. 63 లక్షల బ్యాంకు డిపాజిట్లు జప్తు చేసింది.

# అణుసామర్థ్య స్వల్ప, మధ్యశ్రేణి క్షిపణులను తయారుచేస్తాం

## అమెరికాకు పుతిన్ హెచ్చరిక



**మాస్కో, జూన్ 29:** అణు సామర్థ్యం గల స్వల్ప, మధ్యశ్రేణి క్షిపణుల తయారీని పునః ప్రారంభిస్తామని శుక్రవారం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. అమెరికాను హెచ్చరించారు. ఈ క్షిపణులను ఆసియా, ఐరోపాలో అగ్రరాజ్యం మోహరించిందన్న వార్తల నేపథ్యంలో పుతిన్ ఈ వ్యాఖ్య చేశారు. స్వల్ప, మధ్యశ్రేణి అణు క్షిపణులను ధ్వంసం చేయాలని 1987లో అమెరికా, రష్యా మధ్య ఇంటర్‌మీడియట్ రేంజ్ న్యూక్లియర్ ఫోర్సెస్ ఒప్పందం (ఐఎన్‌ఎఫ్) కుదిరింది. అయితే మాస్కో దీన్ని ఉల్లంఘిస్తోందని పేర్కొంటూ 2019లో ఆ ఒప్పందం నుంచి అమెరికా వైదొలగింది. 'ఈ క్షిపణి వ్యవస్థలను అమెరికా తయారుచేస్తోందని ఇప్పుడే మాకు తెలిసింది. ఒప్పందం నుంచి అమెరికా తొలగినా.. మేం మాత్రం వాటిని ఉత్పత్తి చేయలేదు. ఇప్పటికే డెన్మార్క్‌లో విన్యాసాల కోసం అని చెప్పి వాటిని ఐరోపాకు అమెరికా తీసుకొచ్చింది. ఇవి ఫిలిప్పీన్స్‌లోనూ ఉన్నాయని ఇటీవల ప్రకటించారు. దీన్ని బట్టి చూస్తే మేం కూడా ఈ ఆయుధ వ్యవస్థను తయారుచేసుకోవాలి' అని పుతిన్ తెలిపారు.



శనివారం న్యూఢిల్లీలో ఎన్‌డిఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రదర్శన తిలకిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# కేంద్రానికి నీతీష్ కుమార్ మెలిక

## 'ప్రత్యేక హోద్దా ఇవ్వాలంటూ తీర్మానం!

**న్యూఢిల్లీ, జూన్ 29 :** బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ప్రత్యేక హోదా అంశాన్ని లేవనెత్తారు. పార్టీ సమావేశంలో దీనిపై కీలక తీర్మానం చేసింది. జనతాదళ్(యునైటెడ్) జాతీయ కార్యవర్గ సమావేశం శనివారం జరిగింది. కేంద్రంలోని ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామికగా ఉన్న నీతీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూపార్టీ మోడీ సర్కారుకు మెలిక పెట్టింది. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి నెలరోజులైనా కాకముందే తమ డిమాండ్లకు తెరతీసింది. తమ రాష్ట్రం బీహార్‌ప్రత్యేక హోదాఇవ్వాలని అడిగింది. ఈ మేరకు పార్టీ సమావేశంలో దీనిపై తీర్మానం చేసింది. జనతాదళ్ జాతీయ కార్యవర్గ సమావేశం శనివారం జరిగింది. ఇందులో బీహార్‌ను ప్రత్యేక హోదా లేదా ఆర్థిక ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తీసుకొచ్చిన తీర్మానాన్ని పార్టీ అమోదించింది. దీంతో పాటు ప్రశ్నపత్రాల లీకేజీ నిందిలకు ప్రత్యేక, కఠినశిక్ష విధించాలని డిమాండ్ చేసింది. పరీక్షల్లో అక్రమాలను నివారించేందుకు పార్లమెంట్‌లో ప్రత్యేక,కఠిన చట్టం చేయాలని కోరింది. బీహార్‌కు ప్రత్యేక హోదా కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ ఓ తీర్మానాన్ని రాష్ట్ర కేబినెట్ గతేడాది నవంబరులో ఆమోదించింది. అయితే, అప్పటి నీతీష్ కుమార్.. ఆర్జేడీ,కాంగ్రెస్ మద్దతుతో ఏర్పాటైన సంకీర్ణ ప్రభుత్వానికి న్యాయకత్వం వహించారు. ఈ



ఏడాది జనవరిలో ఈ కూటమికి గుడ్‌బై చెప్పిన సిఎం మళ్లీ బిజెపి గూటికి చేరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్రంలో ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటులో కీలకంగా మారారు. 12 మంది సభ్యుల బలంతో కూటమిలో మూడో అతి పెద్ద పార్టీగా జేడీయే ఉంది. ఈ క్రమంలో 'ప్రత్యేక హోద్దా అంశాన్ని నీతీష్ పార్టీ తాజాగా లేవనెత్తడం ప్రాధాన్యత సంతరించుకుంది. సమావేశం అనంతరం జెడియూ సీనియర్ నేత ఒకరు మీడియాతో మాట్లాడుతూ.. బీహార్‌కు ప్రత్యేక హోదా డిమాండ్ కొత్తదేమీకాదు. రాష్ట్ర వృద్ధి పథాన్ని వేగవంతం చేయడం, సవాళ్లను పరిష్కరించడంలో ఇది కీలకమైన దశ్శ అనిఅన్నారు. ఇక, ఇదే సమావేశంలో పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా సీనియర్ నేత సంజ్‌ఝాను ఎన్నుకొన్నారు.

# 'నీట్'ను రద్దు చేయండి

## ప్రధాని, 8 రాష్ట్రాల సిఎంలకు స్టాలిన్ లేఖలు



**న్యూఢిల్లీ,జూన్ 29:** విద్యార్థుల జీవితాలతో ముడిపడి ఉన్న నీట్ పరీక్షలనుంచి తమిళనాడును మినహాయించాలని రాష్ట్రముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్ ప్రధాన మంత్రి మోడీతోపాటు ఎనిమిది రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖరాసారు. వృత్తివిద్యాకోర్సుల్లో ఎంపికకోసం నిర్వహిస్తున్న ఈ ఎంపిక విధానం లోపభూయిష్టంగా ఉందని, ఈ కోర్సులు కేవలం 12వ తరగతి మార్కులు విద్యార్హతతో ఉన్నాయని దీనివల్ల విద్యార్థులపై అనవసర ఒత్తిడి పెరిగిపోతున్నదన్నారు. అలాగే నీట్‌ను జాతీయ స్థాయిలో రద్దుచేయాలని కూడా ప్రధానినికోరారు. ప్రధానితోపాటు స్టాలిన్ ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్; జార్ఖండ్; కర్ణాటక, కేరళ, పంజాబ్, తెలంగాణ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కూడా లేఖలురాసారు. తమిళనాడు అసెంబ్లీ ఇప్పటికే నీట్‌ను రద్దు చేయాలని కోరుతూ తీర్మానించిందని, అదే తరహాలో నీట్‌ను నిషేధించాలని కోరుతూ మీ అసెంబ్లీల్లోకూడా తీర్మానాలు చేయాలనికోరుతూ లేఖలు రాసారు. ఈసమస్య తీవ్రతను పరిగణనలోనికి తీసుకోవాలని మీ శాసనసభలో కూడా తమిళనాడుతరహాలో తీర్మానంచేయాలని కోరారు.

అంతేకాకుండా ఇండియా కూటమి నేత రాహుల్ గాంధీకి సైతం లేఖరాస్తూ నీట్ పరీక్ష నుంచి తమిళనాడును మినహించేటట్లు తమకు మద్దతివ్వాలని అభ్యర్థించారు. నీట్‌ను నిషేధించాలని, తమిళనాడు చేసిన తీర్మానాన్ని పార్లమెంటులోప్రస్తావించాలని ఆయన రాహుల్‌కు విజ్ఞప్తిచేసారు. ఇండియా కూటమి కూడా విద్యార్థులప్రయోజనాలను దృష్టిలోపెట్టుకుని నీట్‌ను రద్దుచేయాలని కోరుతూ తీర్మానించాలని ఆయన కోరారు. ఇటీవలినీట్‌పరీక్షలో జరిగిన అవకతవకలపై ఇతర విపక్ష పార్టీల రాష్ట్రాలు కూడా తమ వాణిని వినిపిస్తున్న అంశాన్ని గుర్తుంచుకుని నీట్‌నుంచి తమిళనాడును మినహాయించాలని, అలాగే జరిగిన నీట్‌ఫరీక్షను రద్దు చేయాలని ఆయన కోరారు.



# సైనిక విన్యాసాలు చేస్తుండగా ఆకస్మిక వరదలు

## లడఖ్‌లో ఐదుగురు జవాన్ల మృతి!

**లాద్దాఖ్, జూన్ 29:** లడఖ్‌లో జరిగిన సైనిక విన్యాసాల్లో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఐదుగురు జవాన్లు మృతి చెందారు. చైనా సరిహద్దుల్లో విషాదకర ఘటన చోటు చేసుకుంది. కేంద్ర పాలిత ప్రాంతం లడఖ్‌లోని వాస్తవాధీన రేఖ సమీపంలో గల న్యోమా - చుషుల్ ప్రాంతంలో భారత సైన్యం విన్యాసాలు చేస్తుండగా ఆకస్మిక వరదలు సంభవించాయి ఈ ఘటనలో ఐదుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. లేహ్‌కు 148 కిలోమీటర్ల దూరంలోని బోధి నదిలో శనివారం ఈ ప్రమాదం చోటు చేసుకుంది. విన్యాసాల్లో భాగంగా యుద్ధ ట్యాంక్‌లతో నదిని దాటుతుండగా ఈ వరదలు సంభవించాయి. దీంతో నదిలా నీటి ఉధృతి పెరిగి టీ -72 ట్యాంక్ మునిగిపోయింది. అందులోని ఐదుగురు జవాన్లు నదిలో కొట్టుకుపోయాయి. అప్రమత్తమైన సైన్యం వెంటనే సహాయక చర్యలు చేపట్టింది. జవాన్లకోసం నదిలో గాలించింది. అయితే, దురదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో వారంతా ప్రాణాలు కోల్పోయినట్లు రక్షణశాఖ అధికారులు వెల్లడించారు.

ఐదుగురి మృతదేహాలను గుర్తించినట్లు తెలిపారు. మృతుల్లో జూనియర్ కమిషన్డ్ అధికారి కూడా ఉన్నారు.ప్రమాదంపై కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'ట్యాంక్‌తో నదిని దాటుతుండగా జరిగిన దురదృష్టకర ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం విచారకరం. దేశం కోసం మన సైనికుల అపారసేవలను ఎప్పటికీ మర్చిపోలేం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిజేస్తున్నా. ఈ క్లిష్ట సమయంలో యావత్ దేశం వారికి అండగా నిలుస్తుంద్ది అని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## బాధిత కుటుంబానికి అండగా సేవాస్ఫూర్తి

ఆరిలోవ, జూన్ 29, ప్రభాతవార్త



అత్యంత దీనమైన స్థితిలో ఉన్న ఓ కుటుంబానికి ప్రతి నెల ఆహారపదార్థాలు అందించడానికి రవీంద్రనగర్ కేంద్రంగా సేవలందిస్తున్న సేవాస్ఫూర్తి సంస్థ ముందుకు వచ్చి అండగా నిలిచింది. బిఎన్ఆర్ నగరంలో ఉంటున్న ఓ కుటుంబంలో బోని లక్ష్మి అనే మహిళ తీవ్ర అనారోగ్యంతో మంచంపై ఉంది. ఆమెకు ఆరేళ్ళ చిన్న పాప, మతిస్థిమితం లేని అన్నయ్య కూడా ఉంటున్నారు. వీరికి సేవలు అందించడం వల్ల బయటకు పనులకు వెళ్లి అవకాశం భర్తకు లేదు. సమీపంలో ఉంటున్న వారు ఇస్తున్నది తింటూ జీవనం సాగిస్తున్నారు. దీనావస్థలో ఉన్న కుటుంబానికి సేవా స్ఫూర్తి తరఫున ప్రతి నెలా 25 కిలోల బియ్యం, ఇతర కిరాణా సామగ్రి ఈ నెల నుండి ఇస్తున్నట్లు అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు తెలిపారు. సేవాస్ఫూర్తి సభ్యులు ఎమ్. ప్రకాష్‌పాత్రుడు, పద్మజ, లక్ష్మణ్ ,నందు, తాతారావు, నానాజీ, నారాయణరావు, ఎం.వి. అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్స్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో హెచ్‌సీజీ భాగస్వామ్యం

ఆరిలోవ, జులై 29, ప్రభాతవార్త

ప్రముఖ క్యాన్సర్ కేర్ నెట్‌వర్క్‌లలో ఒకటైన హెల్త్‌కేర్ గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్(హెచ్‌సీజీ), ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్‌లోని మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌ని ఎంటర్‌ప్రైజ్ విలువ కోసం కొనుగోలు చేస్తున్నట్లు హెల్త్‌కేర్ గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ బి.ఎస్. అజయ్‌కుమార్, రాజ్ గోర్, మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ సర్జికల్ అంకాలజిస్ట్ మురళీ కృష్ణ వొన్నా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 1986లో స్థాపించబడిన మహాత్మాగాంధీ క్యాన్సర్ కేర్ హాస్పిటల్ అత్యధిక మార్కెట్ వాటాతో వైజాగ్‌లో సమగ్ర క్యాన్సర్ కేర్ అందించే ప్రముఖ ప్రొవైడర్‌గా అవతరించిందన్నారు. 3 వైజాగ్ రీజియన్‌లో అధిపత్య వాటాతో ఆసుపత్రిలో 196 ఆపరేషనల్ పడకలు ఉన్నాయని, 2 ఎల్ ఐ ఎన్ ఏ సి యంత్రాలు, 1 పిఈ టి సి టి స్కానర్, 1 రోబోటిక్స్ సర్జరీ సిస్టమ్, అంతిమమైన బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ యూనిట్‌తో సహ అధునాతన వైద్య మౌలిక సదుపాయాలను కలిగి ఉందన్నారు. దాని వైద్య బృందంలో 12 మంది సర్జికల్, 6 రేడియేషన్ , 4 మెడికల్ అంకాలజిస్టులతో సహా 31 మంది వైద్యులు ఉన్నారన్నారు. అంకాలజీ కేర్‌లో అగ్రగామిగా ఉన్న హెచ్‌సిజి మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి సహకారంతో మరింత మెరుగైన సేవలు క్యాన్సర్ రోగులకు అందిస్తాయన్నారు. విశాఖతో పాటు ఉత్తరాంధ్ర ప్రాంత వాసులందరికీ మెరుగైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు.

## 'నువ' కలెక్షన్ ఆవిష్కరణ

ఆరిలోవ, జూన్ 29, ప్రభాతవార్త



మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, యాపిఈతో జరిగిన ఒక గ్రాండ్ ఈవెంట్లో 'నువ' పేరుతో తమ సరికొత్త వజ్రాభరణాల సేకరణను ఆవిష్కరించారని మీడియా ప్రతినిధి తెలిపారు. సినీ నటి కరీనా కపూర్ ఖాన్ ఈ 'నువ' సేకరణ ఆవిష్కరించిందని ఈ సేకరణ ప్రారంభానికి అంబాసిడర్గా పరిపూర్ణత చేకూర్చారన్నారు. అన్ని షోరూముల్లో నువ సేకరణ అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రకృతి ప్రసాదించిన సంక్లిష్టమైన ఆకృతులు, అలలు, వివిధ రూపాలు, మడతలు అల్లికల నుండి ప్రేరణ పొంది, విలాసవంతమైన వజ్రాభరణాలుగా అద్భుతంగా రూపొందించబడిన ఒక వేడుక ఈ 'నువ' సేకరణ అని తెలిపారు. ఈ ఆవిష్కరణ సందర్భంగా మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎం.పి. అహమ్మద్ మాట్లాడుతూ ప్రకృతి, మహిళలు అలుపెరగని స్ఫూర్తి, ఈ రెండింటినీ వేడుకగా జరుపుకునే 'నువ' సేకరణ పరిచయం చేయడం మాకు చాలా గర్వంగా ఉందన్నారు.

## ఆంధ్రా ప్రీమియర్ లీగ్ గోల్డ్ ప్లేటెడ్ ట్రోఫీ ఆవిష్కరణ

ఆరిలోవ, జూలై 29, ప్రభాతవార్త



ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఎ పి ఎల్) మూడవ ఎడిషన్ యొక్క గోల్డ్ ప్లేటెడ్ ట్రోఫీని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) శనివారం నగరంలో నిర్వహించిన వేడుకలో ఆవిష్కరించారు. ఈ సీజన్ -3ని ఈ సారి ఆరు జట్లు, 19 మ్యాచ్‌లు, 120 మంది క్రీడాకారులతో నిర్వహిస్తున్నారు. ఈ మ్యాచ్‌లు జూన్ 30వ తేదీ నుంచి జూలై 13వ తేదీ వరకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఈ ట్రోఫి ఆవిష్కరణ వేడుకలో బెజవాడ టైగర్స్ కెప్టెన్ రికీ భుయ, ఉత్తరాంధ్ర లయన్స్ కెప్టెన్ జి.గుల్ఫాన్ సాలెహ్, గోదావరి టైటాన్స్ కెప్టెన్ సి.ఆర్.జ్ఞానేశ్వర్, రాయలసీమ కింగ్స్, వైజాగ్ వారియర్స్ కెప్టెన్ కె. ఎస్ భరత్, కోస్టల్ రైడర్స్ కెప్టెన్ ఎస్.కె.రషీద్, మొత్తం ఆరు జట్ల కెప్టెన్లు పాల్గొని అధికారికంగా తమ జెర్సీలను సగర్వంగా ఆవిష్కరించారు. అనంతరం ఏసీఏ సెక్రటరీ గోపినాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో క్రికెట్‌లో అనేక వినూత్న మార్పులు తీసుకురావడంలో లీగ్(ఎ పిఎల్) కృషి గురించి వివరించారు. అన్ని మ్యాచ్‌లు స్టార్ స్పోర్ట్స్ తెలుగు, స్టార్ స్పోర్ట్స్ ఫస్ట్, ఫ్యాన్‌కోడ్‌లో ప్రసారం చేయబడతాయన్నారు.

## స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి స్వాగతం పలికిన ఎమ్మెల్యే వెలగపూడి

ఆరిలోవ, జూలై 29, ప్రభాతవార్త



ఆంధ్రరాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా ఎన్నికైన చింతకాయల అయ్యన్న పాత్రుడుకు పదవి బాధ్యతలు తీసుకున్న త్వరత తొలిసారి విశాఖపట్నం వచ్చిన శుభసందర్భంగా ఆయనను విమానాశ్రయం నుండి స్వాగతం పలుకుతూ విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు పుష్పగుచ్ఛాం అందజేసి అభినందనలు తెలిపారు. ఆయనతో పాటు చోడే వెంకట పట్టాబి, జీవీయంసీ ఫ్లోర్ లీడర్ పిల్ల శ్రీనివాస్, 10వ వార్డు ఇంచార్జ మద్దిల రాజశేఖర్ పాల్గొన్నారు.

## సర్పంచ్ 'చొరవ'..చక్కబడ్డ త్రోవ..!

### జెసిబితో రోడ్డుపై కొండచరియలు తొలగించిన సుర్లచంద్రరావు

కొయ్యూరు, జూన్29, ప్రభాతవార్త



'మనకెందుకులే అనుకుంటే ఏమీలేదు, ఏమీకాదు, కానీ బాధ్యతగా ఉంటే అంతా మనదే అవుతుందని' నిరూపించారు ఆ అంతాడ సర్పంచ్ సుర్ల చంద్రరావు. ఇటీవల కురిసిన భారీవర్షాలకు మండలంలోని అంతాడ పంచాయితీ గంపరాయి గ్రామందరిలో కొండచరియలు విరిగి రోడ్డుకు అడ్డంగాపడి కృష్ణదేవిపేట తదితర బహిరంగ ప్రదేశాలకు రాకపోకలకు సాగించడానికి ప్రజలకు అవాంతరం ఏర్పడింది. దీనితో విషయం తెలుసుకున్న అంతాడసర్పంచ్ సుర్లచంద్రరావు ఓ ప్రజాప్రతినిధిగా బాధ్యతగా వ్యవహరించి, ప్రత్యేక చొరవ తీసుకుని జెసిబిరప్పించి రోడ్డుపై ఉన్న కొండచరియలను తొలగింపచేసారు. దీనితో ప్రజల రాకపోకలకు మార్గం సుగమం అయింది. దీనితో సర్పంచ్ సుర్లచంద్రరావు బాధ్యతాయుత వైఖరిని పలువురు కొనియాడుతున్నారు.

## నల్లగొండలో 'రాంకీ-నాబార్డు' పశువైద్యశిబిరం

కొయ్యూరు, జూన్29, ప్రభాతవార్త



మండలంలోని నల్లగొండలో శనివారం నాబార్డు, రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పశువైద్యశిబిరం నిర్వహించారు. ఈ పశువైద్యశిబిరంలో కొయ్యూరు పశువైద్యాధికారి డా.రాజేష్, తమ సిబ్బందితో పాల్గొని పశువులకు తనిఖీలు నిర్వహించి చికిత్స చేసి, మందులు అందించారు. అలాగే కోళ్ళు, పెంపు శునకాలకు వ్యాక్సినేషన్ చేసారు. ఈ పశువైద్య శిబిరంలో 248 పశువులకు చికిత్స అందించారు. కార్యక్రమంలో రాంకీ ఫౌండేషన్, పశువైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువులు సకాలంలో పంపిణీ చేయాలి : తహశీల్దారు డి.వి.సత్యనారాయణ

రాజవొమ్మంగి, జూన్ 29, ప్రభాతవార్త



జిసిసి డిపోలు ద్వారా నిత్యావసర వస్తువులను సకాలంలో లబ్ధిదారులకు పంపిణీ చేయాలని రాజవొమ్మంగి మండల తహశీల్దారు డి.వి.సత్యనారాయణ సేల్స్ మెన్లు, డీలర్లకు సూచించారు. శనివారం మండల తహశీల్దారు కార్యాలయంలో విఆర్వోలు, సేల్స్‌మెన్లు, డీలర్లు, కాంట్రాక్ట్ సేల్స్‌మెన్లుతో సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఒకటో తేదీ నుండి 17 తేదీ లోపు రేషన్‌కార్డుదారులకు బియ్యం, పంచదార, కందిపప్పు, ఇతర వస్తువులను నిర్ణీత ధరలకు అందించాలన్నారు. డిపోల్లో ఉన్న నిల్వలు, స్టాక్ రిజిష్టరు, ఆన్‌లైన్ ప్రకారం ఉన్న నిల్వలు ఒకే విధంగా ఉండాలని తెలిపారు. రికార్డులు నిర్వహణలో నిర్లక్ష్యం వద్దని తహశీల్దారు అన్నారు. ఉన్నతస్థాయి అధికారులుతో బాటు మండల స్థాయి అధికారులు కూడా డిపోలను ఆకస్మిక తనిఖీలను చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దారు డి.వి.సత్యనారాయణ, డిప్యూటీ తహశీల్దారు అల్లి సత్యనారాయణ, శాంతకుమారి, విఆర్వోలు, సేల్స్‌మెన్లు, కాంట్రాక్ట్ సేల్స్‌మెన్లు, డీలర్లుపాల్గొన్నారు.

## 36సం.లు విద్యాబోధన చేసిన దొర సేవలు ప్రశంసనీయం : ఎంఇఓ.2 టి.సూరయ్యరెడ్డి

రాజవొమ్మంగి, జూన్ 29, ప్రభాతవార్త



గిరిజన విద్యాభివృద్ధికి 36 సం.విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులు చోడి పెంటన్నదొర సేవలు ప్రశంసనీయమని రాజవొమ్మంగి.2 మండల విద్యాధికారి తూము సూరయ్యరెడ్డి అన్నారు. రాజ వొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన చోడి పెంటన్న దొర, దంపతుల సన్మాన కార్యక్రమం శనివారం హెచ్.ఎం దినకర్ అద్యక్షతన నిర్వహించారు. పెంటన్నదొర దంపతులను యుటిఎఫ్ నేతలు మఠం ఉదయ్, దాసరి పైడిమల్లి, పొట్టబోయిన రమణ, ఎస్‌టియు నేత బొడారపు కృష్ణలు పూలమాలలను వేసి శాలువాలను కప్పి సన్మానించారు. సన్మాన గ్రహీత పెంటన్నదొర మాట్లాడుతూ ఇదే మండలం లాగరాయి గ్రామవాసిని అని అన్నారు. 1988 సం.లో ఉపాధ్యాయులుగా విధుల్లోకి చేరి టేకులవీధి, తాళ్ళపాలెం, జడ్డంగి, డి.మల్లవరం, అమ్మిరేకుల, నెల్లిమెట్లకాలనీ గ్రామాల్లో గల పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేసా నన్నారు, తన సొంత మండలంలో ఉద్యోగ విరమణ చేయడం సంతోషదాయకమని అన్నారు. రాజ వొమ్మంగి కాంప్లెక్సు పరిధిలో పాఠశాలల ఉపాధ్యాయులు, ఆశ్రమపాఠశాల ఉపాధ్యాయులు కూడా పెం టన్నదొర దంపతులను సత్కరించారు. యంఇఓ.2 టి.సూరయ్యరెడ్డి, ప్రధానో పాధ్యాయులు దినకర్, ఉపాధ్యాయులు మొల్ల కృష్ణ, వజ్రపు చిన్నబ్బాయి, మైలబోయిన రాంబాబు, వేదాశ్రవణి, సిఆర్పీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాళ్ళపాలెంలో 58 మందికి వైద్యసేవలు

రాజవొమ్మంగి, జూన్ 29, ప్రభాతవార్త



తాళ్ళపాలెం గ్రామంలో శనివారం జరిగిన ప్యామిలీ డాక్టరు కార్యక్రమం లో లాగరాయి పిహెచ్‌సి వైద్యాధికారి డా.నాగార్జున 58 మంది రోగులకు వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. వర్షాలు కురుస్తున్న రీత్యా జ్వరం, అనారోగ్య సమస్యలు పట్ల నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. లాగరాయి పిహెచ్‌సికి వచ్చి వైద్యసేవలను పొందాలన్నారు. ఈకార్యక్రమంలో డా.నాగార్జున, యం.యల్.హెచ్.పి.భాగ్యలక్ష్మి, 104 డిఇఓ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు. ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన పాడేరు తాజా మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు,జూన్29,ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎఎస్ దినేష్‌కుమార్‌ను పాడేరు తాజా మాజీ ఎమ్మెల్యే,అల్లూరి జిల్లా వైసిపి అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మర్యాధపూర్వకంగా శనివారం కలెక్టరేట్‌లో కలిసారు. ఈ సందర్భంగా పూల బొకెను అందజేసి కలెక్టర్‌కు భాగ్యలక్ష్మి శుభాకాంక్షలు తెలియ జేసారు. అల్లూరి జిల్లాలో నెలకొని ఉన్న సమస్యలపై విద్య,వైద్యం తదితర అంశాలపై కలెక్టర్‌తో మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చర్చించారు.

## రెండో విడత దోమలు మందు పిచికారీకి సిద్ధం : ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, జూన్ 29, ప్రభాతవార్త



వచ్చే నెల ఒకటో తేదీనుండి అగష్టు ఆరో తేదీవరకూ ఎంపిక చేసిన 20 గ్రామాల్లో దోమలు మందు రెండో విడత పిచికారీ ప్రారంభమవుతుందని రాజవొమ్మంగి మం డల అభివృద్ధి అధికారి యల్.యాదగిరేశ్వరరావు తెలి పారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసరు ప్రసాద్ ఇచ్చిన పిచి కారీ చేసేగ్రామాలు వివరాలను యంపిడిఓ వెల్లడించారు. జూలై ఒకటో తేదీన ఒకుర్తి, 2న పెదరెల్లంగిపాడు, దుర్గానగర్, 3న మారేడుబాక, 4న జి.శరభవరం, బోర్నగూడెం గ్రామాల్లో జరుగుతుందన్నారు. లాగరాయి పిహెచ్‌సి పరిధిలో 5,6 తేదీల్లో దోనెలపాలెం, 8న బోర్నగూడెం, 9న గడుఒకుర్తి, 10న చీడిపాలెం, 11,12 తేదీల్లో అనంతగిరి, 13న మొల్లిమొట్ల, 15న కింద్రకాలనీ, 16 తేదీ నుండి 20 వరకూ లాగరాయిలో పిచికారీ కొనసాగుతుందన్నారు. రాజవొమ్మంగి పిహెచ్‌సి పరిధిలో 22న దాకరాయి, 23 కొండపల్లి, 24న డి.మల్లవరం, 26న తంటికొండ, 27 తేదీ నుండి అగష్టు ఆరో తేదీ వరకూ రాజవొమ్మంగి.2లో పిచికారీ ముగుస్తుందన్నారు. దోమలు మందు పిచికారీ చేసే గ్రామాలకు ముందుగా సమాచారాన్ని తెలుపాలని మలేరియా అధికారులకు యంపిడిఓ సూచించారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్, యంటియస్ పల్లాల సోమరాజురెడ్డి పాల్గొన్నారు.

## చింతకాయల అయ్యన్న పాత్రుడు కు ఘన స్వాగతం పలికినా నర్సీపట్నం తెలుగు దేశం ప్రజలు....



**నర్సీపట్నం జూన్ 29:ప్రభాతవార్త.** చింతకాయల అయ్యన్న పాత్రుడు, ఆంధ్రప్రదేశ్ కు చెందిన రాజకీయ నాయకుడు. అతను 2024 జూన్ 21న ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాన విషయం తెలిసినదే.ఎన్నికయ్యాన తరువాత మొదటిసారి నర్సీపట్నం వచ్చారు ...నర్సీపట్నం ప్రజలు గణస్వాగతం పలికారు .డయాస్‌పై స్పీకర్ అయ్యన్న మాట్లాడుతూ...నా వృద్ధి అంతా నా నియోజకవర్గ ప్రజల భిక్ష ...చంద్రబాబు నా నోటికి ప్లాస్టర్ వేశారు.రాజ్యాంగబద్ధమైన కుర్చీలో కూర్చోబెట్టారు. చంద్రబాబు ఇచ్చింది పదవి కాదు. భాధ్యత,ఐదేళ్లు కష్టపడి రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దాం.ఏ పోలీసులైతే గోడ దూకి ఇబ్బంది పెట్టారో.వారే ఈ రోజు సెల్యూట్ చేస్తున్నారు, ఎంపీ రమేష్ సహకారంతో జిల్లాలో రెండు, మూడు పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అన్నారు. నాతో పాటు నా కుమారులు విజయ్, రాజేష్ లు, పార్టీ నాయకులు మీ సమస్యలు తీర్చేందుకు సిద్ధంగా ఉంటారని చెప్పారు. హెూం మంత్రి వంగలపూడి అనిత మాటలాడుతూ ..రెడ్ బుక్ నాకన్నా, అయ్యన్న వద్ద ఉంటేనే బావుండేది..అయ్యన్న స్పీకర్ అనేసరికి నాకు మొదట గుర్తించింది జగనే..గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లు అయ్యన్నకు ఏదో విధంగా ఇబ్బంది పెట్టాలని చూశారు...అయ్యన్నను భిక్ష అడిగితే గాని, వైసిపి కి ప్రతిపక్ష హెూదా రాని పరిస్థితి వచ్చింది.ఇదే దేవుడు రాసిన స్క్రిప్టు. అని తేలిపారు.

## కూటమి ఎమ్మెల్యేలకు విశాఖజిల్లా నాయిబ్రాహ్మణ సేవాసంఘం అభినందనలు

జగదాంబ, జూన్ 29, ప్రభాతవార్త



ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు వెలగపూడిరామకృష్ణబాబు, విష్ణుకుమార్‌రాజు, వంశీకృష్ణశ్రీనివాస్ యాదవ్‌లకు విశాఖ జిల్లా నాయిబ్రాహ్మణ సేవా సంఘం అభినందనలు తెలిపింది.ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా నాయిబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు, విశాఖ జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు నరవపైడిరాజు పెద్దలతో కుల సంఘం ద్వారా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరవపైడిరాజు మాట్లాడుతూ ఈస్ట్ ఎమ్మెల్యేగా వెలగపూడిరామకృష్ణబాబు నాల్గోసారి గెలిచి ప్రజల మనసులను గెల్చుకున్నారని, నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుకి ప్రత్యేక ధన్య వాదాలు,సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్‌యాదవ్ ఒక బిసి నాయ కుడిగా ఎమ్మెల్యేగా గెలిచినందుకు కూటమి అభ్యర్థులందరికి సంఘం తరుపున అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘంనాయకులుఆరిపాకపెంటారావు,దేవగుప్త రమేష్ చల్లపల్లిశ్రీను, నల్లబిల్లి సత్యనారాయణ,తోటపల్లి నారాయణరావు, పొట్నూరు శంకర్ గోవాడ సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ స్పీకర్‌ను కలసిన వెలమ నాయకులు

విశాఖపట్నం,జూన్29 ప్రభాతవార్త



శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించి నగరానికి మొదటి సారిగా వస్తూన్నా సందర్భంగా వెలమకుల నాయకులు ఆయనను మర్యాద పూర్వ కంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆల్ వెలమ సమన్వయకర్త అల్లు శంకరరావు మాట్లా డుతూ వెలమకులంలో మంచి నాయకులు ఉన్నా రని అటుంటి నాయకులను గుర్తించి ప్రధానమైన పదవులు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయ డుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వెలమ కులంలో మరెంతమంది మంచి పదవులు అలం కరించాలని ఆయన ఆకాంక్షించారు. ఆల్‌వెలమ మెంబర్స్ దానిమీరెడ్డి రాజేష్, కిందిరాపు సూర్యనారాయణ, గునుపూడి సత్యకళ్యాణ్, చల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును సత్కరించిన డా.ఈతలపాక సుజాత

జగదాంబ, జూన్ 29, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన ఎన్నికల్లో రాష్ట్రస్థాయిలో అత్యధిక మెజార్టీతో గెలుపొంది రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుచే టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించబడి పదవీ ప్రమాణస్వీకారం చేసినపల్లాశ్రీనివాసరావును మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత సైకిల్ మెమెంటో ఇచ్చి శాలువతో ఘనంగా సత్కరించారు.

## ప్రతి మహిళ పౌష్టికాహారం భుజించాలి

జగదాంబ, జూన్ 29, ప్రభాతవార్త



రక్తహీనత వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమౌతాయని, దాన్ని నివారించాలంటే ప్రతి మహిళ తప్పని సరిగా పౌష్టికాహారాన్ని భుజించి ఆరోగ్య వంతంగా ఉండాలని ప్రముఖ కెజిహెచ్ వైద్యనిపుణురాలు డాక్టర్ డి.లక్ష్మీతులసి పేర్కొన్నారు. ఎంవిపి కాలనీ గాదిరాజు ప్యాలెస్ ఎదురుగా గల ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాలలో భారత్ వికాష్‌పరిషత్ విశాఖపట్నం శాఖ భారత్ వికాష్‌పరిషత్ ఝాన్సీ లక్ష్మీబాయి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ముఖ్యంగా గర్భిణీలు ఈ విషయంలో క్రమం తప్పకుండా బిడ్డ పుట్టేవరకు పౌష్టికాహారం విషయంలో చాలా జాగ్రత్తవహిం చాలన్నారు. అనంతరం ఎనిమియా ముక్తు భారత్ కార్యక్రమాన్ని నిర్వహించి బివిపి సంస్థ తరుపున పౌష్టికాహారాన్ని విటమిన్ టాబ్లెట్లను, పాఠశాల లో ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు పుస్తకాలను పెన్సిల్ సెట్లు, చాక్లెట్లు,బిస్కెట్లు అందచేసారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని కెవి సత్యవేణి, బివిపి ప్రతినిధులు సిహెచ్‌వి సత్యనారాయణ, పి.షర్మిల, ఎంవిరాజశేఖర్,కె.రామకుమార్,పి.వెంకటేశ్వరరావు, పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎనీమియా ముక్తి భారత్ కార్యక్రమాన్ని పరిశీలించిన కేంద్ర బృందం

ఆనందపరం, జూన్ 29, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న ఎనీమియా ముక్తి భారత్ కార్యక్రమం ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాల్లో ఎలా అమలు జరుగుతుందో అని తెలుసుకోవ దానికి కేంద్ర బృందం అనందపురం మండలంలో పర్యటించింది. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎకనా మిక్ ఆఫ్ ఎకనామిక్ గ్రోత్ కేంద్ర కార్యాలయం అధికారి ఎస్ పూజిత ఎనీమియా ముక్తి భారత్ జిల్లా ప్రోగ్రాం అధికారి సమత,డాక్టర్ హీనా దీక్షిత్ బృందం పర్యటించింది ముందుగా బోయపాలెం ఉన్నత పాఠశాలను సందర్శించి రకీహీనత ను నివారించే ఐరన్ మాత్రలు ప్రతి శుక్రవారం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రక్తపరీక్షలను నమోదు చేసే రికార్డులను పరిశీలించారు. అనంతరం గంభీరం ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించి గర్భిణులు బాలింతలు కౌమార బాలికలకు రక్తహీనత రాకుండా తీసుకుంటున్న చర్యలపై వైద్య సిబ్బందిని అడిగి రికార్డులను పరిశీలించారు అక్కడే ఉన్నబలింతకు వైద్య సిబ్బంది ఇచ్చిన మందులను పరిశీలించారు. ఈకార్యరకమంలో ఆనందపురం ప్రాదమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం గంగునాయుడు,జిల్లా పబ్లిక్ హెల్త్ నర్స్ అధికారి మనోరమ సామాజిక ఆరోగ్య అధికారి సాంబమూర్తి ఐసీడీఎస్ పిఒ శ్రీదేవి, సైపర్వైజర్ రత్నం కృష్ణమోహన్ పార్వతమ్మ పాల్గొన్నారు.

## ఫోక్స్ చట్టంపై విద్యార్థులకు అవగాహన

విశాఖపట్నం, జూన్ 29, ప్రభాతవార్త



నేషనల్ హ్యూమన్ రైట్స్, ఆశారాజ్ షైనింగ్ సొసైటీ ఆధ్వర్యంలో మురళీనగర్లో గల బాలభాను విద్యాలయంలో ఎనిమిది, తొమ్మిది పది చదువుతున్న సుమారు వంద మంద విద్యార్థులకు ఫోక్సో చట్టం, బాలల హక్కులపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. హ్యూమన్ రైట్స్ నేషనల్ ప్రెసిడెంట్ డా.బొడ్డపాటి దాసు, ఆశారాజ్ షైనింగ్ సొసైటీ ఫౌండర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ విశాఖ జిల్లా అద్యక్షులు డా.పులగపూరి ఆశాలతలు పిల్ల లకు బాలల చట్టాలపై అవగాహనకల్పించారు. గుడ్ టచ్, బాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. సంస్థ ఉపాధ్యక్షులు అనిల్‌బాబు నెట్టి కూడా పిల్లలకు చదవులతో పాటు చట్టాలపై అవగాహన అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్, టీచర్స్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు డా.దాసు ప్రిన్సిపాల్ ని శాలువాతో సంస్ధ ఫౌండర్ ఆషాలత సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ డా.పులగపూరి రాజు సభ్యులు గుమ్మడి వరప్రసాదం, కిరణ్‌దాస్, బాలకృష్ణ శాంతిప్రియ పాల్గొన్నారు.

## రాజీనామా చేసినా వదలం

విశాఖపట్నం,జూన్29, ప్రభాతవార్త :

దేవాలయం లాంటి ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని రాజకీయ కేంద్రంగా మార్చి భ్రష్టుపట్టించారని మాజీ వైస్ ఛాన్సలర్ పివిజిడి ప్రసాదరెడ్డి పై కూటమి ప్రజాప్రతినిధులు ధ్వజమెత్తారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు ,వంశీకృష్ణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్‌లు శనివారం ఆంధ్రావిశ్వవిద్యాలయాన్ని సందర్శించిన అనంతరం సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. విచారణ చేసి శిక్షించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. రాజీనామాచేసినంత మాత్రాన ప్రసాదరెడ్డితో పాటు ఆయన అరాచకాల్లో భాగస్వామ్యులైన వాళ్లని ఎవరినీ వదిలిపెట్టే సమస్యే లేదని వెల్లడంచారు. పవిత్రమైన ఆచార్య వృత్తిలో ఉంటూ వైసీపీ కార్యకర్తగా జగన్‌మోహన్‌రెడ్డి చెప్పింది చెప్పినట్లు అమలు చేసి విశ్వవిద్యాలయాన్ని వైసీపీ కార్యాలయంగా మార్చేశారని విమార్శించారు. రూ100 కోట్ల నిధులను దుర్వినియోగం చేశారని అర్హత లేకపోయినా నచ్చిన వాళ్లకి వందల సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చి పునరావాస కేంద్రంగా మార్చారని మండిపడ్డారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రీవేల్యుయేషన్ విధానం ప్రవేశపెట్టి వైసీపీ పార్టీ వ్యక్తులకు పీజీ పట్టాలు ఇచ్చారని తెలియజేశారు. ఏయూ నుంచే వైసీపీ జెండాలు, నగదు పంపిణీ జరిగిందన్నారు. సిబ్బందిని ,విద్యార్థులను ప్రసాదరెడ్డి వేధించారని భద్రత పేరుతో ఎవరూ రాకుండా కట్టడి చేశారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యాశాఖ మంత్రి లోకేష్ నేతృత్వంలో ఏయూలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచి పూర్వ వైభవం తీసుకువస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఎయూలో కోలాహల వాతావరణం నెలకొంది. మాజీ వీసీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి

విశాఖక్రైమ్, జూన్ 29, ప్రభాతవార్త

ఉద్యోగ జీవితంలో పదవి విరమణ తప్పనిసరి అని, విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీవిరమణ పొందిన 17మంది పోలీస్ అధికారులను సిబ్బందిని పోలీస్ కమిషనర్ రవశంకర్ అయ్యన్నార్ శనివారం తమ కార్యాలయంనకు ఆహ్వానించి వారి కుటుంమబసభ్యులు శాలువాతో సత్కరించి పదవీవిరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా సీపీ రవిశంకర్ మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉదోయగి జీవితంలో పదవీవిరమణ తప్పదన్నారు. పోలీస్ శాఖలో 40ఏళ్ళకు పైగా సుదీర్ఘ సర్వీస్ చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. కుటుంబ సభ్యులు పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో సత్కరించి వీడ్కోలు తెలిపారు. పదవీ విరమణ పొందిన వారిలో ఎస్బి ఎడిసిపిఎస్ వెంకటరావు ఎస్ఐలు డి కాళిదాస్ జి మోహన్‌రావు, ఆర్ ఎస్ ఐ ఎన్ బాలరామారావు, ఏఎస్ఐలు జి.రాజేశ్వరరావు ఎం సత్యారావు వి నాగాపాపారావు కె సుబ్బారావు బిప్రకాష్‌రావు శర్మ, ఎం కమలాకర్ రావు, ఏఆర్ ఎస్ఐలు పి.కనకరాజు, బి వెంకటేశ్వర రావు, హెచ్ సి ఎస్ బ్రామాజీ,రావు ఉమెన్ హెచ్‌సిపి గంగమ్మ, ఏఆర్‌హెచ్‌సిలు ఎం బలరామ్, పిఎస్ సూర్యనారాయణ ఉన్నారు.


ఇండియన్ బ్యాంక్ | ఎవిఎన్ కాలేజ్ శాఖ
ఎవిఎన్ కాలేజ్ రోడ్డు, వన్ టౌన్ ఏరియా, విశాఖపట్నం - 530001

**స్వాధీనత ప్రకటన**

రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ వెంకట్ బైరా మరియు శ్రీమతి లీలా పద్మజ బైరా, ఇరువురి నివాసం:** డోర్ నెం.44-40-7/బి/3, ఫ్లాట్ నెం.17, ఎస్.నెం.49/1ఎ, నందగిరి నగర్, అక్కయ్యపాలెం, జీవిఎమ్‌సి, విశాఖపట్నం - 530016 వారు మా యొక్క **విశాఖపట్నం ఎ.వి.ఎన్. కాలేజ్ బ్రాంచ్‌నకు** చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.26.06.2024** నాటికి **రూ.48,63,942/-** (అక్షరాల నలభై ఎనిమిది లక్షల అరవై మూడు వేల తొమ్మిది వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొ॥నవి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.02-03-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.27-06-2024న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.26.06.2024** నాటికి **రూ.48,63,942/-** (అక్షరాల నలభై ఎనిమిది లక్షల అరవై మూడు వేల తొమ్మిది వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొ॥నవి **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

**తనఖా ఆస్తులు :** విశాఖపట్నం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, ద్వారకా నగర్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, జివిఎమ్‌సి ఏరియా పరిధిలో, అక్కయ్యపాలెం, నందగిరి నగర్ వద్ద సర్వే నెం.49/1ఎ లోని ప్లాట్ నెం.17 లోని డి.నెం.44-40-7/బి/3లోని 78.22 చ॥గ॥లు లేదా 64.972 చ॥మీ॥ల విస్తీర్ణంలో ఆర్‌సిసి క్రింది అంతస్తు నందు 620 చ॥అ॥లు, మొదటి అంతస్తు నందు 620 చ॥అ॥లు, రెండవ అంతస్తు నందు 620 చ॥అ॥లు మరియు మూడవ అంతస్తు నందు 500 చ॥అ॥లతో గల ఇంటి యావత్తు ఆస్తి. **హద్దులు : ఉత్తరం :** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** శ్రీ సుగ్గు మోహన్ రావు గారి ఇల్లు, **తూర్పు :** ఈ ఆస్తికి మరియు పొలమారశెట్టి విజయనందు గారి ఆస్తికి మధ్య గల ఉమ్మడి గోడ, **పడమర :** 30 అ॥ల వెడల్పు రోడ్డు.

తేది : 27-06-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం ఇండియన్ బ్యాంక్

## అలరించిన శీతల్ ఈవెంట్ అలనాటి మధురగీతాలు

జగదాంబ, జూన్ 29, ప్రభాతవార్త




శీతల్ స్వర ఈవెంట్స్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ద్వారకానగర్ పౌర గ్రంధాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆకట్టుకుంది. సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్‌మూర్తి, వెంకటేస్ మాస్టర్, సంస్థ వ్యవస్థాపకులు శ్రీనివాసరావు, లక్ష్మీస్వరూప, కొణతాలరాజు, చెన్నా తిరుమలరావు తదితరులు జ్యోతిప్రజ్వలనలో పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలనాటి మధుర గీతాలను నగరానికి చెందిన గాయనీ, గాయకులు మదురంగా ఆలపించి అలరించారు. అనంతరం కళాకారులను మెమెంటోలతో సత్కరించారు.




## పల్లా శ్రీనివాసరావుకు పాడేరు టీడీపీ నాయకుల అభినందనలు

పాడేరు, జూన్29, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాల యంలో మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, కిల్లు వెంకట రమేష్ నాయుడు, జిల్లాపరిషత్ మాజీచైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ, బిసిసెల్ నాయకులు కొణతాల ప్రశాంత్ మర్యాధపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పూల బొకెలను అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం కావా లని ఆకాంక్షిస్తూ టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావుకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పాడేరు నియోజక వర్గంలో నెల కొని ఉన్న సమస్యలను పల్లా దృష్టికి తీసుకువెళ్లారు.

## పాడేరు మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను తనిఖీ చేసిన అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్

### నిర్మాణ పనులపై కలెక్టర్ సంతృప్తి -నిర్ధిష్టమైన గడువులోగా పూర్తి చేయాలి

పాడేరు, జూన్29, ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పాడేరులో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం జరుగుతున్న పాడేరు వైద్యకళాశాల నిర్మాణపనులను జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ శనివారం పరిశీలించారు. 35 ఎకరాల విస్తీర్ణంలో ఐదు వందల కోట్ల రూపాయల వ్యవయంతో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఇందులో భాగంగా వైద్య విద్యార్ధుల తరగతి గదులను, ల్యాబ్‌రేటరీలు, బాలురు, బాలికల వసతి గృహాలను, బోధనా తరగతులు గదులను, నర్సింగ్ కళాశాల భవనాలను కలెక్టర్ తనిఖీ చేసారు. మెడికల్ కాలేజీ నిర్మాణపనులపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసారు. భవన నిర్మాణాలకు పూర్తి స్థాయిలో సహయ సహకారాలు అందిస్తామని ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించాలని ఆయన సూచించారు. పనులు నిర్ధిష్టమైన గడువులోగా పూర్తి చేయాలని పటిష్టమైన నాణ్యతతో నిర్మాణాలు జరగాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. ముందుగా వైద్య కళాశాల నిర్మాణం మ్యాప్‌ను కలెక్టర్ పరిశీలించారు. వైద్య కళాశాల ప్రిన్స్‌పాల్ హైమావతి, ఎపిఎస్ఎంఐడిసి ఈఈ అచ్చెంనాయుడు, తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి, ఎంపిడిఓ సాయి నవీన్, ఎఇ సురేష్ పాల్గొన్నారు.

## కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టెక్ మహీంద్రా జాబ్ డ్రైవ్‌కు విశేష స్పందన

విశాఖపట్నం, జూన్ 29, ప్రభాతవార్త




విశాఖపట్నంలోని డా. విఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండో రోజు టెక్ మహీంద్రా జాబ్ డ్రైవ్‌కు అత్యుద్భుత స్పందన లభించడం తొలిరోజు పోలింగకు అద్దం పడుతోంది ఉత్తరాంధ్రలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నుంచి సుమారు 1,100 మంది చివరి సంవత్సరం ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలేజీయేట్ ఎడ్యుకేషన్ గౌరవ కమిషనర్ డా. పోలా భాస్కర్, హాజరు కావడం ఈ కార్యక్రమానికి హైలెట్ డా. భాస్కర్ విద్యార్థులను ఉద్దేశించి డిగ్రీ స్థాయిలో నైపుణ్య అధారిత విద్య యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెపా ్రరు. 2024-25 విద్యా సంవత్సరంలో ప్రారంభంకానున్న 4సెమిష్టర్ కోసం కొత్తగా ప్రవేశపెట్టిన ఆంగ్ల పాఠ్యాంశాలు కమ్యూ ్యనికేషన్ స్కిల్స్ లో గ్రాడ్యుయేట్ ల నైపుణ్యాన్ని గణనీయంగా పెంపొ్ందిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నుంచి గ్రాడ్యుయేట్ లను రిక్రూట్ చేయడానికి ఉద్దేశించిన జాబ్ డ్రైవ్‌లను నిర్వహించడానికి అన్ని నోడల్ రిసోర్స్ సెంటర్ లను ప్రారంభించనున్నటుల భాస్కర్ ప్రకటించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నుంచి వచ్చిన ప్రిన్సిపాల్సు, జెకెసి కోఆర్డినేటర్ డా. జి శ్రీనివాసరావు అధ్యాపకులు డా. పి ఉమామహేశ్వరరావు డా. సిబిఎస్ రవీంద్రనాధ్ డా. ప్రసాద్ బాబు డాక్టర్ అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా పోలీసు విభాగంలో పదవీ విరమణలు

### -అదనపు ఎస్పీ (క్రైమ్స్) మొత్తం 9మంది పోలీసు అధికారులు

అనకాపల్లి, జూన్ 29, ప్రభాతవార్త

జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎస్పీ కె వి మురళీకృష్ణ పదవీ విరమణ పొందిన అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి సత్యనారాయణరావు డిటిసి డీఎస్పీ డిరామవర్మ, మాకవరంపాలెం ఎస్సై విసిహెచ్ నాయుడు, వి మాడుగలు ఎస్సై ఎస్ నాగరాజుఆర్ఎస్ఐ సిహెచ్ వెంకటరావు, నాతవరం డి బంగారురాజు కె కోటపాడు ఆర్ రాముడు, ఆర్ ్మ రిజర్వ్ ఏఆర్ఎస్ఐ ఎల్ శంకరరావు లకు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో అంకితభావంతో మంచిసేవలు అందించారని సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వర్తించారన్నారు. పై అధికారులు పోలీస్ శాఖలో సుమారు 35సం..లు పైగా ఉమ్మడి జిల్లా ఇతర జిల్లాలో వివిధ హోదాల్లో పనిచేసి విశేష సేవలు అందించి అదనపు ఎస్పీగా డీఎస్పీ ్సగా ఎస్సైలు ,ఏఎస్సైగా పదవీవిరమణ పొందడం అభినందనీయమన్నారు. సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ సేవలు అందించుటకు సహాయ సహకారాలు అందించిన వారి కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతూ ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ ఆనందంగా గడపాలని కాంక్షించారు. ఈకార ్యక్రమంలో డీఎస్పీ ్స పి నాగేశ్వరరావు ఇనె ్స్పక్టర్ లక్ష్మణమూర్తి చంద్రశేఖర్ అప్పలనాయుడు, మన్మధరావు ఇతర అధికారులు సిబ్బంది పదవీ విరమణ పొంది పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.=

## రూ.1.27లక్షలకు వేములవలస మార్కెట్ వేలం పాట ఖరారు

ఆనందపురం, జూన్ 29, ప్రభాతవార్త



మండలంలోని వేములవలస రోజువారి పువ్వులు కూరగాయాలు మార్కెట్లో ఆశీలు వసూలు కోసం శనివారం నిర్వహించిన వేలంపాట రూ. 1.27లక్షలకు ఖరారయింది జిల్లా పంచాయితీ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సర్పం చ్ లంక కొండమ్మ అధ్యక్షతన వేలంపాట నిర్వహించారు. ముందుగా బహిరంగ వేలం పాట నిర్వహించగా నలుగురు పాల్గొన్నారు. అందులో వెన్ని శంకర్ అనే వ్యక్తి రూ. 1.07లక్షలకు హెచ్చు పాట పాడారు అనంతరం నలుగురు వ్యక్తులు వేసిన సీల్డ్ టెండర్లను తెరిచారు. అందులో కూడా వెన్నిశంకర్ అనే వ్యక్తి రూ. 1.27లక్షలకు హెచ్చు టెండరు వేశాడు. దీంతో అతనికే పాటను అధికారులు ఖరారు చేశారు. గత ఏడాది రూ. 1.50లక్షలకు పాట ఖరారు కాగా ఈ ఏడాది రూ. 24లక్షలు తక్కువగా పాట ఖరారు అయింది మొదట వాయిదాగా పాటదారుడు రూ.44లక్షల చెక్కులను బయానాగా పంచాయితీ పాలకవర్గానికి అందజేశాడు పాటదారుడు తొమ్మిది నెలలు పాటు అనగా వచ్చే ఏడాది మార్చి 31వరకు మాత్రమే రోజువారిమార్కెట్లో వ్యాపారుల వద్ద ఆశీలు వసూలు చేసుకోవలసి ఉంటుంది. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ కార్యదర్శి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

## 7న లతారాజా ఫౌండేషన్ స్కాలర్‌షిప్ పరీక్ష

విశాఖపట్నం, జూన్ 29, ప్రభాతవార్త



విద్యా వైద్య సామాజిక రంగాల్లో దేశ వ్యాప్తంగా విశిష్ట సేవలం దిస్తున్న హైదరాబాదుకు చెందిన లతారాజా ఫౌండేషన్ ప్రతిభావం తులైన విద్యార్థులను ఎంపిక చేసి స్కాలర్షిప్స్ అందించేందుకు జూలై ఏడవతేదీన పరీక్షను నిర్వహిస్తున్నారని ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె కె రాజా తెలియజేశారు. ఈమేరకు శనివారం విశాఖలోని విజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కెకె రాజా మాట్లా డుతూ విశాఖలోని ఎండాడ వద్ద గల ఎయిమ్స్ కాలేజ్లో పిజిడి ఎం ఫైనాన్సియల్ మేనేజె ్మంట్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ మార్కెటింగ్ ఆపరేషన్స్ రిటైల్ ఫారిన్ ట్రేడ్ మేనేజె ్మంట్ లో 5మంది విద్యార్థులకు వంద శాతం ఆర్థిక సహాయం యాక్ట్స్ కాలేజ్ డిగ్రీలో బిబిఏ బికామ్ బిఎస్సీ కంప్యూటర్స్ మాధ్యమెటిక్స్ 7కోర్సుల నుంచిఇద్దరు చొప్పున 14మంది విద్యార్థులకు వంద ఆర్థిక సహాయాన్ని అందించడానికి ఈస్కాలర్షిప్ పరీక్షను నిర్వహిస్తున్నామని లతా రాజా తెలిపారు. పీజీ డిఒలమో కోర్సులో ఐదుగురు విద్యార్థులకు స్పాన్సర్ చేస్తాము. ట్రస్టీ డా.సిద్ధోజీరావు మాట్లాడుతూ హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కె కె రాజా సతీమణి లత జ్ఞాపకార్థం ఈ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని దేశవ్యాప్తంగా విదా వైద్య సామాజిక రంగాలకు అంకితమై నిస్వార్థ సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులకు ప్రతి ఏడాది జాతీయ సేవా ధార్మిక పురస్కారాలను అందిస్తూ సత్కరించుటం ప్రధాన కార ్యక్రమంలో సంస్థ పనిచేస్తూ వస్తుందని తెలిపారు. విశాఖలోని ఎండాడలో డా.బి ఆర్ అంబేద్కర్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో నడుస్తున్న ఎయిమ్స్ యాక్ట్స్ విద్యాసంస్థల్లో విద్యా భ్యాసం కోసం ముందుకొచ్చేవారికి తొలుత స్కాలర్షిప్లను అందించేందుకు ఈపరీక్ష నిర్వహిస్తున్నాము. అనంతరం అంతర్జాతీయ నృత్య పోటీలలో అవార్డులు అందుకున్న స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్‌కి చెందిన ఆర్ హెచ్ టీనా డి లక్ష్మీ స్నేహిత, జీ డింపుల్ మానియ సంఘవిలను రాజా ఘనంగా సత్కరించారు.

## రాత్రివేళ ఆరోగ్యకరమైన ఆహారానికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలి : డా.రోహిణి పాటిల్

విశాఖపట్నం, జూన్ 29, ప్రభాతవార్త

రాత్రిపూట తీసుకునే ఆహారంలో పోషకాలు కలిగిన వాటికి, ఆరోగ్యకరమైన ఆహారానికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలని ప్రముఖ వైద్యులు పోషకాహారం నిపుణులు డా. రోహిణి పాటిల్ తెలిపారు. ఆహారం ఆరోగ్యం అనే అంశంపై శనివారం ఓ హోటల్ జరిగిన ఆవగహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాత్రి వేళ కాటేజీ చీజ్ బాదం గ్రీక్ యోగర్ట్ కివి పండ్లు, చెర్రీ టమాటాలు హార్డ్ బయాల్డ్ గుడ్లు ను ఆహారంగా తీసికోవడం మంచిదన్నారు. గ్రీక్ యోగర్ట్‌లో ప్రొటీన్ లు సమృద్ధిగా ఉంటాయి దీనిలో ఉండే ఆమైనో యాసిడ్ ట్రిప్టోఫాన్ మంచి నిద్రను ప్రోత్సహిస్తుంద న్నారు. చెర్రీ టొమాటోలు కేలరీలు తక్కువ అధిక ఫైబర్ కలిగి ఉంటాయనివీటిలో లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ కూడా ఉంటుంది. కేలరీలు తక్కువుగా ఉండే మరొక ప్రోటీన్ ప్యాక్డ్ ఎంపిక ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుందన్నారు. కివిపండులో విటమిన్లు, ఖనిజాలు ఫైబర్‌తో కూడిన తక్కువ కేలరీలు వుంటాయిని కివిని రాత్రి పూట నిద్రవేళకు ముందు తీసుకోవడం వల్ల రాత్రిపూట నిద్రవేళకు ముందు తీసుకోవడం వల్ల రాత్రిపూట ప్రశాంతమైన రీతిలో నిద్ర పోవచ్చునన్నారు.







































విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త








ఉండవల్లిలో ఐటి మంత్రి నారా లోకేష్‌ను శనివారం మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లోకేష్ దంపతుల భారీ చిత్రపటాన్ని బహూకరించారు. టిడిపి సీనియర్ నేత మళ్ల శివన్నారాయణ, పారిపల్లి శ్రీనివాసరావు,అప్పారావు పాల్గొన్నారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

## నర్సీపట్నంలో అయ్యన్నకు ఘన స్వాగతం



5లో

# స్పీకర్ పదవికి వన్నె తెస్తా..

- అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు
- విమానాశ్రయంలో ఘన స్వాగతం



9లో



## రాజీనామా చేసినా వదలం

- మాజీ విసి ప్రసాద్‌రెడ్డికి శిక్ష తప్పదు - కూటమి నేతల హెచ్చరిక



5లో



అనకాపల్లి ఎంపి సిఎం రమేష్‌ను శనివారం కశింకోట మండల టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు , మాజీ వైస్ ఎంపిపి ఉగ్గిన రమణమూర్తి, నైనం శెట్టి రమణారావు, జర్రిపోతుల నూకినాయుడు, ఉల్లింగుల రమేష్, తదితరులు ఉన్నారు.
- కశింకోట, ప్రభాతవార్త

## నూకాంబికను దర్శించుకున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు



8లో

- పూర్ణకుంభంతో స్వాగతం పలికిన వేదపండితులు, ఎమ్మెల్యే కొణతాల, ఎంపి సిఎం రమేష్, దాడి, తదితరులు



నర్సీపట్నంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడిని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
- ఎలమంచిలి, ప్రభాతవార్త

## సమస్యలు పరిష్కరించాలి


- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే సత్యనారాయణ మూర్తి



9లో

## పల్లాను కలిసిన పాడేరు టిడిపి నేతలు


- శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛాలు అందజేత



6లో

## ఏపిఎల్ సీజన్ -3 ట్రోఫీ ఆవిష్కరణ

- నేటి నుంచి విశాఖలో మ్యాచ్‌లు ప్రారంభం - అందరికీ ఉచిత ప్రవేశం



9లో

## శేషజీవితం హాయిగా గడపండి

- జివిఎంసి అదనపు కమిషనర్ డా.వై.శ్రీనివాసరావు - జివిఎంసిలో 78 మంది ఉద్యోగుల పదవీ విరమణ



9లో

## జ్యూట్ మిల్లు కార్మిక నేతలతో గంటా సమీక్ష

- సమస్యలు పరిష్కరించేందుకు కార్యచరణ రూపొందిస్తామని హామీ



9లో

## గిరిజనులకు మెరుగైన వైద్యసేవలు

- అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



8లో

## ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి

విశాఖ నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్



5లో

## ఎనీమియా ముక్త భారత్ కార్యక్రమాన్ని పరిశీలించిన కేంద్ర బృందం



5లో



# అద్భుత రూపం..

(నక్కపల్లి ప్రభాత వార్త) ప్రతిష్టాత్మంగా కొనసాగుతున్న టి20 క్రికెట్ మ్యాచ్ కు ఫైనల్ స్థాయికి వచ్చేసరికి భారత్ కు చోటు దక్కడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఆ సూక్ష్మ కళాకారుడు చెక్కతో టి20 వరల్డ్ కప్ ను తయారు చేశాడు. మండలంలోని చిన్న దొడ్డిగల్లు కు చెందిన దార్ల రవి అనే సూక్ష్మ కళాకారుడు మూడు గంటలు సమయం వెచ్చించి ఈ అద్భుత రూపాన్ని తయారు చేశాడు. దాని క్రిందిన ఇండియా పేరును ఇస్తూ చూపించాడు. ఈ రూపాన్ని చూసిన అభిమానులు రవిని అభినందించారు.

## బాధ్యతగా పింఛన్లు పంపిణీ నిర్వహించాలి: ఎండిఓ



( నక్కపల్లి: ప్రభాతవార్త) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్టీఆర్ పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించే విషయంలో ప్రతి ఒక్క ప్రాంతంలో ఉన్న బాధ్యులు నిర్వహించాలని ఎండిఓ వి. శ్రీనివాసరావు ఆదేశించారు. శు క్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతి సచివాలయంలో ప్రణాళిక ప్రకారం సిద్ధపడాలని ఎక్కడ ఎటువంటి ఒడిదుడుకులు రాకూడదని నూటికి నూరు శాతం పింఛన్లు సకాలంలో పంపిణీ కావాలని ఆదేశించారు. ఏవో దెందుకూరి సీతారామరాజు, నక్కపల్లి ఎస్సై సన్నీ బాబు, కార్యదర్శి పివిపి రాజశేఖర్ ,మజ్జి శ్రీనివాసరావు, నర్సింగరావు తదితరులు ఉన్నారు.

## డీలర్ల సంఘం రాష్ట్ర నేత మాధవరావును సత్కరించిన రేషన్ డీలరు




( నక్కపల్లి ప్రభాతవార్త) నక్కపల్లి: రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దివిలీల మాధవరావును మండలానికి చెందిన రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం సందర్భంగా ఘనంగా సత్కరించారు. మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో నక్కపల్లి రేషన్ డీలర్స్ ఈ కార్యక్రమంలో నల్లల ఈశ్వరరావు, కోప్పిశెట్టి హరి, పిక్కి గంగరాజు, కొత్త సందీఫ్,రమణ, నున్న సుబ్రహ్మణ్యం గుప్తా, విష్ణు, కొండలరావు, తాతరావు, నున్న మణిదీప్ మెరుగు అప్పయ్యమ్మ ,కుందేటి దేవుడు, వెంకటలక్ష్మి దితరులు ఉన్నారు.

## 30న విద్యుత్ శాఖ కౌంటర్లు పని చేస్తాయి

నక్కపల్లి, ప్రభాత వార్త, జూన్ 28 : విశాఖపట్నం ఆపరేషన్ సర్కిల్ పరిధిలో వున్న అన్ని కలెక్షన్ కౌంటర్లు తేది 30.06.2024 అనగా ఆదివారం నాడు పని చేస్తాయి అని ఏపీఈపీడీసీయల్ ఆపరేషన్ సర్కిల్ పర్యవేక్షణ ఇంజనీర్ ఎల్. మహేంద్ర నాథ్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ తమ విద్యుత్ బిల్లులను ఆదివారం విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో, ఉప విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో, రాజీవ్ ఇ.పి.డి.సి.యల్ కౌంటర్లలో నగరంలో ఉన్న అన్ని ఈ–సేవ, మీసేవ కౌంటర్లలోనూ చెల్లించుకోవచ్చున్నారు. భీం యాప్, పే.టి.యం,గూగుల్ పే, ఫోన్ పే మొదలైన ఆన్ లైన్ విధానాల ద్వారా వినియోగదారులు ఇంటి వద్దనుండే చెల్లించవచ్చని అన్నారు.

## స్పీకర్ అయ్యన్నపాత్రున్ని సత్కరించిన తోట నగేష్...



(నక్కపల్లి: ప్రభాతవార్త) రాష్ట్ర శాసనసభ స్పీకర్ మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రులను మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ,జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ శనివారం మర్యాదపూర్వకంగా విజయవాడలోని తన క్యాంప్ కార్యాలయం వద్ద కలసి ఘనంగా సత్కరించారు. 2024 శాసనసభ చరిత్రలో ఒక మణిరత్నం లాగా నిలిచిపోతారని ఆశ ఉందని అన్నారు.

## సీలేరు కాంప్లెక్స్‌లో ముగ్గురు అధికారుల బదిలీలు



మోతుగూడెం ప్రభాతవార్త జూన్:29 ఏపి జెన్ కొ సంస్థ సీలేరు కాంప్లెక్స్‌లోని ముగ్గురు అధికారులను బదిలీచేస్తూ శుక్రవారం జెన్‌కో యాజమాన్యం ఉత్తర్వులు జారీచేసింది. ఎస్.ఇ నుండి సిఈ గా పదోన్నతి పై కేవలం 15 రోజులపాటు చార్జి తీసుకుని ఆదివారం పదవి విరమణ చేస్తున్న జవహర్ స్దానంలో వాసుదేవ రావును, ఐదురోజుల క్రితం ఎస్.ఈగా బాధ్యతలు చేపట్టిన మీరాను బదిలీచేస్తూ ఆయన స్థానంలో చిన కామేశ్వరరావును, సీలేరు సివిల్ విభాగంలో రెండున్నరేళ్లుగా విధి నిర్వహణ కొనసగిస్తున్న ప్రశాంతకుమార్ ను బదిలి చెస్తూ ఆయన స్దానం లొ రామభద్రరాజు ను నియమిస్తు సంస్ద ఉత్తర్వులు జారిచేసింది. కాంప్లెక్స్‌లో నియమాకం అయిన వారంతా అధికారికంగా భాద్యతలు చేపట్టవలసి వుంది.

## సత్తమ్మ తల్లి పండక్కి ఏర్పాట్లు పూర్తి...



ఎలమంచిలి ప్రభాత వార్త జూన్ 29: మున్సిపాలిటీ పరిధిలో కొత్తపాలెం గ్రామంలో వెలసిన శ్రీ పసలమారి సత్తెమ్మ తల్లి పండగను ఆదివారం చేసేందుకు గ్రామ కమిటీ ఏర్పాటు చేస్తున్నారు. ఈ తల్లి పండుగను ప్రతి ఏడాది ఆషాడ మాసం ప్రారంభమయ్యే ముందు ఆదివారం చేయడం గ్రామస్తుల అనవాయతి,గత8సంవత్సరాల క్రితం గ్రామంలో మహమ్మరి వచ్చి పాడి పశువులు అధికంగా చనిపోవడంతో ఆ సమయంలో ఈ పశలమారి సత్త మ్మ తల్లి ని కొలిచి పండగ చేయడంతో ఆ మహమ్మారి గ్రామం విడిచి పోయింది.పశువులపై ప్రభావం తగ్గడంతో ఆరోజు నుండి అమ్మవారికి గుడికట్టుకొని ప్రతి ఏడాది ఆషాడ మాసం ముందు ఆదివారం ఘనంగా పండగను బందు, మిత్రులతో జరుపుకుంటారు. ఈ సందర్భంగా గుడివద్ద భక్తుల దర్శనార్థం క్యూలైన్లు,ప్రసాద వితరణ, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## గిరిజన ప్రాంతాల అభివృద్దే లక్ష్యం

### జిల్లా పరిషత్ సమావేశంలో సమస్యలను వివరించిన అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



అరకులోయ, జూన్ 29, ప్రభాత వార్త :- విశాఖపట్నం లో శనివారం జరిగిన జిల్లా పరిషత్ సాధారణ సమావేశంలో అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం గిరిజన ప్రాంత సమస్యలపై ప్రత్యేకంగా మాట్లాడి, వాటిని వివరించారు. ఈ మేరకు ఫోన్ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంత సమస్యలను జిల్లా పరిషత్ సమావేశంలో వివరించినట్లు తెలిపారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో ప్రాథమిక విద్య మెరుగ్గా అందించాలని, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విద్యలో అమడ దూరంలో ఉన్నారని ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి సారించాలని., గ్రామీణ ఉపాధి హామీ పథకం లో కూలీలకు రోజు వారీ వేతనం ఐదు వందల రూపాయలు చెయ్యాలని, గిరిజన ప్రాంతంలో జాబ్ కార్డులు మరింత పెంచాలని, అదేవిధంగా గిరిజన ప్రాంతంలో జూన్, జూలై, ఆగస్టు నెల్లలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలుతాయని, ఈ నేపథ్యంలో వాటి పై అధికారులు దృష్టి పెట్టాలని వివరించినట్లు తెలియజేశారు. కాగా గిరిజన ప్రాంతాల అభివృద్దే తన ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## సత్య కళాశాల విద్యార్థికి రజిత పతకం



మాచర్ల, ప్రభాత వార్త, జూన్ 29 : స్థానిక తోట పాలెంలోని సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో బి ఎస్ సి తృతీయ సంవత్సరం విద్యార్థి మిస్టర్ కె.కృష్ణ భగవాన్ ఇటీవల పార్వతీపురం గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో జరిగిన ఎంబీఎన్ కప్ మెడలిస్ట్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అమెచ్యూర్ కిక్ బాక్సింగ్ చాంపియన్షిప్ – 2024 లో రజిత పతకం సాధించారు. ఈ టోర్నమెంట్ ను పార్వతీపురం అమెచ్యూర్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల లో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు గారు కృష్ణ భగవాన్ ను అభినందించారు. ఈ కిక్ బాక్సింగ్ లో ఇంకా ఉన్నత స్థాయి కి ఎదగాలని పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్థాయి యూనివర్సిటీ గేమ్స్ లోను జాతీయ అంతర్జాతీయ స్థాయి లో మంచి పతకాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, ఫిజికల్ డైరెక్టర్ శ్రీ. పి. మహేశ్వర రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడికి పదవి విరమణ ఉండదు.. నిత్య గురువే : ఉప విద్యాశాఖ అధికారి అప్పారావు



(నక్కపల్లి: ప్రభాతవార్త) విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయుడికి పదవీ విరమణ ఉండదని, నిత్య గురువేనని ఎలమంచి ఉప విద్యాశాఖ అధికారి అప్పారావు అన్నారు. సుదీర్ఘకాలం పాటు విద్యార్థులకు బోధించి విద్యాబుద్ధులు నేర్పించి ఆదివారం పదవి విరమణ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడివాడ స్కూల్ అసిస్టెంట్ బయాలజీ ఉపాధ్యాయులు కె. సుబ్బలక్ష్మి ని పెన్నాడ అప్పారావు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోపీనాథ్, ప్రధాన కార్యదర్శి పెద్ది నాయుడు, విశ్వేశ్వర రావు, ప్రధానోపాధ్యాయులు నాగన్న దొర,పి ఆర్ టి యు ఎస్. రాయవరం అధ్యక్షులు భద్ర రావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, సమన్వయకర్త సత్యనారాయణ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# అయ్యన్నకు ఆత్మీయ స్వాగతం



అనకాపల్లి, ప్రభాత వార్త, జూన్ 29 : బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఉమ్మడి విశాఖ జిల్లాకు వచ్చిన స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు విశాఖపట్టణం విమానాశ్రయంలో ఆత్మీయ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు స్పీకర్ పదవి ద్వారా అత్యున్నత గౌరవం ఇచ్చి ప్రధాన బాధ్యతలు అప్పగించారని అన్నారు. ముఖ్యమంత్రి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పరిమితులకు లోబడి హుందాగా పని చేస్తానని పేర్కొన్నారు. విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న ఆయనకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, ఎస్పీ మరళీకృష్ణ, పుష్పగుచ్చాలు అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు.

## శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు




అనకాపల్లి, ప్రభాత వార్త, జూన్ 29: స్పీకర్ పదవీ స్థానానికి ఎన్నికైన తదుపరి మొదటిసారిగా జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ లతో కలిసి శనివారం సాయంత్రం శ్రీ నూకంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. ఈయనకు ఆలయ అధికారులు వేద పండితుల ఆశీర్వచనాలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. మాజీమంత్రి దాడి వీరభద్రరావు, ఆయన కుమారుడు జైవీర్ స్వాగతం పలికి ఆలయంలోకి తొడ్కొని వెళ్లారు. ముందుగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం స్పీకర్ కు వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న ఆలయ గర్భగుడితో పాటు గుడి పరిసరాలను పరిశీలించి నిర్మాణ పనులపై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఆర్డీవో చిన్నికృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, టీడీపీ నాయకులు బుద్ద నాగ్ జగదీష్, ప్రగడ నాగేశ్వరరావు, పోల్నాటి అప్పారావు, దేవస్థానం డిప్యూటీ కమిషనర్ కె. సుజాత, ఆలయ సహాయ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి బండారు ప్రసాద్, దేవస్థాన అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ రేషన్ బియ్యం పంపిణీ చేయాలి......

### వైఎస్ఆర్సిపి ముంచంగిపుట్టు మండల పార్టీ అధ్యక్షులు లి పాంగి పద్మారావు



ముంచంగిపుట్టు జూన్ 29 (ప్రభాతవార్త) ప్రభుత్వం పేద ప్రజలకు అందించే బియ్యం ,నిత్యవసర సరుకులను నేరుగా లబ్దిదారుని ఇంటింటికి రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాలని వైఎస్ఆర్సిపి ముంచంగిపుట్టు మండల పార్టీ అధ్యక్షులు పాంగి. పద్మారావు, పార్టీ శ్రేణులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో శనివారం వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు మరియు పార్టీ శ్రేణులు మండలంలో పలు సమస్యలపై ప్రత్యేక సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా ఇంటింటికి రేషన్ బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

## సమస్యలను కలెక్టర్‌కు వివరించిన సర్పంచ్ పాండురంగ స్వామి



ముంచంగిపుట్టు జూన్ 29 (ప్రభాతవార్త) అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయతీలో నెలకొని ఉన్న బీటీ రోడ్డు , సీసీ రోడ్డు, డ్రైనేజీ వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి పాడేరు జిల్లా కేంద్రంలో నూతన కలెక్టర్ ఏ.ఎస్ . దినేష్ కుమార్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలసి సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రాన్ని అందించారు. అల్లూరి జిల్లా కేంద్రంలో నూతన కలెక్టర్ ను దారేల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి మర్యాదపూర్వకంగా కలసి సన్మానం చేసి గ్రామ పంచాయతీ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ను కోరారు.పంచాయతీ పరిధిలో 1. పెదపేట నుండి తాలింబ వరకు బీటీ రోడ్ ,2. డీంబుగూడ నుండి రంగెలిసింగి మీదుగా పనస వరకు బీటీ రోడ్ ,3. దారేల గ్రామంలో 800 మీ,, సీసీ రోడ్, 4. పేటమలిపుట్ గ్రామంలో 400 మీ సీసీ రోడ్, 5. డింగూడ గ్రామంలో 300 మీ, తాలింబ గ్రామంలో 200 మీ, డొక్రిపుట్ గ్రామంలో 500 మీ, గన్నేడ గ్రామంలో 200మీ, కొడపుట్ గ్రామంలో 200 మీ, దారేల గ్రామంలో 600 మీ డ్రైనేజి, రంగెలిసింగి గ్రామంలో 400 మీ డ్రైనేజి మంజూరు చెయ్యాలని కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఆయన సానుకూలంగా స్పందించి మంజూరు చేసే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ పాండురంగస్వామి తెలిపారు.

## పట్టణంలో మొదలైన ప్రక్షాళన

### యానాద్రి కాలువ పనులను ప్రారంభించిన మున్సిపల్ అధికారులు..



ఎలమంచిలి, ప్రభాతవార్త, జూన్ 29 :ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలతో మున్సిపల్ అధికారులు కదలికి వచ్చింది కొద్దిరోజుల క్రితం పట్టణంలోని పలు వార్డుల్లో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పర్యటించారు ఈ సందర్భంగా యానాద్రి కాలవను పర్యవేక్షించారు రాబోయే వర్షాకాలం నాటికి దీనిని పరిష్కార దిశగా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు మూడు రోజుల క్రితం వర్షానికి స్టేట్ బ్యాంకు దగ్గర నుండి ఆంజనేయస్వామి గుడి శివాలయం సమీపం వరకు రోడ్డు మురికినీరుతో అవడంతో దీనిపై ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ వెంటనే చర్యలు చేపట్టవలిసింది గా అధికారులు ఆదేశించారు , వెనువెంటనే అధికారులు శనివారం పట్టణంలోని స్టేట్ బ్యాంకు దగ్గర నుండి శివాలయం వరకు కాలువ పూడికతీత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆంజనేయస్వామి గుడి వద్ద డ్రైనేజీ లోనే పైపులైన్లు జియో లైన్లో కూడా ఉండడంతో వాటికి సంబంధించిన అధికారులు వచ్చి వాటిని మార్చే విధంగా చర్యలు చేపట్టారు.ఇదే విధంగా మున్సిపల్ అధికారులు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలంటూ పలువురు కోరుతున్నారు

# గిరిజనులకు మెరుగైన వైద్య సేవలందిస్తాం..

### సర్వజన ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్:



పాడేరు,జూన్29,ప్రభాతవార్త: గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జిజిహెచ్ )ను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వార్డులు, ఐసియు, ఆపరేషన్ థియేటర్లను పరిశీలించానని చెప్పారు. జిల్లా ఆసుపత్రిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసి 120 పడకల నుండి 420 పడకలకు పెంచడం జరిగిందన్నారు. ఖాళీలు పోస్టుల భర్తీ చేయడానికి రీజనల్ డైరెక్టర్ ను కోరతామన్నారు. తాగునీటి సమస్య ఉందని ఆర్ డబ్ల్యూ ఎస్, పంచాయతీ అధికారులతో చర్చించి పరిష్కరి స్తామన్నారు. కమ్యూనిటీ హెల్త్ అధికారులు (సి.హెచ్. ఓలు) క్యాన్సర్ డైగ్నోసిస్ శిక్షణ పొందుతున్నారని చెప్పారు. ఎక్సరే, సిటి స్కాన్ సేవలు నిరంతరం అందుబాటులో ఉన్నాయన్నారు. అదే విధంగా ఎంపి తో మాట్లాడి ఎంపీ లాడ్స్ నిధుల నుండి అంబులెన్సులు సమీకరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ డా.విశ్వామిత్ర, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.హైమవతి ,గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, తాహాశీల్దార్ కల్యాణ చక్రవర్తి,డీ ఎల్ పీ ఓ పి ఎస్ కుమార్ఎంపిడి ఓ సాయి నవీన్, ఎటిడబ్ల్యూ ఓ ఎల్. రజని, ఆసుపత్రి వైద్యాధికారులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆకస్మిక పర్యటన...



ఎలమంచిలి, ప్రభాతవార్త, జూన్ 29 ఎలమంచిలి నియోజకవర్గం ప్రధాన కేంద్రమైన అచ్యుతాపురం లో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆకస్మిక పర్యటన చేశారు ఈ సందర్భంగా అచ్యుతాపురం పట్టణంలో కాలువలను పరిశీలించారు ప్రధాన కాలువైన పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు అనంతరం లారా ఫార్మా సి ఎస్ ఆర్ నిధులతో సంత ప్రాంతాన్ని ఆధునిక అన్ని సదుపాయాలతో షాపింగ్ కాంప్లెక్స్ త్వరగతిన నిర్మాణం చేసే దిశగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు ఈ కార్యక్రమం లో తాసిల్దార్ ఎంపీడీవో ఎలక్ట్రికల్ సిబ్బంది నాయకులు జనప రెడ్డి శ్రీనివాస్, రాందాస్ ద్వారపూడి బాబ్జి తదితరులు పాల్గొన్నారు



# ప్రతి ఉద్యోగి స్థానికంగా ఉండాలి...

### సీజనల్ వ్యాధులపై అధికారులు దృష్టి సారించాలి... ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్....



ఎలమంచిలి ప్రభాత వార్త జూన్ 29: రాంబిల్లి మండల పరిషత్ సర్వసభ సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సుందర విజయకుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి స్థానికంగా ఉండా లన్నారు. రాంబిల్లి మండలానికి సంబంధించిన అధికారులు దగ్గర మండలానికి సంబంధించిన సమగ్ర నివేదిక ఇవ్వాల న్నారు. సీజనల్ వ్యాధులపై అధికారులు దృష్టి సాధించాలని అధికారులకు సూచించారు. అధికారులు అందరూ కలిసి పనిచేస్తే మండలం, తద్వారా నియోజకవర్గ అభివృద్ధి చెందు తుందని సుందరపు విజయకుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సర్పంచులు అధికారులు పాల్గొన్నారు

## కరెంటు స్తంభం మార్పునకు ఖర్చు రూ.1.45 లక్షలు



ఎలమంచిలి ప్రభాత వార్త జూన్ 29: ఎలమంచిలి పట్టణంలో బస్టాండ్ కుడలి వద్ద నుండి రైల్వే స్టేషన్ వరకు రోడ్డు విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ విస్తరణలో భాగంగా రైల్వే స్టేషన్ సమీపంలో రహదారి మధ్యలో ఒక కరెంటు స్తంభం ఉన్నది దీనిని విస్తరించే సమయంలోనే కరెంటు స్తంభాన్ని మార్పు చేయాలి. కానీ రోడ్డు వేసేవారు రోడ్డును వెడల్పు చేసి స్తంభాన్ని తీయకుండా రోడ్డు వేశారు గతంలో ఎన్నోసార్లు మున్సిపల్ అధికారులకు ఈ విషయమై సంప్రదించగా ఇదిగో తీసేస్తున్నాము అదిగో తీసేస్తున్నామంటూ సమాధానం చెబుతూ వచ్చారు కొద్ది రోజుల క్రితం కౌన్సిల్ సమావేశంలో ఎజెండాలో ఈ కరెంటు స్తంభాన్ని మార్పుకు సంబంధించి సుమారు లక్షల 45 వేల రూపాయలు ఖర్చు చూపించారు ఇది ఎంతవరకు కరెక్ట్ అని పలువురు వాపోతున్నారు ప్రస్తుతం కరెంటు స్తంభాన్ని అక్కడే ఉంచారు ఇప్పటి వరకు తొలగించలేదు

## బాధ్యతగా ఉండండి .. సకాలంలో పింఛన్లు పంపిణీ చేయండి.. : ఎంపిడిఓ



(నక్కపల్లి: ప్రభాతవార్త) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పింఛన్లు పంపిణీ చేపడుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పింఛన్లు పంపిణీ చేసేటట్లు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా ఉండవద్దని ఎండిఓ వి. శ్రీనివాసరావు కార్యదర్శులకు సూచించారు. పింఛన్ సొమ్ము డ్రా చేసే సమయంలో నక్కపల్లి ఐఓబి బ్యాంక్ వద్ద పంచాయతీ కార్యదర్శులతో ఆయన పింఛన్ల పంపిణీక్షమే చర్చించారు. సోమవారం ఉదయం 6 గంటల నుంచి బాధ్యత కలిగిన వారందరూ పింఛన్లు పంపిణీ చేసేందుకు సిద్ధం అవ్వాలని ఆదేశించారు. 22 సచివాలయాలు పరిధిలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్లతో మాట్లాడారు నగదు అందజేసిన అనంతరం వారికి అదనంగా పెంచిన సొమ్ము వివరాలు తెలియజేయాలని ,ఆయా గ్రామాల అధికార పార్టీకి సంబంధించిన ప్రజాప్రతినిధులు, సర్పంచులు ,ఎంపీటీసీలతో సమన్వయం చేసుకొని పంపిణీ చేయాలని సూచించారు. దెందుకూరి సీతారామరాజు, కార్యదర్శి పివిపి రాజశేఖర్, మజ్జి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## రైతులకు విత్తనాలు పంపిణీ ...



(నక్కపల్లి ప్రభాతవార్త ) ఖరీఫ్ సీజన్లో భాగంగా నక్కపల్లి వ్యవసాయ కేంద్రం వద్ద అర్హులేని రైతులకు ఏవో ఉమా ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం అర్హులైన రైతులకు పంపిణీ చేశారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, సర్పంచ్ నేతల జై రత్నకుమారి, మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,ఉప సర్పంచ్ వీసం రాజు ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఏడాది సకాలంలో వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి కనుక రైతులకు మేలు కలిగేలా ఆ దేవుడు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు ,మాజీ సర్పంచ్ మీసాల ఉమామహేశ్వరరావు (బాబులు) ,కర్రీ వెంకట సత్యనారాయణ( కేవీ ) ,పెద్దిరెడ్డి రమేష్, కొప్పిశెట్టి వీరబాబు ,అల్లాడ సన్యాసిరావు అల్లాడ తాతారావు, దేవవరపు లోవరాజు, వైకాపా సభ్యులు అల్లాడ కొండబాబు, జనసేన నాయకులు అప్పన్న, టిడిపి నాయకులు సకురు నాగేశ్వరరావు, వ్యవసాయ సిబ్బంది గొర్ల సాయి తదితరులు ఉన్నారు.

## రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాలు శిరీషదేవితో జనసేన పార్టీ ఇంచార్జి వంపూరు గంగులయ్య



పాడేరు,జూన్29,ప్రభాతవార్త అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి శనివారం పాడేరు లో పర్యటించారు. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జి డా..వంపూరు గంగులయ్య ని ఎమ్మెల్యే కలిసారు.తొలిసారి పాడేరు లో పర్యటించిన శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి కి జనసేన పార్టీ శ్రేణులతో కలిసి గ%శీ%గులయ్య సత్కరించారు. గిరిజన సమస్యలపై ఇరువురు చర్చించుకున్నారు.ఈ కార్యక్రమములో జనసేన పార్టీ నాయకులు నందోలి మురళి కృష్ణ, సీశాల భూపాల్, సుర్ల సుమన్, అనిల్, సుబ్బారావు, మసాడి భీమన్న, బలిజ కోటేశ్వరరావు పడల్, బంగురు రాందాస్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నియామక చట్టంతో ఆదివాసీలకే ఉద్యోగాలు కేటాయించాలి


### మన్యపుత్ర యువజన సంఘం అధ్యక్షుడు మడపల సోమేశ్ కుమార్



గూడెంకొత్తవీధి జూన్ 30 ప్రభాతవార్త : షెడ్యూల్ ప్రాంతాలలో ఉద్యోగ నియామక చట్టం చేపట్టి స్థానిక ఆదివాసీలకే ఉద్యోగాలు కల్పించాలని మన్యపుత్ర యువజన సంఘం అధ్యక్షుడు మడపల సోమేష్ కుమార్ అన్నారు. ఉపాధ్యాయ పోస్టుల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు గత ప్రభుత్వం మోసం చేసినప్పటికీ నేడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పిందని డీఎస్సీ 2024 నోటిఫికేషన్ విడుదలకు కార్యచరణ సిద్ధం చేస్తున్నందుకు హర్షాణియమైనప్పటికీ ఆదివాసీలకు నూరు శాతం ఉద్యోగ కల్పన జీవో ఎంఎస్ నెంబర్ 3 రద్దు వల్ల ఆదివాసీ నిరుద్యోగులు తీవ్ర నష్టపోనున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. . ప్రభుత్వం ద్వారా సుప్రీంకోర్టుకు రివిజన్ పిటిషన్ వేసి,మళ్లీ గవర్నర్ ద్వారా రీనోటిఫైడ్ చేసి ఆర్డినెన్స్ తో జీవోను పునర్దించాలి లేదా షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేయాలని చేయకపోతే ఆదివాసి నిరుద్యోగులకు అపారమైన నష్టంతోపాటు తీవ్ర అభద్రత భావంలోకి యువత వెళ్లే పరిస్థితి నెలకొని ఉందన్నారు. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వా పెద్దలు పునరాలోచన చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం రూపకల్పన తరువాతనే డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వాలని ఆదివాసీ ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## రెండు రోజుల్లో ఖర్చుల వివరాలు సమర్పించాలి:

### జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్:



పాడేరు,జూన్29,ప్రభాతవార్త సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు ఖర్చుల వివరాలను రెండు రోజుల్లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల ఏజెంట్లు ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో చేసిన ఖర్చులను సంబంధిత రికార్డులలో నమోదు చేసి నియోజక వర్గం వ్యయ పరిశీలకులతో రికన్సిలేషన్ చేసి సమర్పించాలని సూచించారు. వాటిని పూర్తిగా పరిశీలించిన తరువాత ఎన్నికల కమిషన్కు పంపించవలసి ఉంటుందన్నారు. వ్యయ పరిశీలకులు నియోజక వర్గంలో అభ్యర్థులకు లేదా వారి ప్రతినిధులకు అందుబాటులో తగిన విధంగా సహకరించాలని ఆదేశించారు. ఎన్నికలకు నిధులు ఎక్కడ నుండి వచ్చాయి. ఎవరు ఇచ్చారు వంటి వివరాలతో ఖర్చులను పక్కాగా అందజేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలక్టర్ భావనా వశిష్ట, ఎన్నికల వ్యయ పరిశీలకులు పంకజ్ సింగ్. నోడల్ అధికారి సువర్ణ ఫణి వివిధ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## 1వ తేదీ ఉదయం 6 గంటలకే పింఛన్ల పంపిణీ: నీరబ్ కుమార్ ప్రసాద్

పాడేరు,జూన్29,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జూలై 1 వ తేదీన ఉదయం 6.00 గంటలకే తలుపు తట్టి లబ్దిదారులకు సామాజిక పింఛన్ల పంపిణీ ప్రారంభించాలని రాష్ట్ర ప్రధాన కార్య దర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. శనివారం అమరావతి నుండి సామాజిక పింఛన్ల పంపిణీపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన సమయానికి సచివాలయం సిబ్బంది లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలని సూచించారు. బ్యాంకర్లతో మాట్లాడి అవసరమైన డబ్బును డ్రా చేయాలని ఆదేశించారు. అవసరమైతే ఆదివారం బ్యాంకులను తెరిచి డబ్బు డ్రా చేయాలని ఎటువంటి జాప్యం లేకుండా మొదటి రోజే 95 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని స్పష్టం చేసారు. ప్రతీ రెండు గంటలకు పింఛన్ల పంపిణీ ఎ శాతాన్ని పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట, డి. ఆర్.డి.ఏ. పి.డి. మురళి తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ పదవికి వన్నె తెస్తా

**విశాఖపట్నం, జూన్ 29, ప్రభాతవార్త**

స్పీకర్ పదవికి వన్నె తెస్తానని గౌరవ పెరిగేలా పనిచేస్తానని రాష్ట్ర శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. అతి చిన్న వయసులో ఎన్టీఆర్ మంత్రి పదవి ఇచ్చారని ఇప్పుడు చంద్రబాబు నాయుడు స్పీకర్ పదవి ద్వారా అత్యున్నత గౌరవం ఇచ్చి ప్రధాన బాధ్యతలు అప్పగించారన్నారు. ముఖ్యమంత్రి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పరిమితులకు లోబడి హుందాగా పనిచేస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర శాసన సభ స్పీకర్‌గా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన అనంతరం అయ్యన్నపా త్రుడు శనివారం తొలిసారిగా విశాఖపట్నం విచ్చేశారు ఈకార్యక్రమంలో మీడియాతో మాట్లాడుతూ పై మేరకు స్పందించారు. విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న ఆయనకు విశాఖపట్నం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ కె మయూర్ అశోక్ పోలీసు కమిషనర్ డా. ఎ రవిశంకర్ అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి ఎస్పీ మురళీకృష్ణ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ పోలీసు అధికారులు విశాల్ గున్ని మేకా సత్తిబాబు స్థానిక నతేలు ఇతర అదికారులు పుష్పగుచ్చాలు అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈసందర్భంగా జిల్లాకు చెందిన నేతలు అధికారులు స్పీకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎపిఎల్ సీజన్-3 ట్రోఫీ ఆవిష్కరణ

**విశాఖపట్నం, జూన్ 29, ప్రభాతవార్త**

ఆంధ్ర ప్రీమియర్ లీగ్ మూడో సీజన్ ఆదివారం నుంచి వైజాగ్‌లోని డా.వైఎస్సార్ ఎసిఎ-విడిసిఎ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ప్రారంభంకానుంది. మొత్తంగా 19 మ్యాచులు జరగనున్నాయి. మ్యాచ్‌లు జూలై 13న ముగియనున్నాయి. ఇందులో భాగంగానే శనివారం వైజాగ్‌లోని ఓ హోటల్‌లో ఎపిఎల్ ట్రోఫీతో పాటు జెర్సీని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిఎస్ఆర్ గోపీ నాథ్‌రెడ్డి మాట్లాడుతూ చెన్నై, కర్నాటకతోపాటు మరో రాష్ట్రంలో మాత్రమే స్థానిక ప్రీమియర్ లీగ్‌లు ఉండేవ న్నారు. ఆ తర్వాత ఆంధ్రాలో ఎపిఎల్‌ను ప్రారంభించాము. ఎపిఎల్ అనుమతుల విషయంలో బిసిసిఐ ఎంతో సహకరించింది. గడిచిన 70ఏళ్ళుగా ఆంధ్ర క్రికెట్ అసోసియేసన్ పేరుప్రఖ్యాతులు మరింత పెంచేలా ఈ లీగ్ నిర్వహిస్తున్నా మన్నారు. స్థానిక క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ లీగ్ నిర్వహిస్తున్నామని, గతంలో ఎపిఎల్‌లో ప్రాతినిధ్యం వహించిన కెఎస్.భరత్, ఎన్.నితీష్‌కుమార్‌రెడ్డి, రిక్కి భుయ్, షేక్ రషీద్, పృధ్వీరాజ్, హరిశంకర్‌రెడ్డి, అధేవిధంగా విమెన్ లీగ్ నుంచి స్నేహదీప్తి, షబ్నం ఐపిఎల్‌కి ప్రాతినిధ్యం వహించారు. అధేవిధంగా ఎపిలో ఆడుతున్న క్రీడాకారులంతా ఎపిఎల్‌ను వేదికగా చేసుకుని మరింత పెద్దస్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు.మ్యాచ్‌ను తిలకించేందుకు ఉచిత ప్రవేశం కల్పిస్తు న్నామని, ఈ అవకాశాన్ని విద్యార్థులతో పాటు క్రికెట్ అభిమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**-ఎసిఎ అత్యాధునిక సదుపాయాలు...**

వైజాగ్ వారియర్స్ కెప్టెన్ కెఎస్.భరత్ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో సమానంగా ఆంధ్రక్రికెట్ అసోసియేసన్ (ఎసిఎ) అత్యాధునిక, మౌలిక వసతులు కల్పిస్తోందన్నారు. ప్రతి జట్టు అనుభవజ్ఞులైన, వర్ధ మాన క్రీడాకారులతో కలిసి ఉంటుందని, క్రీడాకారులందరూ ట్రోఫి గెలుచుకునేందుకు తీవ్రంగా పోటీపడ తారన్నారు. ఎసిఎ నిర్వహిస్తున్న ఎపిఎల్ టోర్నమెంట్ సమర్థవంతమైన నిర్వహణతో ఈ మ్యాచ్‌లు ప్రేక్షకుల కు మరపురాని అనుభూమతిని అందిస్తామన్నారు. ఎపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు వి. మురళీమోహన్, డి.ఆస్కార్ వినోద్, అపెక్స్ కౌన్సిల్ మెంబర్ ఎన్.గీత, రాయలసీమ కింగ్స్, కోస్టల్ రైడర్స్, ఉత్తరాంధ్ర లయన్స్, గోదావరి టైటాన్స్, బెజవాడ టైగర్స్, వైజాగ్ వారియర్స్ జట్ల ప్రాంచైర్లు, కెప్టెన్లు పాల్గొన్నారు.

**-ప్రత్యక్ష ప్రసారం...**

ఎపిఎల్ సీజన్-3 మ్యాచ్‌లను స్టార్ స్పోర్ట్స్ తెలుగు, స్టార్ స్పోర్ట్స్ ఫస్ట్‌లో ప్రత్యక్షప్రసారం ఉంటుంది. తద్వారా దాదాపు 2 కోట్ల మంది వీక్షిస్తారని అంచనా వేశామన్నారు. -ముఖ్యఅతిధిగా క్రీడల శాఖ మంత్రి ఆదివారం సాయం త్రం 5 గంటలకు నిర్వహించనున్న ఎపిఎల్ సీజన్-3 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా క్రీడలు, యువజన సర్వీసులు, రవాణాశాఖ మంత్రి ఎం.రాంప్రసాదరెడ్డి, గౌరవఅతిధులుగా విశాఖ, విజయవాడ ఎంపిలు శ్రీభరత్, కేశినేని శివనాథ్, టిడిపి రాష్ట్రఅధ్యక్షులు , గాజువాక ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు, నగర మేయర్ హరివెంకటకుమారి, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్ రాజు, పి. గణబాబు, సిహెచ్ వంశీకృష్ణయాదవ్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హాజరుకానున్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ఇన్‌చార్జి కలెక్టర్ కె.మయూర్ అశోక్, విశాఖ సిటీ పోలీస్‌కమిషనర్ శంకబ్రతబాగ్చి, జివిఎంసి కమిషనర్ సిఎం.సాయి కాంత్‌వర్మ, ఆహ్వానితులుగా ఎపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ మాంచోఫెర్రర్, ఎసిఎ అధ్య క్షులు పి.శరత్‌చంద్రారెడ్డి, ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి హాజరుకానున్నారు. ముఖ్యఅతిధులు టీమ్ సభ్యులను పరిచయం చేసుకున్న తర్వాత టాస్ వేస్తారు. అనంతరం సాయంత్రం 6.30 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుంది.

# సమస్యలు పరిష్కరించాలి

**అనకాపల్లి, జూన్ 29, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా, మాడుగుల నియోజకవర్గం, కె కోటపాడు మండలం లో శనివారం నాడు మండల కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ ,మండల ఎంపీపీ రెడ్డి జగన్ మోహన్ అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశానికి కె కోటపాడు మండలంలో ప్రతి గ్రామం సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మండలంలో ప్రతి గ్రామ సర్పంచ్‌లు ఎంపీటీలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మండలంలో ప్రతి గ్రామ సమస్యలు పైనా ఆరా తియ్యటం జరిగింది. ఈక్రమంలో కె. కోటపాడు మండలం లంకవానిపాలెం గ్రామ సర్పంచ్ వేచలపు దొరబాబు మాట్లాడుతూ నూతనంగా గెలిపొందిన మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజాసమస్యలు పైన ఎమ్మెల్యేగా దృష్టిపెట్టడం అభినందనీయమని సమావేశంలో ఎమ్మెల్యేని అభినందిస్తూ లంకవానిపాలెంలో సుమారు 30సంవత్సరాలు నుంచి తీరని సమస్య గ్రామానికి విద్యుత్ సమస్యలు ను పరిష్కరించడానికి గ్రామం లో లైన్ మాన్ లేకపోవడం వల్ల గత 30సంవత్సరాల నుంచి గ్రామంలో ఎటువంటి కరెంట్ సమస్యలు వచ్చిన వెంటనే స్పందించే నాధుడు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని నేను ఎన్నో సంవత్సరాలు నుంచి ఈసమస్య ను మండల జిల్లా అధికారుల దృష్టికి తీసుకెల్లిన పలితం శూన్యం అని లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు ఎంపీటీసీ లెక్కల గోపి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ మీ గ్రామ సమస్య అతి త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామ సమస్య పైన చొరవ తీసుకుని స్పందించిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి సర్పంచ్ వేచలపు దొరబాబు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# శేష జీవితాన్ని హాయిగా గడపండి

**విశాఖపట్నం, ప్రభాతవార్త**

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థలో నేడు 78 మంది అధికారులు, ఉద్యోగులు ఉద్యోగ విరమణ పొందారని,జివిఎంసి చరిత్రలోనే ఇది ప్రథమమని, ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరని, అలాగే ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితాన్ని సుఖశాంతులతో, కుటుంబంతో ఆనందంగా గడపాలని జివిఎంసి అదనపు కమిషనర్ డా.వై.శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలో అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, డా.వి.సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు పి.రవికృష్ణరాజు, ప్రధానవైద్యాధికారి డా.నరేష్‌కుమార్‌లతో కలిసి ఉద్యోగ విరమణ సన్మానకార్యక్రమంలో జివిఎంసిలో సుదీర్ఘకాలం వివిధ స్థాయిలలో విధులు నిర్వహించి శనివారం ఉద్యోగ విరమణ పొందిన 78 మంది ఉద్యోగులను సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ డా.వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు, ప్రభుత్వానికి ఎన్నో సేవలందించారని, ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరని, ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితాన్ని ఆనందదాయకంగా గడపాలని సూచిస్తూ, అసిస్టెంట్ ఇంజనీరు టి.వి.సత్యనారాయణ ఆఫీసు నిర్వహణ విధులను ఎంతో చాకచక్యంగా పలువురు కమిషనర్ల మన్ననలు పొందారని ప్రశంసించారు. జువువుని కార్యక్రమాలు సూక్ష్మరియాశాలకు నిర్వహించిన జెమ్స్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. అనంతరం అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి వారి ఉద్యోగ విరమణ అనంతరం ఖాళీగా ఉండకుండా ఏదో ఒక వ్యాపకం చేస్తూ, ఉద్యోగ విరమణ పొందామనే భావన మదిలో రానీయరాదని, జివిఎంసి పర్యవేక్షణ ఇంజనీర్లు ఎన్.ఎస్.భవానీదేవి, టిబిఆర్‌లు భాస్కరరావు, బి.శ్రీనివాసరావు, మినిస్టీరియల్ ఉద్యోగుల లతో పాటు ఇద్దరు టాక్స్ కలెక్టర్లు ఎం.వి.సుబ్బారావు, ఎస్.రాంబాబు సేవలను కొనియాడారు. అనంతరం ప్రధాన ఇంజనీర్ పి.రవికృష్ణరాజు మాట్లాడుతూ ఆత్మీయత సేవతో, కుటుంబంతో జీవితం ఆనందదాయకంగా గడపాలని తెలిపారు. జివిఎంసిలో నేడు ఉద్యోగ విరమణ పొందిన 78 మంది విభాగాలలో ఎన్నో సవలేం దించారని,వారిలో కార్యనిర్వాహక ఇంజనీరు బి.మోహన్‌రావు, ఉపకార్యనిర్వాహక ఇంజనీరు డా.వి.సన్యాసి రావు, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్‌కుమార్,జ్యామిలె అక్ అకౌంట్స్ ఐ.వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగుల సేవలను కొనియాడారు. నేడు ఉద్యోగ విరమణ పొందినవారిలో ఇద్దరు డ్రైవర్లు, 7 గురు ఫీల్డ్ హెల్పర్లు, 1 ఫైన్మెన్,16 మంది మజ్దూర్లు, ఇద్దరు ఫైర్‌మెన్ ఆటెండర్లు, 5గురు టర్నకోలు, 19హెచ్ మేస్త్రీ,32 మంది పీహెచ్‌వర్కర్లు, 4గురు మినిమం టైమ్స్కేలు ఉద్యోగులు ఉన్నారు. నేడు ఉద్యోగ విరమణ పొందినవారందరిని ప్రత్యేకంగా దుశ్శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందించడంతో పాటు వారికి రావాల్సిన రూ.8.50కోట్ల ప్రావిడెంట్ ఫండ్ చెక్కులను అధికారులు అందించారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి.వస్తు, బయాలజిస్టు సాంబమూర్తి, జెమ్స్ అసోసియేషన్ అప్పలనాయుడు, ఎపిఎంఇసిఎస్ ప్రధానకార్యదర్శి ఎ.అప్పలరాజు, రవి, సన్యాసిరావు, జెమ్స్ ప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు.

# జూట్ మిల్లు కార్మిక నాయకులతో సమీక్ష

**విశాఖపట్నం, జూన్ 29, ప్రభాతవార్త**

భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు శనివారం విశాఖపట్నం ఎంవిపి కాలనీలో తన నివాసంలో భీమిలి నియోజకవర్గం చిట్టివలస జూట్ మిల్లు కార్మిక నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జూట్ మిల్లు సమస్యలు గూర్చి క్షుణ్ణంగా చర్చలు జరిపారు. జూట్ మిల్లు సమస్యలను పరిష్కరించేందుకు కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. త్వరలోనే జూట్ మిల్లు యాజమాన్యానికి కెకె బజారియాను పిలిపించి కార్మిక సంఘాల ఉద్యోగ సంఘాలతో సమన్వయ సమావేశాన్ని వీలైనంత త్వరగా పరిష్కార మార్గం చర్చిస్తామని తెలిపారు.అలాగే గత ప్రభుత్వ హయాంలో జ్యూట్ మిల్ సమస్య ను తీరుస్తామని కాలం వెళ్ళబుచ్చారు. తప్ప ఎటువంటి పరిష్కారం లేదు కేవలం తెలుగుదేశం ప్రభుత్వంలోనే పరిశ్రమ నిర్వహణ సాధ్యమని కార్మికులకు ఉద్యోగులకు ఉద్యోగ ఇతర సంక్షేమాలు భరోసా కల్పించడం జరుగుతుందని ఈసందర్భంగా తెలిపారు. జూట్ మిల్లు సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కారం చూపేటట్టు కృషి చేస్తానని కార్మిక నాయకులకు హామీ ఇచ్చారు. ఏఐటియుసి నాయకులు కె ఈశ్వరరావు అల్లు బాబూరావు చిల్లా అప్పలస్వామి ఎన్టియుసి నాయకులు త్రిమూర్తులు సాది అప్పారావు నరవ రామారావు కార్మిక కాంగ్రెస్ సంఘము నాయకులు ఆదినారాయణ దల్లి అప్పలరెడ్డి ఈశ్వరరావు, జీరు కనకరాజు జూట్ మిల్లు ఉద్యోగుల సంఘం నాయకులు పిలక నర్సింగరావు తగరపువలస తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తమ్మిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు కొప్పల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేయండి..: హెూం మంత్రి అనిత



**(నక్కపల్లి: ప్రభాతవార్త)** పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ప్రధానమైన కేంద్రాల వద్ద ప్రజా ఫిర్యాదు బాక్సులను తక్షణమే ఏర్పాటు చేయాలని, అందుకు సంబంధించి సంబంధిత మండల స్థాయి అధికారులను సమన్వయం చేసుకొని ఏర్పాటుచేసి పనిలో నిమగ్నం కావాలని సూచించారు. ప్రతి మూడు రోజులకు ప్రత్యేకమైన విభాగం ఈ బాక్స్ లో వేసిన ఫిర్యాదులను తీసి క్యాంపు కార్యాలయంలో పరిశీలించిన అనంతరం సంబంధించిన మండల స్థాయి అధికారులకు పరిష్కారానికి బట్వాడా చేయడం జరుగుతుందని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పెద్దిరెడ్డి చిట్టిబాబు, అమలకంటి అబద్ధం, జానకి శ్రీను తదితరులు శనివారం కలిసిన సందర్భంలో ఈ విషయాన్ని వారికి తెలియజేశారు. మండల స్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని ఈ పనిలో నిమగ్నం కావాలని అన్నారు. శనివారం హెూం మంత్రి అనిత మ్మను కలిసిన వారిలో కొప్పిశెట్టి కొండబాబు, కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జి రాజు), గోసల శ్రీకాంత్ ,చిన్న తాతారావు ,కర్రీ వెంకట సత్యనారాయణ, అయినంపూడి అప్పలరాజు, సురకాసుల పెద్ద గోవిందు, ఎరిపిల్లి అప్పలరాజు, మెరుగు నాగేశ్వరరావు, తోలేటి శ్రీను, కొప్పిశెట్టి జగదీష్ ,వాసు ,జి. జగన్నాధపురం రాఘవులు, ఉప సర్పంచ్ నానాజీ, దార్ల కృష్ణ, చిన్న తేనార్ల నూకరాజు, ఓసిపిల్లి సత్యం, పిక్కి కోదండ, అల్లాడ సన్యాసిరావు ,తాతారావు తదితరులు ఉన్నారు.

# ఆందోళనబాటలో గురుకుల ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు:



**పాడేరు, జూన్ 29,ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ గురుకులకళాశాల,పాఠశాలల్లో దీర్ఘకాలంగా విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యానియామకాల్లో తీవ్ర అన్యాయం ప్రభుత్వం చేస్తుందని శనివారం స్థానిక గురుకుల కళాశాల పాఠశాల ఉపాధ్యాయులు విధులకు బహిస్కరించి తాడేపల్లి ప్రధాన కార్యా లయానికి బయలు దేరారు. రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు రాష్ట్రంలో గల 190 పాఠశాల మరియు కళాశాలలు నుండి ఆందోళన బాట పట్టారు. వివరాల్లోకి వెళితే... గత 15, 16 ఏళ్లుగా గిరిజన సంక్షేమ బి సి, సోషల్ వెల్ఫేర్ జనరల్ కలిపి 190 సంక్షేమ గురుకులాల్లో 2006 నుండి ఐ, టి, డీ, ఏ, ప్రాజెక్ట్ అధికారులు ద్వారా మోడ్ ఆఫ్ అపాయింట్మెంట్ ధ్వరగా అతీతక్కువ వేతనం తో నేటివరకు విధులు నిర్వర్తిస్తున్నారు, ఉదయం 5 గంటల నుండి రాత్రి 9 వరకు విధులు నిర్వర్తిస్తూ విద్యార్థుల నుండి ఉత్తమ ఫలితాలు సాదిస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం గాని గురుకులం గాని ఏ విధమైన ఉద్యోగ భద్రత కల్పించకుండా గెస్ట్, పార్ట్ టైం,ఔట్ సోర్సింగ్ థర్డ్ పార్టీ ల పేర్లతో వేతనాలు చెల్లిస్తూ గురుకులం కాలం వెళ్లదీశారన్నారు. గత ప్రభుత్వాల ఎస్టీ ఎమ్మెల్యే లు ఎమ్మెల్సీలు గిరిజన మంత్రి చుట్టు తిరిగారు కానీ ఫలితం కనబడలేదు.నామ మాత్రపు వేతనం కేటగిరి ల రూపంలో 13 నుండి 14 వే ళ్లరుపాయలు మాత్రమే ఆఫకాస్ ధ్వరగా చెల్లించే వారని ప్రభుత్వ బెనిఫిట్స్ ఏ రూపంలో చెల్లించకుండా పాలక యంత్రాంగం గొడ్డు చాకిరీ చేపించుకొంటుందని, ఆందోళన వ్యక్తం చేసారు, 2024 లో ఎన్నికైన నూతన రాష్ట్ర ప్రభు త్వమైన మా బ్రతుకులు మారుస్తుందని ఆశతో నూతన ప్రభుత్వానికి వినతి పత్రాలు పదిరోజుల క్రితం అంద జేశారు, ఫలితం లెక పోవడం తో ఆందోళన బాటలో పడ్డ మని,విధులు బహిష్కరణ చేశామని స్థానిక ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు ప్రకటనలో పేర్కొంటూ గురుకులాల్లో కూడా డీ, ఎస్, సి ద్వారా ఖాళీలు భర్తీ చేస్తామని ప్రకటించడంతో తమ ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని గురుకులం రూల్ అఫ్ పొజిషన్ కు వ్యతిరేఖంగా నియామకాలు జరిగితే తాము సుమారుగా 12 నుండి 16 సంవత్సరాలనుండి విధులు నిర్వర్తిస్తున్న వారికీ తీవ్ర అన్యాయం హరుగుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రస్తుతం విధుల్లో ఉన్నవారిని గురుకులం నిబంధన లను అనుసరిస్తూ రూల్ అఫ్ పొజిశాన్లో ఉపాధ్యాయ పోస్టులు వర్తింప జేయాలనీ డిమాండ్ చేస్తున్నారు, రాష్ట్ర వ్యాప్తంగా 1600 మంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి విధులు నిర్వర్తిస్తున్నామని పాలక ప్రభుత్వాలు కనుచుపు మేరకు కూడా వేతనాలు చెల్లించలేదని , ప్రభుత్వం స్పందించి గిరిజన గురుకులాల్లో 16 ఏళ్లుగా విధుల్లో ఉన్నవారిని రూల్ ఆఫ్ పొజిషన్ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చెయ్యాలని సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని 12 నెలలు వేతనం వర్తింప జేయాలనీ విధులు బహిష్కరణ చేసినట్లు తెలిపారు ప్రభుత్వం స్పందించకుంటే కుటుంబాలతో దసలా వారీగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు

# పాదయాత్ర చేస్తున్న జనసైనికులకు ఘన స్వాగతం, సత్కారం



**(నక్కపల్లి ప్రభాతవార్త)** జనసేన పార్టీ రాష్ట్ర అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐదు సంవత్సరాల పాటు సుభిక్షమైన పరిపాలన పేద బడుగు బలహీన వర్గాలకు అందించాలని కోరుతూ జన సైనికులు ఇరువురు పాదయాత్ర చేపట్టారు. విశాఖపట్నం మధురవాడ ప్రాంతానికి చెందిన ప్రశాంత్ ,జస్వంత్ ఇరువురు కలిసి ఈనెల 25వ తేదీన గుంటూరు జిల్లా మంగళగిరి జనసేన కార్యాలయం వరకు పాదయాత్ర చేపట్టారు. ఆ పాదయాత్ర నక్కపల్లి కి చేరుకునేసరికి టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు జనసేన పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నాని బాబు తోపాటు పలువురు జనసేన, బిజెపి, టిడిపి నాయకులు స్వాగతం పలికి వారిని సత్కరించారు. వారి పాదయాత్ర చివరి వరకు కొనసాగాలని వెంకటేష్ ఆకాంక్షించారు. సత్కరించిన వారిలో మాజీ సర్పంచ్ మీసాల ఉమామహేశ్వరరావు, కర్రీ వెంకట సత్యనారాయణ (కేవీ ),పెద్దిరెడ్డి రమేష్ ,టిడిపి జిల్లా నాయకులు దార్ల కృష్ణ, కొప్పిశెట్టి వీరబాబు, దేవవరపు లోవరాజు ,అల్లాడ తాతారావు ,సన్యాసిరావు, సీనియర్ కార్యకర్త రాము ,అడ్డూరి భూషణం, అల్లాడ పండు, జనసేన నాయకులు నడిగట్ల అప్పన్న తదితరులు ఉన్నారు.

# ఇన్క్రెడిబుల్ ప్లే స్కూల్ ప్రథమ వార్షికోత్సవం

**భీముని పట్నం (ప్రభాత వార్త):**





భీమునపట్నం మండలం తగరపువలస ఇన్క్రెడిబుల్ ప్లే స్కూల్ ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా స్కూల్ యాజమాన్యం నిర్వహించారు.. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ బోగేల కృష్ణ మాట్లాడుతూ తగరపువలస పరిసర ప్రాంతా లలో ఉన్న విద్యార్థులకు మంచి విద్యను అందిం చాలనే లక్ష్యంతో ఈ స్కూల్‌ను ప్రారంభిం చామని, ఏసీ క్లాస్ తరగతులు తో పాటు పరిశు భ్రంగా స్కూల్ ని ఉంచడం జరుగుతుందన్నారు. ప్రిన్సిపాల్ వాండ్రసి సతీష్ మాట్లాడుతూ విద్య తో పాటు సాంస్కృతిక కార్యమాలు నిర్వహిస్తూ, యాక్టివిటీ మెథడ్‌తో బోధన చేస్తున్నామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడతూ తక్కువ ఫీజులతో మంచి విద్యతో పాటు ఎటువంటి ఇబ్బంది లేకుండా కేర్ గా తమ పిల్లలును చూస్తున్నారు అని అన్నారు.. ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ నాయుడు గారు యొక్క మిమిక్రి తో అందరిని అలరించారు.అనంతరం చిన్నారులతో కేక్ కట్ చేయించి వారికి జ్ఞాపికలను అందించారు.ఈ కార్యక్రమం లో టీచర్స్ సౌజన్య, కోమలి మరియు సాయి రవీంద్ర స్కూల్ టీచర్స్ పేరెంట్స్ పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపునకు వైద్యాధికారులకు శిక్షణ



**మధురవాడ (ప్రభాతవార్త)** కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు జిల్లాలోలని అన్ని పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాదికారులకు డాక్టర్ పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి అద్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో శనివారం ఒకరోజు శిక్షణిచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డా.పి.జగదీశ్వర రావు వారు మాట్లాడుతూ ఈ ఎల్‌సిడిసి (లెప్రసీ కేసు డిటెక్షన్ కంట్రోల్) ప్రోగ్రాం లో మొదటి విడతలో బాగంగా 73 కేసులు గుర్తించామన్నారు. ఈసారి అన్ని కేంద్రములలో పకడ్బందీగా సర్వే చేసి కేసులు గుర్తించాలన్నారు. ఈ సర్వే లో క్షేత్ర స్థాయి సిబ్బందిని వినియోగించుకుని ఖచ్చితమైన కేసులను గుర్తించాలని తెలిపారు. తదుపరి డా.పూర్ణేంద్ర బాబు, జిల్లా లెప్రసీ, టి.బి., ఎయిడ్స్ అధికారి వారు వైద్యాధికారులకు కుష్టు వ్యాధిపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా (పిపిటి) శిక్షణిచ్చారు. ఈ సందర్భంగా డా. పూర్ణేంద్ర బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డా.కె.సత్యవేణి, డిస్ట్రిక్ట్ న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్, శ్రీ సురేష్, పిఎంఒఎస్, డిపిఎంఒఎస్‌కార్యాలయ సిబ్బంది మరియు శ్రీ నాగభూషణం, ఎంపిహెచ్ఇఒ పాల్గొన్నారు.

# కార్యకర్తలకు ఆత్మీయ పలకరింపు

**హెూం మంత్రి వంగలపూడి అనిత.**



**(కోటవురట్ల - ప్రభాతవార్త )** కోటవుట్ల మండలంలో శనివారం రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత తెలుగు తమ్ముళ్లను ఆత్మీయంగా పలకరించారు. శాసనసభాపతి శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు ని కలిసేందుకు వెళుతున్న హెూం మంత్రి అనితను కోటవురట్ల తెలుగు తమ్ముళ్లు మార్గ మధ్యలో ఆపి హెూం మంత్రిని పలకరించారు. ఈ కార్యక్రమంలో కోటవురట్ల మండల అధ్యక్షుడు జానకి శ్రీను, అనకాపల్లి వాణిజ్య విభాగ కార్యదర్శి సుంకర బాబ్జి, ఎంపీటీసీ సూర్యారావు, కాకర కుమార్, పార్టీ సీనియర్ నాయకులు వరహాలరావు, మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్**



**పాడేరు, జూన్29,ప్రభాతవార్త:** గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ శనివారం ఆదేశాలు జారీ చేసారు. గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై ప్రధానోపాధ్యాయులు, డిప్యూటీ వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని చెప్పారు. సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థులకు ఎటువంటి అనారోగ్య సమస్య తలెత్తినా వెంటనే ఆసుపత్రిలో చేర్పించి తగిన వైద్యం అందించాలని స్పష్టం చేసారు. ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరాలు నిర్వహించడానికి అవసరమైన కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు.అవసరమైన అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. రక్తహీనత, చర్మ వ్యాదులతో బాధపడేవారికి ప్రత్యేకమైన వైద్య సేవలు అందించాలని చెప్పారు. సహాయ గిరిజన సంక్షేమాధికారులు, గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు విధిగా క్షేత్ర పర్యటనలు చేసి నిరంతరం ఆశ్రమ పాఠశాలలను సందర్శించాలని చెప్పారు. విద్యార్థులను ఆసుపత్రికి తరలించి వైద్యం అందించినపుడు తప్పని సరిగా ఒక ఉపాధ్యాయుడు లేదా డిప్యూటీ వార్డెన్ వెంట వెళ్లాలని అన్నారు. అనారోగ్యంతో బాధపడే విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని పేర్కొన్నారు. ఆశ్రమ పాఠశాలలక తనిఖీకి వచ్చినపుడు ఫిర్యాదులు వస్తే ఉపేక్షించనన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ సక్రమంగా అమలు చేయాలని చెప్పారు.

# ప్రభుత్వాలు మారుతున్న మారని గిరిజనుల బతుకులు

**గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు**



**గూడెంకొత్తవీధి జోన్ 29 ప్రభాతవార్త :** పాలకులు మారుతున్న ప్రభుత్వాలు మారుతున్న మారుమూల గిరిజన ప్రాంత ప్రజల బ్రతుకులు మారడం లేదని గాలికొండ ఎంపీటీసీ ఆంపురంగి బుజ్జిబాబు అన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో నేటికీ కనీస మౌలిక సదుపాయాలు నోచుకోని గ్రామాలు అనేకం ఉన్నాయని పాలకులకు ఈ దుస్థితి అంతుపట్టదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మారుమూల ప్రాంతాలలో రహదారుల సౌకర్యం లేకపోవడంతో అత్యవసర అనారోగ్య పరిస్థితులలో ఆసుపత్రులకు చేరలేక ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో అధికారులు ప్రజా ప్రతినిధులు సమస్యలపై దృష్టి సారించి కనీస మౌలిక సదుపాయాలు కల్పించే ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనైనా మారుమూల ప్రాంతాల అభివృద్ధి సాధ్యపడుతుందేమోనని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ : ఎంపీడీఓ



**ముంచంగిపుట్టు జూన్ 29 ప్రభాతవార్త** జూలై 1 2 తేదీల్లో ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేస్తామని ఎంపీడీవో కిరణ్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బందితో ఇంటి వద్దకే వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తామన్నారు. పింఛన్ దారులు ఈ విషయాన్ని గమనించి ఇంటి వద్ద అందుబాటులో ఉండి పింఛనుదారులు సిబ్బందికి సహకరించాలని ఎంపీడీవో కోరారు. ఎన్టీఆర్ భరోసా పేరుతో పింఛన్ సొమ్ము రూ.4000 వేలతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గత మూడు నెలలకు 3000వేల రూపాయలతో కలిపి మొత్తం రూ.7000 చొప్పున మండలంలో 23 పంచాయితీల్లో 6319 మంది పింఛన్ దారులకు పంపిణీ చేస్తామన్నారు. పింఛన్ల పంపిణీ కింద ముంచంగిపుట్టు మండలంలో 4.4 కోట్లు నగదు పంపిణీ చేయనున్నట్టు ఎంపీడీవో కిరణ్ కుమార్ తెలిపారు.

# కనుల పండుగగా కోదండరాముడి తృతీయ వార్షిక కల్యాణం...

**మూడు రోజులు సాగిన కళ్యాణ మహోత్సవం - పంచామృత స్నానం..శ్రీ పుష్పయాగం.. సీతమ్మకు సారె**







**గొలుగొండ, జోన్ 29 ప్రభాతవార్త** :అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం జానకిరాంపురం లో కొలువై ఉన్న శ్రీ కోదండరామస్వామి వార్షిక కళ్యాణం కనుల పండుగగా జరిగింది. 2021లో విగ్రహ ప్రతిష్ట నాటినుండి ఈ ప్రాంతంలో విరాజిల్లుతున్న శ్రీ కోదండరామ స్వామి కళ్యాణం ప్రతి ఏడాది దే దివ్య మానంగా నిర్వహిస్తూ వస్తున్నారు. తృతీయ వార్షికోత్సవ కళ్యాణం లో భాగంగా ముందు రోజు లక్ష్మివారం స్వామివారి బ్రహ్మోత్సవం, శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శనివారం పంచామృత స్నానం, శ్రీ పుష్పయాగం సీతమ్మవారికి సారే, మూడు జిల్లాల నుండి భక్తులు తరలివచ్చి కళ్యాణం లో పాల్గొని తరించారు ఎంతో వైభవంగా నిర్వహించిన కళ్యాణంలో కళ్యాణం చేసుకునే జంటలు కూడా పాల్గొని కళ్యాణం జరిపించారు. తృతీయ వార్షికోత్సవం ఆకాశమంత పందిరి భూదేవంతం మండపంలో కోదండరాముడు సతీసమేతంగా కొలువై కళ్యాణ రాముడు గా భక్తులకు దర్శనమిచ్చారు. వార్షిక కళ్యాణంగా గత మూడు సంవత్సరాలుగా నిర్వహించుకొస్తున్న గ్రామ ప్రజలు కోదండరాముడికి వైభో గంగా కళ్యాణం జరిపించారు. ఉమ్మడి విశాఖ జిల్లా తూర్పుగోదావరి జిల్లా పశ్చిమగోదావరి జిల్లాల నుండి కూడా దాతలు భక్తులు తరలివచ్చారు కళ్యాణం తిలకించేందుకు మండలాల నుండి గ్రామాల నుండి భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి వీక్షించారు భారీ అన్న సమరాధన ఏర్పాటు చేసి వచ్చిన భక్తులకు ప్రసాదంగా అందించారు. విగ్రహ దాతలు మంచాల సోవన్న దొర, బత్తుల తాతారావు వారి వారసులు రమేష్, ఉత్సవ విగ్రహాలు అందించిన కోలా లక్ష్మీనారాయణ దంపతులు తూర్పుగోదావరి జిల్లా నుండి తరలి వచ్చారు అలాగే ఆలయ నిర్మాణంలో సహాయ సహకారాలు అందించిన దాతలు ప్రతి ఒక్కరికి ఆహ్వానం పలికి సన్మానం గావించారు. తృతీయ వార్షికోత్సవం జానకిరాంపురం గ్రామ ప్రజలు సంయుక్తంగా పెద్దలు మహిళలు ఏ కష్టంగా నిర్వహించారు. ఇంతటి మహత్తర కార్యక్రమానికి స్ఫూర్తిగా నిలిచిన నెల్లిపూడి సూరిబాబు కుమారి దంపతులను జానకిరామ్ పురం యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు.

# అమ్మవారిని దర్శించుకున్న రంపచోడవరం ఎమ్మెల్యేమిరియాల శిరీషదేవి



**పాడేరు,జూన్29,ప్రభాతవార్త:** అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన మిరియాల శిరీషదేవి కుటుంబసమేతంగా శనివారం పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న ఎన్డీఏ కూటమి తెదేపా జనసేన బిజెపి నాయకులు పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన ఎమ్మెల్యే శిరీష దేవి తన భర్త భాస్కర్,కుటుంబ సభ్యులను పూర్ణకుంభంతో ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు.తొలి సారి అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన ఎమ్మెల్యే దంపతులకు శాలువా కప్పి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేనన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య సేవలపై ఆరా తీసిన జిల్లా కలెక్టర్ ఎ. ఎస్ దినేష్ కుమార్:




**పాడేరు,జూన్29,ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన రెండు రోజులకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని జిల్లా కల్టెర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ సందర్శించారు. మొదటిరోజు విలేఖరుల సమావేశంలో విద్యా, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని ప్రకటించారు. అదే విధంగా స్థానిక పెద్దాసుపత్రిని శనివారం సందర్శించి అత్యవసర వార్డు, డయాలసిస్ విభాగం, జనరల్ మెడిసిన్ వార్డు, జనరల్ మెడిసిన్ స్త్రీల వార్డు, ఆర్థోపెడిక్ వార్డు, స్పీచ్ థెరిఫీ, డీ అడిక్షన్ గది, మరుగుదొడ్లను పరిశీలించారు. ఆసుపత్రిలోని ప్రతీ వార్డువలలోను పర్యటించారు. వార్డులలో ఉన్న రోగులతో మాట్లాడి అక్కడ అందిస్తున్న వైద్య సేవలు, భోజన సదుపాయాలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. పాడేరు మండలం గొందూరు కాలనీకి చెందిన సాయి సుశాంత్ (7) తక్కువ బరువుతో ఉన్నాడని తల్లి చెప్పగా పిల్లాడిని పైకి ఎత్తి బరువు చూసారు. మంచి పోషకాహారం అందించాలని సూచించారు. సుశాంత కెసీటును పరిశీలించి వైద్య సేవలుపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆర్థోపెడిక్ వార్డులో అనంతగిరి మండలం కాంగుపుట్టు గ్రామానికి చెందిన వంతాల కొండబాబును పరామర్శించారు. ఉదయం అల్పాహారం ఏమిటి పెట్టారని, అల్పాహారం ఎలా ఉంది రుచిగా ఉందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఓపి లో ఉన్నరోగులతో ముచ్చటించి ఎక్కడ నుండి వచ్చారని అడిగి తెలుసుకున్నారు. అసుపత్రి కార్పోరేట్ స్థాయిలో ఉందని కితాబిచ్చారు. స్టాఫ్ నర్సులకు, నర్సింగ్ సిబ్బందికి మూడు నెలలు జీతాలు రావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకుని రావడంతో ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# బడిఈడు పిల్లలను బడిలో చేర్పించండి : ఎంఇఒ మీనాక్షి

**ఎలమంచిలి ప్రభాత వార్త జూన్ 29:**





ఎలమంచిలి పట్టణంలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి వై మీనాక్షి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో మండలంలో గల అన్ని ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు ఈ సమావేశంలో బడికి పోదాం కార్యక్రమం నిర్వహణ మధ్యాహ్న భోజన పథకం , పీ ఎం పోషణ బేస్ లైన్ టెస్ట్, స్టూడెంట్ కిట్స్ పంపిణీ, టీఎంఎఫ్ నిర్వహణ పాఠశాల అకాడమిక్ విషయాలు వంటి అంశాల మీద ప్రధానోపాధ్యాయుల కు ఎంఈఓ వివరించారు అంశాల మీద పూర్తిస్థాయి చర్చ నిర్వహించారు. పదవి విరమణ పొందిన రిటైర్డ్ ఉపాధ్యాయులను సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు సిఆర్పిలు ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

# మా గ్రామం ఉందని పట్టించుకోండి మహాప్రభో!!

మెంటాడ, జూన్ 29 ప్రభాతవార్త :



మండలంలో జగన్నాథపురం పంచాయతీ ఆనుకుని ఉన్న చంపావతి నది పొర్లిగెడ్డ చినుకు పడితే ఎటు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడుతుంది గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు అనారోగ్యానికి గురైన, కళాశాలకు, పాఠశాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఈ నది ప్రమాదస్థాయిలో అప్పుడప్పుడు ప్రవహిస్తుంది. ఇక్కడ ఒక గ్రామం ఉందని పట్టించుకోరా అని అక్కడ ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. చినుకుపడితే ఎటు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడుతుంది కనీసం ఆర్.అండ్.బి నుంచి జగన్నాథపురం ఊర్లో వరకు కనీసం గ్రావెల్ రోడ్డు అయినా వేస్తేనే ప్రజలు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కనీసం గ్రావెల్ రోడ్డయినా ఏర్పాటు చేసి గుంతలలో గొయ్యిలు కప్పుతారని ఆయా గ్రామ ప్రజలు ఆశపడుతున్నారు.

# మంత్రి సంధ్యారాణికి పాలకవర్గం అభినందనలు

సాలూరు, జూన్ 29 ప్రభాతవార్త :



సార్వత్రిక ఎన్నికలు జరిగిన అనంతరం మున్సిపల్ పాలకవర్గం మొదటిసారిగా కౌన్సిల్ సమావేశం నిర్వహించగా రాష్ట్ర స్త్రీశిశు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు శనివారం ఉదయం జరిగిన సమావేశంలో సంధ్యారాణికి చైర్పర్సన్ ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్ దీప్తి, కౌన్సిలర్లు సాదరంగా ఆహ్వానం పలికి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. అనంతరం అందరి వద్దకు మంత్రి వెళ్లి పరిచయం చేసుకున్నారు. వైస్ చైర్మన్ అప్పలనాయుడు, రాపాక మాధవరావు, గిరి రఘు, గొర్లె జగన్ వెంకటరమణ, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

**అధికారులకు వార్నింగ్ :**

సాలూరు మున్సిపాలిటీ ఒకప్పుడు జాతీయస్థాయిలో మంచి పేరు తెచ్చుకుందని ఇప్పుడు చూస్తే కనీసం పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వలేని దౌర్భగ్యస్థితిలో ఉందని మంత్రి సంధ్యారాణి అన్నారు. కనీసం సామాజిక మరుగుదొడ్లు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అధికారులు, పాలకవర్గం చోద్యం చూస్తుందన్నారు. ఇకపై ఇలాంటివి సాగవని అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే యాక్షన్ గట్టిగా ఉంటుందని మంత్రి సంధ్యారాణి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

గరివిడి, జూన్ 29 ప్రభాతవార్త :



విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయ విద్యార్థుల విద్యా వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ డాక్టర్ జి.వి.రమణ అన్నారు. ప్రణాళిక బద్దంగా చదివి విద్యలో లక్ష్యాలను చేరుకోవాలని ఆయన సూచించారు. స్థానిక పశువైద్య కళాశాలలో అసోయేషన్ డీన్ డాక్టర్ మక్కేన శ్రీను అధ ్యక్షతన విద్యార్థులు వసతి గృహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాఇ. వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రొఫెసర్ రమణ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో ప్రావీణ్త సాధించి దేహ దారుడ్యాన్ని పెంపొంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల వంశదార అనే కళాశాల మ్యాగజైన్ ఇతోధికంగా తోడ్పడుతుందన్నారు. కళాశాల సమాచారం, విద్యార్థుల వివిధ రంగాల్లో సాధించిన అంశాలు, వ్యాసాలు ఇతర సాహిత్య రచనలుకి వంశదార వేదికగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విదాత్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల హావభావాలతో నటించిన నృత్య రూపకాలు సబికులను మంత్ర ముగ్దులను చేశాయి. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి డిఎస్పీ ఎ.ఎస్.చక్రవర్తి, పనునల శాఖ జెడి డి.బి నాగార్జున, అవింతీస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర వి.జాషువా జయప్రసాద్, తదితరులు ఆపల్గొన్నారు. వివిద విబాగాల్లో విజేతలకు ఆహుతులు బహుమతులు అందజేశారు.

# మొదటి రోజు 90 శాతం పింఛన్ల పంపిణీ జరగాలి

విజయనగరం, జూన్ 29 ప్రభాతవార్త ప్రతినిధి :



అత్యంత ప్రతిష్టాత్మకంగా పెంచిన పింఛన్లను ప్రభుత్వం జూలై నుంచి పంపిణీ చేస్తున్నందున పింఛన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు. 1వ తేదీన ఉదయం 6 గంటలకే పంపిణీ కార్యక్రమం ప్రారంభించాలని సూచించారు. మొదటి రోజున 90 శాతం పైగా పంపిణీ జరగాలన్నారు. శనివారం కలెక్టర్ వెబెక్స్ ద్వారా పంపణీ ఏర్పాట్లపై ఎంపిడిఓలతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 50 నుంచి 60 మంది లబ్దిదారులకు ఒక అదికారిని కేటాయించడం జరిగింది, బయోమెట్రిక్ విధానంలో ఏడు వేల రూపాయల నగదును లబ్దిదారులకు అందించి వారి వద్ద నుంచి రశీదులు పొందాలని సూచించారు. పాత పింఛన్ పుస్తకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించరాదని, అలా వినియోగించినా సంబందిత ఎంపిడిఒపై చర్యలు తీసుకోడం జరుగుతుందని స్పష్టం చేశారు. పింఛన్‌తో పాటు సిఎం లేఖను కూడా లబ్దిదారులకు అందించాలని తెలిపారు. వెల్ఫేర్ అసిస్టెంట్‌కు, పంచాయతీ సెక్రటరీలకు పింఛన్ పంపిణీపై ఎంపిడిఒలు ప్రభుత్వ నిబంధనలను వివరించి అవగాహన కలిగించాలన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొట్టమొదటి కార్యక్రమం కాబట్టి ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు.

# లోక్ అదాలత్ ద్వారా 63 కేసులు పరిష్కారం

శృంగవరపుకోట, జూన్ 29 ప్రభాతవార్త :



ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి ప్రాంగణంలో జూనియర్ సివిల్ జడ్జి, మండలం న్యాయసేవా కమిటీ చైర్మన్ సబ్బవరపు వాణి అధ్యక్షతన శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. లోక్ అదాలత్ ద్వారా మొత్తం 63 కేసులను రాజీ పరిష్కారం చేశారు. వీటిలో సివిల్ కేసులు రెండు పరిష్కారం చేయడం జరిగింది. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులను పరిష్కరించడంలో సహకరించిన న్యాయవాదులను ఈ సందర్భంగా న్యాయమూర్తి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ సివిల్ కేసులలో రాజీ అవడం ద్వారా వాయిదా చెల్లించిన కోర్టు ఫీజును తిరిగి వాపస్ పొందడం జరుగుతంఉదని తెలిపారు. లోక్ అదాలత్‌కు ఎస్.కోట న్యాయవాదులు సంఘం అధ్యక్షుడు జి.సూర్యదేముడు కార్యదర్శి బి.సత్యనారాయణ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు మండలాల ఎంపిడిఒలతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే

లక్కవరపుకోట, జూన్ 29 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో గల ఎంపిడిఓ కార్లాయంలో శనివారం ఎస్.కోట నియోజకవర్గలోని ఐదు మండలాల ఎంపిడిలతో ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి సమావేశమయ్యారు. సీఎం నారా చంద్రబాబునాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని పెంచిన పింఛన్లను ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం జులై ఒకటో తేదీన పంపినీ చేస్తున్నందున సచివాల సిబ్బంది ప్రభుత్వ ఉద్యోగులు తెలుగుదేశం నాయకులని క్యాడర్‌ని బాగస్వామ్యం చేసుకుని పింఛన్ల కార్యక్రమం సజావుగా జరిగేలా చూడాలని పింఛన్ల కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని ఐదు మండలాల ఎంపిడివోలను ఆదేశించారు. ఈ కార క్రమంలో మంల పార్టీ అధ్యక్షుడు చొక్కాఉల మల్లునాఉడు, మాజీ ఎంపిపి కొల్లి రమణమూర్తి, మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, ఖాసాపేట సర్పంచ్ కోళ్ళ భూపాలనాఉడు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన కాలువ పనులు చేయించి సాగునీరు అందించండి

బలిజిపేట, జూన్ 29 ప్రభాతవార్త :



ఖరీఫ్ సీజన్ అసన్నం కావడంతో పెద అంకలం ఆనకట్టు ప్రదాన కాలువ ద్వారా రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కాలువ దా ్వరా సాగునీరందించాలని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. మండలంలో సువర్ణముఖి నదిపై ఉన్నటువంటి పెద అంకలాం ఆనకట్టు, కాలువ పరిస్థితి ఆయన శనివారం క్షత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. ప్రదాన కాలువల్లో అనేకమైన సమస్యలు ఉన్నాయని పనుకువలస, అరసాడ, బలిజిపేట,పలగర గ్రామానికి చెందిన తెలుగు దేశం కార్యకర్తలు ఆయన దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా అనకట్టు వద్ద ఉన్న పరిస్థితి ప్రదాన కాలువలలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలపై ఇరిగేషన్ అధికారులతో చర్చించడం జరిగింది. ఈయనతో పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనారోగ్యం కారణంగా స్వర్గస్తులైన నడుపూరు చిన్నంనాయుడు

రామభద్రపురం, జూన్ 29 ప్రభాతవార్త :



మండలంలో మామిడివలస గ్రామంలో గల తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు నడుపూరు చిన్నంనాయుడు గత నాలుగు రోజులు కిందట అనారోగ్యం కారణంగా స్వర్గస్తులయ్యారు. శనివారం మామిడివలసలో వారి కుటుంబ సభ్యులకు మండల ముఖ్య నాయకులతో కలిసి పరామర్శించారు. వారి కుటుంబీకులకు ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, ఎంపిపి కరణం విజయబాస్కరరావు, పార్టీ పెద్దలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు అరికట్టాలి

విజయనగరం, జూన్ 29 ప్రభాతవార్త ప్రతినిధి :



మలేరియా, డెంగ్యూ, డయేరియా తదితర సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా అరికట్టేందుకు అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్‌ఫర్సన్ మజ్జి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. స్థాయి సంఘ సమావేశాలు జడ్పీ సమావేశ మండలంలో శనివారం జరిగాయి. 1,2,3,4,7వ స్థాయి సంఘ సమావేశాలు జడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు అద్యక్షతన, ఐదవ స్థాయి సంఘ సమావేశం ఈ సంఘ చైర్‌పర్సన్ ఎస్.శాంతికుమారి అధ్యక్షతన అరవ స్థాయి సంఘ సమావేశం చైర్మన్ కొరజన్ని సింహచలం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబందించిన అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ముందుగా వైద్యశాఖపై సమీక్ష భాగంగా సీజనల్ వ్యాధులను అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై చర్చ జరిగింది. సాదారణంగా ఏ ప్రాంతంలో ఎక్కువగా సీజనల్ వ్యాధులు విజృంభిస్తాయో, ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ముందుస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను జడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు ఆదేశించారు. ముఖ్యంగా మలేరియా వ్యాప్తి చెందే గిరిజన ప్రాంతాల్లో దోమల నివారణ చర్యలను వెంటనే ప్రారంభించాలన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించి కాలువల్లో మురుగునీరు లేకుండా చూడాలని దోమల నివారణ మందులు పిచికారి చేయడంతో పాటు, ఫాగింగ్ చేపట్టాలని చెరువులు, మురికి గుంటల్లో గంబూషియా చేపపిల్లలను వేయాలని సూచించారు. అల్లూరి జిల్లాలోని అనంతగరి మండలంలో ఎక్కువగా మలేరియా ఉందని, ఆ ప్రాంత అధికారులను కూడా అప్రమత్తం చేయాలని సూచించారు. బాడంగి, గజపతినగరం, మక్కువ జడ్పీటీసీ సభ్యులు తమ ప్రాంతంలోని సమస్యలు వివరించారు. వర్షాలు సక్రమంగా కురుస్తున్నందున రైతులు విత్తనాలకు, ఎరువులకు ఇబ్బంది పడకుండా చూడాలని వ్యవసాయాధికారులను చైర్మన్ ఆదేశించారు. ముందుగానే విత్తనాలు, ఎరువులను తరలించి, ఆర్‌బికెల్లో, గొడౌన్లలో రైతులకు పంపిణీ చేసేందుకు వీలుగా అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ సురేరష్‌బాబు, జడ్పీటీసీ సీఈఒ శ్రీధర్‌రాజు, డిప్యూటీ సీఈఒ రాజకుమార్, రెండు జిల్లాల జడ్పీటీసీ సభ్యుడు, కమిటీ మెంబర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన గొంపకృష్ణ

శృంగవరపుకోట, జూన్ 29 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి చంద్రబాబును శనివారం అమరావతిలో రాష్ట్ర టీడీపీ పార్టీ అధికార ప్రతినిధి యువ నేత గొంపకృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. జరిగిన ఎన్నికల్లో ఎస్.కోట నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే లలితకుమారి గెలుపుకు అహర్నిశలు కృషి చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గొంపకృష్ణను అభినందించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రిని కలిసిన ముల్లు

చీపురుపల్లి, జూన్ 29 ప్రభాతవార్త :



విజయనగరం జిల్లా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు గౌరవ ప్రధంగా శనివారం బీసీసెల్ అధ్యక్షుడు ముల్లు రమణ కలిశారు. అనంతరం ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి దుర్గారావు, బూరాడ మురళి, ఆకోశ్ సాయి, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడిచేసిన వారిపై కేసు నమోదు

గరుగుబిల్లి, జూన్ 29 ప్రభాతవార్త :



మండలంలోని శివ్వాం గ్రామంలో దళితులపై దాడి చేసిన పెత ్తందారులను వెంటనే అరెస్టు చేయాలని దళిత యువసేన సంఘ సభ్యుడు పొట్నూరు రమేష్, మెరక రమణమూర్తి, జి. రవికుమార్ అన్నారు. దళితులు సాగు చేస్తున్న భూమిని ఉద్దేశ పూర్వకంగా కాజేయాలని తప్పుడు పత్రాలతో దళితుల భూమిని స్వాదీనం చేసుకోవాలన్న నెపంతో దళిత రైతులపై, మహిళలపై శివ్వాం గ్రామానికి చెందిన పెత్తందారులు విచక్షణ రహితగా కొట్టి గాయపరిచారన్నారు. కులం పేరుతో దూషించిన వారిని అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. శనివారం దళిత వాడను సందర్శించి అక్కడ జరిగిన సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. దళితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ల్లో 50 కేసులు రాజీ

చీపురుపల్లి, జూన్ 29 ప్రభాతవార్త :



జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు 50 కేసులను రాజీపరిచినట్లు జూనియర్ సివిల్ జడి జ వై.హేమలత పేర్కొన్నారు. చీపురుపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జూనియర్ సివిల్ జడి జ మండల లీగల్ కమిటీ చైర్మన్ వై.ప్రేమలత పాల్గొని రాజీ యాబై కేసులు రాజీ చేశారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు టి.వి.వి శ్రీదేవి, అసియా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ, న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# పీజి సెట్ ఫలితాల్లో గాయత్రికి స్టేట్ ప్రథమ ర్యాంకు

గుర్ల, జూన్ 29 ప్రభాతవార్త :



పీజీసెట్ ఫలితాల్లో గొలగాం గ్రామానికి చెందిన కరిమిజ్జి గాయత్రి స్టేట్ ప్రథమ ర్యాంకు సాధించింది. శనివారం విడుదలైన పీజీ పలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గాయత్రి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. తల్లిదండ్రులు రామునాయుడు, ఆదిలక్ష్మి, వ్యవసాయ కూలీలుగా జీవనోపాధి సాగిస్తున్నారు. రాష్ట్రంలో ప్రథమ రా ్యంకు సాధించడంతో గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాఇయ. ఈ సందర్భంగా గాయత్రి మాట్లాడుతూ తమ తల్లితండ్రులు ప్రోత్సహం, గురువులు తర్ఫీదు పట్టుదలతో చదవడం వల్ల తనకు ర్యాంకు సాధించినట్లు తెలిపింది.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# అశీలపాట వాయిదా

గజపతినగరం, జూన్ 29 ప్రభాతవార్త :



పురిటిపెంట గ్రామ పంచాయతీ రోజువారి మార్కెట్ వసూలు గాను శనివారం మద్యాహ్నం పంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఆశీలు పాట వాయిదా పడింది. ఈవోపిఆర్‌డి జనార్ధనరావు, పంచాయతీ కార్యదర్శి జనార్ధనరావు సర్పంచ్ విజయలక్ష్మి సమక్షంలో చేపట్టిన ఈ అశీల వేలం పాటలో 9 మంది పాటదారులు పాల్గొన్నారు. ప్రభుత్వ నిర్దేశిత ధర రెండు లక్షల 60 వేల రూపాయలు కాగా, పాటదారుడు గొర్లె బంగారునాయుడు ఒక లక్ష 55 వేల రూపాయలు పాట పాడారు. ప్రభుత్వ నిర్దేశిత ధర కన్నా తక్కువ కావటంతో వచ్చే నెల నాలుగో తేదీకి వేలం పాటను అధికారులు వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మండల సురేస్, పిఎసిఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ పాల్గొన్నారు.

# అంగన్వాడీ సమస్యలు మంత్రి సంధ్యారాణి దృష్టికి

సాలూరు, జూన్ 29 ప్రభాతవార్త :



సాలూరు అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్వాడీ లీడర్స్ అంగన్వాడీ సమస్యలను రాష్ట్ర స్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి దృష్టికి తీసుకెళ్ళారు. శనివారం ఉదయం మంత్రి నివాసం వద్దకు వెళ్ళి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీ సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఆమె సమ్యసలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఏపీ అంగన్వాడీ ఉద్యోగుల యూనిన్ అధ్యక్షురాలు బలగ రాధ, కార్యదర్శి సత్యవతి వరక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేద్దా ప్రగతి సాదిద్దాం -ఎమ్మెల్యే

## పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే చేసిన మీకు రుణపడి ఉంటా : బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి, జూన్ 29 ప్రభాతవార్త :



బొబ్బిలి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన)మండల సాధారణ సర్వసభ్యసమావేశంలో ఎక్స ఆఫీషియో సభ్యునిగా సమావేశంకు హజరయ్యాను. ఈసందర్భంగా ఆయనకు మండలపరిషత్ కార్యలయంలో అపూర్వస్వాగతం లభించింది . మండల పరిషత్ కార్యాల యంలో ఎంపిపి లక్ష్మి, వేణుగోపాలనాయుడు సాదర స్వాగతం పలికి పుష ్పగుచ్చాలను అందజేసి శాలువతో తో సన్మానించారు. ఈసన్మాంతో బేబినాయన తబ్బిఉబ్బియ్యారు. అభిమానులు సర్పంచులు, ఎంపిటీ సులు, అధికార్లు , ప్రజా ప్రతినిధులు , ఘణంగా సన్మానించారు.అనంతరం బేబినాయన మాట్లాడుతూ నన్ను స్థాయిలో ఉంచారంటే పార్టీలకు అతీతంగా నన్ను ఈస్థాయికి తెచ్చారని మీకు నావంతు అభివృద్ధి శతవిధాలు కృషిచేస్తానని బరోషా ఇచ్చారు.ఇంకొక రోజును చేసి నియోజకవర్గ స్థాయిలో అన్ని శాఖలతో సమావేశం ఏర్పాటు చేద్దాం సమస్యలుపై పరిస్కారంకు కృషి చేద్దామని అన్నారు.

### పూర్వజన్మపుణ్యమో నన్ను ఇంతవాడిని చేసారు.బేబినాయన

బొబ్బిలి మున్సిపల్ సర్వసభ్యసమావేశంలో ఎక్స్ఆఫీషియో సబ్యునిగా ప్రమాణం చేసారు.అనంతరం చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు,అద్యక్షతన ఆయ మాట్లాడుతూ గతంలో నేను మున్సిపల్ చైర్మన్‌గా చేసినపుడు చావు బ్రతుకులకు దగ్గరయ్యానని అప్పేడ మీఅందరి ఆశ్సీలుతో ఆరోగ్యవంతునిగా అయ్యానని , పార్టీలకు అతీతంగా నియోజకవర్గ బొబ్బిలి పట్టణ ప్రజలు నన్ను ఎమ్మెల్యేగా అత్యదిక ఓట్లుతో గెలింపించారని మీకు నేను పార్టీలకుఅతీతంగా అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. ముఖ్యంగా తాగునీరు, ప్రజార్యోగం పై అన్నిశాఖలు సమన్వయం తో పని చేసి పట్టణకు మంచిపేరు ప్రఖ్యాతులు తీసుకు రావడానికి మీఅందరి కృషిఅవుసరం అని అన్నారు.ఈసందర్భంగా కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు మాట్లాడుతూ జనరల్‌ఫండ్‌నుండి పెద్దమొత్తంలో బఖచ్చుచేయడం గతంలో పనులు చేయని కాంట్రాక్టర్‌కే మళ్ళీపనులు అప్పచెప్పడంపై టిడిపి ఆక్షేపించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్‌కమీషనర్ రామలక్ష్మి,అధికార్లు సాల్గొన్నారు.మండలపరిషత్‌కార్యలయంలో ఎంపిడిఓ రవికుమార్ ఎడి మజ్జి శ్యామ్ సుందర్, ఈఓ ఆర్‌డిఅల్లు బాస్కరావు, సర్పంచ్‌లు ,ఎంపిటీసిలు పాల్గొన్నారు.

# కబ్జా దారులు ఎంతటి వారైనా ఉపేక్షించకండి : ఎమ్మెల్యే

పార్వతీపురం, జూన్ 29 ప్రభాతవార్త :



లంకెల చెరువు, వరహాలగెడ్డపై ఉన్న అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర అధికారులను ఆదేశించారు. శనివారం నాడు ఆయన లంకెల చెరువును, వరహాలగెడ్డను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబ్జాదారులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చర్యలు తప్పవన్నారు. ఇంతవరకు గత పాలకుల అండదండలతో అధికారుల చేతివాటం సహాయ సహకారాల జరిపినా ఎన్నో కోట్ల రూపాలు ప్రభుత్వ స్థలాలు చెరువులు కాలువ గట్టు ప్రాంతాలు అన్యాక్రాంతం కాగా వాటన్నింటినీ వెలికి తీసి ప్రభుత్వ పరం చేస్తామని ఆయన అన్నారు. పార్వతీపురం మండలం బాలగోడబ పంచాతీ పరిధిలోని సర్వే నెంబర్ 20లో ఉన్నటువంటి లంకల చెరువు విస్తీర్ణం 50 ఎకరాల పైబడి రికార్డుల్లో ఉండగా ప్రస్తుత వాస్తవ పరిస్థితిని ఎమ్మెల్యే పరిశీలించారు. చెరువు ప్రస్తుతం ఉన్న విస్తీర్ణంలో అందులో ఏ మేరకు అక్రమణదారుల చేతిలో ఉంది ఎంతవరకు ప్రభుత్వ అధీనంలో ఉంది అక్రమించుకున్న చెరువు బాగంలో ఏఏ కట్టడాలు చోటుచేసుకున్నాయి వాటి పత్రాలు నిర్మానాలు చేపట్టిన యజమానులు వివరాలు పూర్తిస్థాయిలో సర్వే చేసి పొందుపరచాలని రెవెన్యూ అధికారులను సర్వే సిబ్బందిని ఆదేశించారు. పై కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఇన్‌స్పెక్టర సర్వే సిబ్బంది రెవెనూ ్య సిబ్బందితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు బర్నాల సీతారాం కౌన్సిలర్ సభ్యుడు బోను చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరంలో అక్టోబర్‌లో ఎపిటిఎఫ్ 80 వసంతాల వేడుకలు

## ఉపాధ్యాయులు తరలి రావాలి -సంఘం రాష్ట్ర నాయకుల విజ్ఞప్తి

నెల్లిమర్ల, జూన్ 29 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938) 80 వసంతాల వేడుకలు, 20వ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయనగరంలో ఈ ఏడాది అక్టోబరులో నిర్వహించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఎ.సదాశివరావు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.ఈశ్వరరావు,రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ రాచర్ల చిన్నకృష్ణ వెల్లడించారు. నెల్లిమర్లలో శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని వారు నెల్లిమర్లలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎపిటిఎఫ్ వేడుకలను విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలి రావాలని వారు సూచించారు. ఈ మహాసభలు మూడు రోజులు పాటు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ మహాసభల్లో దేశంలోనూ, ప్రత్యేకించి రాష ్ట్రంలోనూ విద్యారంగం నేడు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను చర్చించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తీర్మానాల రూపంలో తగు సూచనలు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వేలాది మంది ఉపాధ్యాయులు, ఇతర రాష్ట్రాల నుంచి సౌహార్ధ ప్రతినిధులు పాల్గొంటారని సదాశివరావు,ఈశ్వరరావు, చిన్నికృష్ణ వెల్లడించారు.మూడు రోజుల పాటు జరిగే మహాసభల్లో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని, విద్యా రంగ ప్రయోజనాలను పరిరక్షించడానికి తోడ్పడాలని, అందుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సదాశివరావు, ఈశ్వరరావు, చిన్నికృష్ణలతో పాటు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌వి పైడిరాజు,జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్. శ్రీదేవి,నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు ఉంద్రు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వరుణుని కరుణ కోసం పాలేశ్వరునికి పూజలు



**-1108 బిందెలతోఘటాభిషేకం**

**సంతబొమ్మాళి, జూన్ 29 ప్రభాతవార్త**

వర్షాలు సక్రమంగా కురవాలని సంతబొమ్మాళి గ్రామస్తులు శనివారం శివునికి ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక ఉమా పాలేశ్వరస్వామి ఆలయంలో వేద పండితులు, ఆలయ పూజారులు మంత్రోచ్ఛరణలతో 1108 బిందెలు జలంతో శివునికి అభిషేకం నిర్వహించారు. ఏటా ఉమా పాలేశ్వరస్వామి ఆలయంలో వేద పండితులు, ఆలయ పూజారులు మంత్రోచ్ఛరణలతో 1108 బిందెలు జలంతో శివునికి అభిషేకం నిర్వహించారు. ఏటా ఉమా పాలేశ్వరస్వామి ఆలయంలో గ్రామస్తులు వరుణ దేవుని కరుణ కోసం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ అభిషేకంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామపెద్దలు, రైతులు, యువకులు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# బాలల చదువు భవితకు వెలుగు

**డీజీపురంలో బడి ఈడు పిల్లల కోసం భారీ ర్యాలీ**




**సంతబొమ్మాళి, జూన్ 29 ప్రభాతవార్త**

సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శనివారం గ్రామంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు విద్యా ప్రవేశం కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను తెలియజెప్పే నినాదాలు బాలల చదువు భవితకు వెలుగు, చదువు లేని పిల్లలు విలువ లేని పైసలు, పనికెందుకు తొందరా-చదువుకో ముందరా, ఎన్ని ఉన్నా-చదువు లేకపోతే సున్నా అంటూ 200 మంది విద్యార్థుతో దండుగోపాలపురం గ్రామంలో పెద్దర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట చైతన్య మాట్లాడుతూ బడిఈడు గల ప్రతి పిల్లవాడు తప్పకుండా బడిలో చేర్పించుటకు శతశాతం నమోదు సాధించుటకు మనందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, విజయలక్ష్మి, రవికుమార్, మార్కండేయులు, రోజా, కృష్ణవేణి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉంచాలి

**మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు**

**సంతబొమ్మాళి, జూన్ 29 ప్రభాతవార్త**



సచివాలయం పరిధిలో ఉన్న ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని మండల ప్రత్యేకాధికారి ఫిషరీస్ డిడి పి.వి.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని చిన్న తుంగాం, డిజిపురం సచివాలయం పరిధిలో జరుగుతున్న పారిశుధ్య పనులను ఎంపీడీఓ ఉమాసుందరితో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ముందుగా సచివాలయంను సందర్శించి రికార్డులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాళ్లవలస, చిన్న తుంగాం గ్రామాలలో నిర్వహిస్తున్న పారిశుధ్యం పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ప్రతి గ్రామ పంచాయతీ పారిశుధ్యం మెరుగుపడి సుందరంగా తయారయ్యేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లవలస గ్రామ పంచాయతీ ప్రతినిధి గున్న ప్రభాకరరావు, మండల పంచాయతీ అధికారి ఏ.గోపాలరావు, చిన్నతుంగాం పంచాయతీ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, తాళ్లవలస పంచాయతీ సెక్రటరీ జి.విజయ్‌కుమార్, కె.జివలస పంచాయతీ కార్యదర్శి కె.బి.శ్రీను రామదాసు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# చేసిన సేవలే గుర్తింపునిస్తాయి : డాక్టర్ సుధీర్

**సంతబొమ్మాళి, జూన్ 29 ప్రభాతవార్త**



ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజమేనని, అయితే ఆయన పదవి కాలంలో చేసిన సేవలే గుర్తింపు తెస్తాయని దండుగోపాలపురం వైద్యాధికారి డాక్టర్ సుధీర్ అన్నారు. మండలంలోదండుగోపాలపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపిహెచ్ఎస్ సూపర్‌వైజర్‌గా పని చేసి పదవీ విరమణ చేసిన దీర్ఘాశి గణేశ్వరరావును ఏళ్ల నిండిన తర్వాత పదవీ విరమణ చేశారు. పదవీ విరమణ చేసిన గణేశ్వరరావును శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ డీజీపురం పిహెచ్‌సిలో గణేశ్వరరావు సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తూ అందరి ఆదరాభిమానాలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ ఎం.ఆర్.కె.దాస్, యుడిసి దాసు, ఫార్మాసిస్ట్ సుబ్రహ్మణ్యం, ఈఓ సత్యనారాయణ, డిపిఓ గణేష్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆముదాలవలస రోడ్డుపై సీఎంకు కూన వినతి

**ఆముదాలవలస, జూన్ 29 ప్రభాతవార్త**



ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉన్న ఆముదాలవలస-శ్రీకాకుళం ప్రధాన రహదారి విస్తరణ పనులు పూర్తికి తక్షణం చర్యలు తీసుకోవాలని ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. శనివారం అమరావతిలోని ముఖ్యమంత్రి చాంబర్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్న రవికుమార్ ఈ రోడ్డు దుస్థితిని గురించి వివరించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణ పనులు చేపట్టినా అర్ధంతరం నిలిచిపోయాయని వివరించారు. సంబంధిత కాంట్రాక్టర్‌కు చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడం వల్ల ఆయన పనులు నిలిపి వేశారని పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే పనులు మొదలుపెట్టి పూర్తి చేస్తామని ఎన్నికల ప్రచార సమయంలో పార్టీ తరపున ప్రచారం చేశామని అందువల్ల దీనిపై చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయాలని కూన విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి ముసుగులో మట్టి దోపిడీ..?

**ఆముదాలవలస, జూన్ 29 ప్రభాతవార్త**



ఆముదాలవలస మున్సిపాలిటీలో అభివృద్ధి లో అవినీతి మరకలు అధికారులు అంటించారు. పాలకవర్గం లేకపోవడంతో అధికారులకి కనీసం ప్రశ్నించే వారే లేకపోవడంతో మున్సిపాలిటీలో అభివృద్ధి కుంటు పడింది. ప్రతి పనికి ఒక రేటు ఫిక్స్ చేస్తూ తనకు నచ్చిన వ్యక్తికి పనులు కట్టబెట్టి దొంగ బిల్లులు సృష్టించి మున్సిపాలిటీని సర్వనాశనం చేశారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇది ఏమిటని ప్రశ్నించే వ్యక్తులు లేకపోవడంతో అధికారులు మున్సిపాలిటీని అన్ని విధాలుగా వెనుకకు నెట్టారని ఆరోపణలు ఉన్నాయి. మున్సిపాలిటీలో ఎక్కడైనా అభివృద్ధి జరగాలంటే వైకాపా నాయకులు చెప్పిన వ్యక్తులకు కాంట్రాక్టులు అప్పజెప్పేవారు. ఎంత బిల్లు పెడితే అంత బిల్లు మంజూరు చేయించి ఇచ్చారని ఆరోపణలు ఉన్నాయి. మున్సిపల్ ఏఈ తన పరిధిలో ఉన్న అభివృద్ధి పనులను, త్రాగునీరు కొళాయిల రిపేర్లు తదితర బిల్లులన్నీ తనకింద స్థాయి ఉద్యోగి పేరున పెట్టి నిధులు స్వాహా చేశారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా పురపాలక సంఘంలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగేటప్పుడు తన అనుకున్న వాళ్లకి కాంట్రాక్టులు ముట్ట జెప్పారనే ఆరోపణలు ఉన్నాయి. దీనికి ఉదాహరణ ఇటీవల శ్రీపాలపోలమ్మ గుడి ఆవరణలో మట్టి వేయడానికి సుమారు 5 లక్షల రూపాయలు నిదులు వెచ్చించాలని ఇటీవల ఎమ్మెల్యే రవికుమార్ సమీక్ష సమావేశంలో వెల్లడైంది. మట్టి కాంట్రాక్టర్ బొర్రంపేట గ్రామానికి చెందిన వ్యక్తికి ఇచ్చారని భోగట్టా. ఆ కాంట్రాక్టర్ సబ్‌గా వైకాపా మాజీ కౌన్సిలర్ దుంపల చిరంజీవికి ఇచ్చారు. సుమారు 400 లోడ్లుకు గాను ఒక్కొక్క ట్రాక్టర్ మట్టి నిమిత్తం 450 రూపాయలు ఇచ్చారని భోగట్టా. ఏది ఏమైనప్పటికీ గత పాలనలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ ఎంక్వయిరీ జరిపితే మరిన్ని నిజాలు బయటపడతాయని పట్టణ ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కూన దీనిపై విచారణ చేపట్టాలని పట్టణ ప్రజలు, మేధావులు కోరుతున్నారు.

# గత ప్రభుత్వ నిర్లక్ష్యం 'వ్యాఖ్యలపై కౌన్సిల్‌లో దుమారం

**ఇచ్ఛాపురం, జూన్ 29 ప్రభాతవార్త**



గడచిన ఐదేళ్లలో గత ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని తెలుగుదేశం పార్టీ 4వ వార్డు కౌన్సిలర్ గేదెల శేఖర్ చేసిన వ్యాఖ్యలు కౌన్సిల్‌లో తీవ్ర దుమారం రేపింది. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. జీరో అవర్‌లో గేదెల శేఖర్ మాట్లాడుతూ కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రస్తుత ఐదేళ్లలో అయిన కలసికట్టుగా అభివృద్ధి చేద్దామని చెప్పడంతో వైస్‌చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అనడం సబబు కాదని ఎదురు దాడికి దిగారు. మరో వైస్ చైర్‌పర్సన్ లాబాలస్వర్ణమణి కూడా ఇదే అంశంపై కలుగజేసుకుని భారతిదివ్యకు తోడుగా నిలబడడంతో తీవ్ర మాటల యుద్ధం సాగింది. తెలుగుదేశం కౌన్సిలర్లు ఆశి లీలారాణి, పత్రి తవిటయ్య, కాళ్ల దిలీప్ యాదవ్‌లు శేఖర్‌కు అండగా నిలిచి శాంతింపజేశారు. చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి మౌనం వహించగా మరోమారు శేఖర్ తన మాటల ప్రస్తావనలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం అనే వాక్యం ఉదాహరించడంతో చైర్‌పర్సన్ కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము గత ఐదేళ్లలో రాజకీయ పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసామని చెప్పడంతో తన వ్యాఖ్యలను గత ప్రభుత్వం బదులు గత కౌన్సిల్‌గా మార్చుకుంటున్నానని ఎస్టీ వార్డు అయినప్పటికి తన వార్డు అభివృద్ధికి నోచుకోలేదని ప్రస్తుత హయాంలోనే కలసికట్టుగా అభివృది చేసుకోవాలని కోరడంతో కౌన్సిలర్ కోరిన పనులన్నీ తాము చేశామని చైర్‌పర్సన్ చెబుతూ సమావేశం నుంచి నిష్క్రమించారు. డ్రైవర్లకు నెలకు 30వేల రూపాయలు చొప్పున వేతనాలు చెల్లించడంపై 11వ వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి వివరణ అడిగారు. పురుషోత్తపురంలో అదనపు వాటర్‌ట్యాంకర్లు లేకపోవడం వల్ల నీటి సమస్య అధికంగా ఉందని కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్ అన్నారు. అమీన్‌సాహెబ్‌పేట 3వ వార్డుకు 3 ట్రిప్పులు వేసి పురుషోత్తపురం 2 వార్డులకు రెండు ట్రిప్పులు వేస్తే ఎలా అని ఇన్‌చార్జ్ ఏఈ కామేష్‌ను నిలదీశారు. అదనపు ట్యాంకర్లను నడిపి కౌన్సిలర్‌లకు సమాచారం ఇచ్చి మూడు వార్డులకు నీటి సరఫరా చేయాలని కౌన్సిలర్లు కోరారు. 42 మంది వినియోగదారులకు కొళాయి కనెక్షన్లు లేకుండా బిల్లులు వస్తుండడంతో వాటిని మాఫీ చేసి రద్దు చేసేందుకు కౌన్సిల్ ముందుంచగా మరోసారి పూర్తిస్థాయి విచారణ జరిపి రద్దు చేయాలని 9వ వార్డు కౌన్సిలర్ బచ్చు జగన్ కోరారు. 6వ వార్డులో సిమెంట్ విద్యుత్ స్తంభాలు వేయాలని కౌన్సిలర్ పరపటి మంజులత కోరారు. వాటర్ ట్యాంకర్లు కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు, దళారులు డబ్బులు తీసుకుని ఫంక్షన్లకు నీరు సరఫరా చేస్తున్నారని కౌన్సిలర్ ఆశి లీలారాణి ఆరోపించగా శుభకార్యాలకు వాటర్ ట్యాంకర్లు కావాలని కౌన్సిలర్లు రికమండ్ చేయకపోతే అందరికీ నీటి సరఫరా జరుగుతుందని కమిషనర్ రమేష్ వివరణ ఇచ్చారు.

# 311 పశువులకు గొంతు, జబ్బవాపు నివారణ టీకాలు




**పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్**

**కోటబొమ్మాళి, జూన్ 29 ప్రభాతవార్త**

మండలంలో గల రేగులపాడు, తర్లిపేట, కన్నేవలస, గుడివాడ, గంగుపేట, గొల్లపేట తదితర గ్రామాల పరిధిలోని 311 పశువులకు శనివారం స్థానిక పశుసంవర్ధక సహాయకులు ఎం.లోకనాథం పర్యవేక్షణలో గొంతు జబ్బవాపు నివారణ టీకాలు వేయడం జరిగిందని స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమవ్వడంతో ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఈ వ్యాధి నివారణ టీకాలు మండలంలో వేయడం జరుగుతుందని, కావున రైతులందరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు. చూడి చివరి మాసాలలో ఉన్న పశువులకు మరియు మూడు మాసాల్లోపు దూడలకు గాను ఈ టీకాలు కూడదన్నారు. మిగిలిన అన్ని పశువులకు వేయవచ్చునని ఆయన తెలిపారు. ఈ టీకాల కార్యక్రమాన్ని కోటబొమ్మాళి సహాయ సంచాలకుడు డాక్టర్ ఎం.లోకనాథం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తిలారు పశువైద్యాధికారి ఎం.ప్రజ్ఞ చైతన్య, సహాయకులు ఎస్.చిరంజీవి, కె.మహేష్, ఎస్.వెంకటరమణ, జె.శంకరరావు, భాస్కరరావు, కె.ధర్మారావు, జె.ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# గోవిందరాజులకు సన్మానించిన సంఘ నాయకులు

**కోటబొమ్మాళి, జూన్ 29 ప్రభాతవార్త**



రాష్ట్ర కళింగ కోమటి సంఘం అధ్యక్షుడుగా బోయిన గోవిందరావుజులను తన స్వగృహంలో శనిఆరం లావేరు, రణస్థలం మండలాల కళింగకోమటి సంఘం అధ్యక్షుడు ప్రముఖ వ్యాపారవేత్త నారాయణశెట్టి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అప్పలనాయుడు, ఎన్‌డిఎ కూటమి నాయకులు డిటి కృష్ణారావు, మహంతి కృష్ణారావులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా కళింగ కోమటిలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా కృషి చేయాలని గోవిందరాజులను కోరారు.

# జాతీయ లోక్అదాలత్ ద్వారా 181 కేసులు పరిష్కారం

**జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత**

**కోటబొమ్మాళి, జూన్ 29 ప్రభాతవార్త**



స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్అదాలత్‌లో రాజీమార్గం ద్వారా 181 కేసులు పరిష్కరించామని మండల న్యాయ సేవాసంఘం అధ్యక్షురాలు జూనియర్ సివిల్ జడ్జి బిఎం ప్రసన్నలత తెలిపారు. అలాగే ఈ జాతీయ లోక్అదాలత్‌లో మొత్తంగా 10 జంటలను చర్చలు జరిపి ఒకటి చేశామన్నారు. ఈ లోక్అదాలత్‌కు బెంచ్‌నకు న్యాయవాది మెంబర్‌గా లఖినేని శ్రీనివాసులు, శవావిభాగ మెంబర్‌గా వెలమల అప్పలనాయుడులు ఉన్నారన్నారు. లోక్అదాలత్‌లు సివిల్, మనోవర్తి కేసులు, ఎక్సైజ్ కేసులతోపాటు పలు కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కరించి అపరాధ రుసుం, రాజీనగదు, జరిమానాలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ డి.హరిప్రియ, ఏజీపీ తిరుపతిరావు, బమ్మిడి నారాయణరావు, పూజారి వాసుదేవరావు, వై.వెంకటరావు, కె.మన్మధరావు, పల్లి వాసుదేవరావు, నేతాజీరావు, వెంకటరావు, డి.నరసింహామూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన

**రాజాం, జూన్ 29 ప్రభాతవార్త**




రాజాం ప్రభుత్వ ఐటిఐలో శనివారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాకు సుమారుగా 331 అభ్యర్థులు హాజరు కాగా 170 మందికి పైగా అభ్యర్థులు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు అర్హత సాధించారు. ఈ జాబ్‌మేళాలో విజయనగరం ప్రభుత్వ ఐటిఐ కన్వీనర్ టీవీ గిరి, జిల్లా ఉపాధి కల్పన శిక్షణ అధికారి డి.అరుణ, స్థానిక ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ బి.భాస్కరరావు, వివిధ కంపెనీలకు చెందిన హెచ్ఆర్‌లు, ఐటిఐ సిబ్బంది పాల్గొన్నారు.




**1998 డిఎస్సీ ఎంటీఎస్ టీచర్స్‌ను రెగ్యులరైజ్ చేయడానికి తమ వంతు కృషి చేయాలని యుటిఎఫ్ రాష్ట్రష కార్యదర్శి సంపతిరావు కిషోర్‌కుమార్‌కు అదే విధంగా జిల్లాకార్యదర్శి బమ్మిడి శ్రీరామ్మూర్తికి వినతిపత్రంను అందజేస్తున్న 1998 డిఎస్సీ ఎంటీఎస్ టీచర్స్ శ్రీకాకుళం జిల్లా టీం. ప్రభాతవార్త-జలుమూరు**


# శ్రీకాకుళం వార్త

# ఐటిఐలో ప్రవేశాలకు రెండో విడత కౌన్సిలింగ్‌కు ధరఖాస్తులాహ్వానం

**రాజాం, జూన్ 29 ప్రభాతవార్త**

రాజాం ప్రభుత్వ ఐటిఐలో ప్రవేశం కొరకు మిగిలిన సీట్లు కొరకు రెండో విడత కౌన్సిలింగ్‌కు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక ప్రిన్సిపాల్ బండారు భాస్కరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ ధరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా జూలై 24వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ అనంతరం జూలై 25లోపు ఒరిజినల్ ధృవపత్రాలతో దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఐటిఐలో వెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు. అనంతరం కౌన్సిలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ ధృవపత్రాలతో జూలై 27న హాజరు కావాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9000096048, 8309438446 నెంబర్‌లకు కాల్ చేసి తెలుసుకోవచ్చని అన్నారు.

# డెర్మాస్టోర్, స్కిన్‌కేర్ అడ్వైజర్ ప్రారంభించిన అమేజాన్ బ్యూటీ

**టెక్కలి, జూన్ 29 ప్రభాతవార్త**

కస్టమర్స్ సౌందర్య ఉత్పత్తులను కనుగొని మరియు షాపింగ్ చేసే విధానాన్ని అమేజాన్ బ్యూటీ మారుస్తోంది. మూడు ప్రధానమైన కొత్త చొరవలను ద అమేజాన్ డెర్మా స్టోర్, అప్‌గ్రేడెట్ గ్లోబల్ బ్యూటీ స్టోర్ 2.0 మరియు వినూత్నమైన స్కిన్‌కేర్ అడ్వైజర్ టూల్‌ను విడుదల చేస్తున్నట్లు అమేజాన్ ప్రకటించింది. ఈ వేసవిలో అమేజాన్ బ్యూటీ కస్టమర్స్‌కు ప్రముఖ బ్రాండ్స్, ట్రెండింగ్ స్కిన్ కేర్ పదార్థాలు, కొత్త ఉత్పత్తి ఆవిష్కరణలు, విలక్షణమైన ఉత్పత్తులను కేటాయించడం ద్వారా ఆన్‌లైన్ బ్యూటీ షాపింగ్ అనుభవాన్ని పెంచుతోంది. ఇవన్నీ అమేజాన్ వారి వేగవంతమైన డెలివరీ మరియు నమ్మకమైన షాపింగ్ అనుభవం యొక్క సౌకర్యంతో గొప్ప విలువకు లభిస్తాయి. సౌందర్యాన్ని ఆరాధించే వారి పెరుగుతున్న డిమాండ్స్‌ను తీర్చడానికి వ్యక్తిగత చర్మ సమస్యలు మరియు ప్రాధాన్యతలు ఆధారంగా అమేజాన్ బ్యూటీ స్కిన్ కేర్ అడ్వైజర్ అనే వినూత్నమైన పరిష్కారాల సాధనాన్ని కేటాయించింది. నిరంతరంగా శోధనలో కలిసిపోయి, కస్టమర్స్ తమ చర్మం యొక్క రకం మరియు లక్ష్యాలు గురించి చిన్న సర్వే తీసుకోవచ్చు. ఈ సాధనం క్లిన్సర్స్ నుంచి ట్రీట్మెంట్స్, మాయిశ్చరైజర్స్, సన్ స్క్రీన్స్ మరియు ఐ కేర్ వరకు పూర్తి రోటీన్‌కు చెందిన వ్యక్తిగత ఉత్పత్తుల సిఫారసు చేస్తుంది. ఇది అమేజాన్ వారు ఊహించిన సలహాల అనుభవం ద్వారా తమ విలక్షణమైన స్కిన్‌కేర్ అవసరాలకు పరిపూర్ణంగా అనుకూలమైన ఉత్పత్తులను కస్టమర్స్ సౌకర్యవంతంగా కనుగొనడానికి అనుమతిస్తుంది. కొత్త గ్లోబల్ బ్యూటీ స్టోర్ 2.0 ప్రపంచంలో అత్యంత ప్రసిద్ధి చెందిన అంతర్జాతీయ సౌందర్య బ్రాండ్స్‌ను నేరుగా కస్టమర్స్ ఇంటి వద్దకు తెచ్చింది. అప్‌గ్రేడ్ చేయబడిన స్టోర్ నైపుణ్యంగా రూపొందించబడిన ప్రపంచ వ్యాప్తంగా కొత్త బ్రాండ్ ఆవిష్కరణలైన అనటాసియా బెవర్లీ హిల్స్, న్యూ డెస్టిక్స్, ఈఐఎఫ్, కాస్మోటిక్స్, బ్యూటి ఆఫ్ జోసియాస్, యాక్సిస్ వై, ఫస్ట్ ఎయిడ్ బ్యూటీ, రోమ్ అండ్ ఏడీ మార్క్స్ ఫ్యాక్టర్ మరియు ఇంకా ఎన్నో 60కి పైగా బ్రాండ్స్‌ను ఎంచుకోవచ్చు.

# రావిపాడు ప్రాథమికోన్నత పాఠశాలకు కిట్లు పంపిణీ

**జలుమూరు, జూన్ 29 ప్రభాతవార్త**



మండలంలోని రావిపాడు ప్రాథమికోన్నత పాఠశాలకు శనివారం సర్పంచ్, ఎంపీటీసీ ప్రతినిధులు బోర సింహాచలం, గొండు రామకృష్ణ విద్యార్థులకు వివిధ రకాల చదువుకు సంబంధించి కిట్లును అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పురుషోత్తమరావు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, కేశవరావు, పద్మ, విజయభారతి, లక్ష్మి పాల్గొన్నారు.

# పైడిభీమవరం సరాకా లేబొరేటరిలో భారీ అగ్నిప్రమాదం

**ప్రమాదానికి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణం- భయాందోళనలో చుట్టు ప్రక్కగ్రామాల ప్రజలు**

**రణస్థలం, జూన్ 29ప్రభాతవార్త**



శ్రీకాకుళం జిల్లా, రణస్థలం మండలంలో పారిశ్రామికవాడ పైడిభీమవరం సరాక లేబొరేటరిలో శనివారం భారీ అగ్ని ప్రమాదం సంబవించింది. పరిశ్రమలోని కేమ్ ప్రొడక్షన్ బ్లాక్‌లో తొలిత ప్రమాదం సంబవించగా ఆబ్లాక్‌లో డ్రమ్ములతో రసాయనాలను నిల్వ ఉంచడం వలన ఈ ప్రమాదాన్ని నివారించడానికి వీలు పడలేదు. దింతో ఆబ్లాక్ మొత్తం అగ్నికి ఆహుతయ్యింది. ఈ ప్రమాదం కారణంగా భారీగా ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అంచనా. ప్రమాద సమయంలో పరిశ్రమలో పొగ అల్లుకోవడంతో అసలు పరిశ్రమలో ఏమి జరుగుతుందోనని ఒక వైపు కార్మికులు, మరోవైపు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు భయాందోళన చెందారు.


### ప్రమాదానికి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణం

సరాకా పరిశ్రమలో సంబవించిన ప్రమాదానికి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పరిశ్రమ యాజమాన్యం ఎటువంటి భద్రత నియమాలను పాటించడం లేదని అందువలన పరిశ్రమలో ఎప్పటికప్పుడు ప్రమాదాలు సంబవిస్తున్నాని కార్మికులు వాపోతున్నారు. ఇటీవల ఇదే పరిశ్రమలో పాణనష్టం కూడా జరిగింది. అయినప్పటికీ పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యం వీడపోవడంతో ఈ ప్రమాదం సంబవించిందని కార్మికులు చెబుతున్నారు. పరిశ్రమలో శనివారం సంబవించిన ప్రమాద సమయంలో కూడా యాజమన్యాం నిర్లక్ష్యం వహించడం వలనే స్వల్ప ప్రమాదం భారీ ప్రమాదంగా మారిందని కార్మికులు చెబుతున్నారు. ప్రమాదం జరగడంతో చుట్టుప్రక్కల ప్రాంతమంతా పొగతో అలుముకుంది. స్థానికులు భయాందోళనకు గురయ్యారు. స్థానికులు, కార్మికులు ఇచ్చిన సమాచారంతో రణస్థలం ఆగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను అదుపు చేశారు.

### భయాందోళనలో చుట్టు ప్రక్కగ్రామాల ప్రజలు

సరాకా పరిశ్రమలో ప్రమాదం సంబవించిందనే సమాచారం తెలియగానే చుట్టు ప్రక్కల గ్రామాలు నారువ, మెంటాడ, బోయపాలేం, అక్కయ్యపాలేం, గొల్లమెంటాడ గ్రామాల ప్రజలు భయాందోళన చెందారు. ఒక్కసారిగా పరిశ్రమ నుంచి మంటలు వ్యాపించడంతో ప్రాణ నష్టమేమైనా జరిగిందోనని సమీప ప్రాంత ప్రజలు హాడలిపోయారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని తెలియడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇటీవలే ఇదే పరిశ్రమలో చోటు చేసుకున్న ప్రమాదంలో ప్రాణ నష్టం కూడా జరిగింది.

### ప్రమాద ఘటనను పరిశీలించిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్



సరాకా లేబొరేటరిలో ప్రమాదం సంబవించినట్లు సమాచారం అందడంతో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు హుటాహుటీనా ప్రమాద ఘటనకు చేరుకొని ప్రమాద వివరాలను యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో ఇటువంటి ప్రమాదాలు జరుగకుండా ఉండే తగిన భద్రతలు పాటించాలని ఆయన యాజమాన్యానికి సూచించారు. ఈయనతో పాటు నాయకులు పిషిణి జగన్నాధంనాయుడు, రౌతు శ్రీనివాసరావు, లంక శ్యామ్, ముప్పిడి సురేష్, జీరు గురునాథ్‌రెడ్డి, గొర్లె లక్ష్మణరావు, ఇనపకుర్తి తోటయ్యదొర, ఆకుల రవి ఉన్నారు.

### పంట పొలాల్లోకి రసాయనాలు

సరాకా పరిశ్రమలో జరిగిన ప్రమాదం కారణంగా వెలువడిన రసాయనాలు పంటపొలాల్లోకి ప్రవహించాయి. పరిశ్రమ చుట్టు వ్యవసాయ భూములు కావడంతో ప్రస్తుతం భూముల్లో రైతులు వ్యసాయాన్ని సాగు చేస్తున్నారు. పరిశ్రమలో సంబవించిన ప్రమాదం కారణంగా రసాయనాలు పంటపొలాల్లోకి ప్రవహించడంతో పంటలకు ఎటువంటి నష్టం వాటిల్లుతుందోనని రైతులు అందోళన చెందుతున్నారు.

### సంఘటనను పరిశీలించిన డిఎఫ్ఓ

సరాకా లేబొరేటరిలో సంబవించిన ప్రమాద సంఘనను ఆగ్నిమాపక జిల్లా అధికారి జిద్దు మోహనరావు పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.



## క్వార్టర్ ఫైనల్స్‌లోకి గాయత్రి, జాలీ జోడీ

**ఢిల్లీ:** యూఎస్ ఓపెన వరల్డ్ టూర్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ యువ మహిళా ఆటగాళ్లు క్వార్టర్ ఫైనల్స్‌లోకి దూసుకెళ్లారు. వరల్డ్ టూర్ సూపర్-300 టోర్నీ మహిళల డబుల్స్ విభాగంలో భారత్ అమ్మాయిలు పుల్లెల గాయత్రి, ట్రెసా జాలీ ద్వయం క్వార్టర్ ఫైనలకు చేరారు. టెక్సాస్‌లో జరిగిన ప్రికార్వర్టర్ ఫైనల్లో గాయత్రి, ట్రెసా ద్వయం 16-21, 21-11, 21-19తో చైనీస్ తైపీకి చెందిన సెయి పి షాన్-హంగ్ ఎన్‌జు జంటను ఓడించింది.

ఇక పురుషుల సింగిల్స్‌లో ప్రియాన్షు రజావత్, మహిళల సింగిల్స్‌లో మాళవిక బన్సోద్ కూడా క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాయి. ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో ప్రియాన్షు 21-18, 21-16తో చైనీస్ తైపీకి చెందిన హువాంగ్ యు కాయ్‌పై, మాళవిక 15-21, 21-19, 21-14తో చైనా రిపబ్లిక్‌కు చెందిన తెరెజా స్వబికోవాపై గెలుపొందారు.

# టెస్ట్‌లో పట్టుబిగించిన టీమిండియా

### 603 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన భారత్ టీమ్

### 236 పరుగులతో పోరాడుతున్న దక్షిణాఫ్రికా



**ఢిల్లీ:** సొంత గడ్డపై దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఏకైక టెస్టులో టిమిండియా పట్టు బిగించింది. వన్డే సిరీస్‌లో సఫారీలను వైట్ వాష్ చేసిన టీమిండియ్యా మిళా జట్టు ఏకైక టెస్ట్‌లోనూ అదరగొడుతోంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 603 పరుగులు చేసింది. కాగా ఈ ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో తొలి రోజు వీర కొట్టుడు కొట్టిన హర్మన్ ప్రీత్ కౌర్ బృందం రెండో రోజు కూడా బ్యాటింగ్‌లో రాణించారు. మొదటి రోజు ఓపెనర్ షఫాలీ వర్మ 205 పరుగులతో డబుల్ సెంచరీ చేయగా, స్మృతి మంధాన 149 పరుగులతో శతకం, జెమీమా రోడ్రిగ్స్ 55 పరుగులతో హాఫ్ సెంచరీతో తొలి రోజే 500 పరుగులు కొట్టేసింది. రెండో రోజు శనివారం నాడు రీచా ఘోష్ 90 బంతుల్లో 86 పరుగులు, 16 ఫోర్లుతో హాఫ్ చెంచరీ, కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ 115 బంతుల్లో 69 పరుగులు, 4 ఫోర్లుతో హాఫ్ సెంచరీ చేసి స్కోరును భారీ స్థాయికి తీసుకెళ్లారు. దీప్తి శర్మ 7 బంతుల్లో 2 పరుగులతో నాటౌట్‌గా నిలవడంతో రెండో రోజుతో కలిపి 600 కొట్టేసిన టీమిండియా మహిళా జట్టు 603 పరుగుల వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. భారత్ స్కోరు బోర్డు చూసి తొలి రోజే డీలా పడిన సఫారీలు అనంతరం దిగిన బ్యాటింగ్‌లోనూ తడబడ్డారు. దక్షిణాఫ్రికా జట్టు ప్లేయర్లను బౌలింగ్‌లోనూ టీమిండియా బెంబేలెత్తించింది. స్పిన్ ఆలౌ రౌండర్ స్నేహ్ రానా 3/61 తో విజృంభించడంతో సఫారీ అమ్మాయిలు చేతులెత్తేశారు. ఓపెనర్లు డేంజరస్ లారా వోల్వార్ట్ 36 బంతుల్లో 20 పరుగులు, 3 ఫోర్లు, అన్నెకె బోస్చ్ 73 బంతుల్లో 39 పరుగలు, 4 ఫోర్లు, 1 సిక్స్‌తో ఉండగా స్నేహ్ రానా వారిని ఔట్ చేసి దక్షిణాఫ్రికాను దెబ్బకొట్టింది. స్వల్ప స్కోర్‌కే విఫమైనా మిడిల్ ఆర్డర్‌లో సునే లుస్ 164 బంతుల్లో 65 పరుగులు, 6 ఫోర్లు, 1 సిక్స్ చేయగా, మరిజానే కాప్ 125 బంతుల్లో 69 పరుగులు, 8 ఫోర్లుతో అర్ధ సెంచరీలతో నాటౌట్‌గా ఇన్నింగ్స్‌ను చక్కదిద్దిన ఈ ఇద్దరూ దక్షిణాఫ్రికా జట్టును ఆదుకున్నారు. అయితే దీప్తి శర్మ సూపర్ డెలివరీతో లినేను ఔట్ చేసి ఈ జోడీని విడదీసింది. ఆ తర్వాత నడినే డి క్లెర్క్ 28 బంతుల్లో 27 పరుగులు, 5 ఫోర్లతో నాట్‌గా సాయం చేసి మరిజానే జట్టును ఆదుకుంది. వీళ్లిద్దరూ 5వ వికెట్‌కు 38 పరుగులు చేశారు. దీంతో ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా 4 వికెట్ల నష్టానికి 236 పరుగులు కొట్టింది. ఇంకా తొలి ఇన్నింగ్స్‌లో సఫారీల జట్టు 367 పరుగులు వెనుకబడి ఉంది. కాగా టెస్ట్ క్రికెట్‌లో ఓ ఇన్నింగ్స్ అత్యధిక స్కోరు చేసిన మహిళా జట్టుగా ప్రపంచ రికార్డు నెలకొల్పింది. ఈ మ్యాచ్‌కు ముందు ఓ టెస్టు ఇన్నింగ్స్‌లో అత్యధిక స్కోర్ రికార్డు ఆస్ట్రేలియా పేరిట ఉండేది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇదే దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 9 వికెట్ల నష్టానికి 575 పరుగులు చేసింది. అయితే దక్షిణాఫ్రికాతో ప్రస్తుతం జరుగుతున్న మ్యాచ్‌లో మహిళల టెస్ట్ క్రికెట్‌లో 600 స్కోర్ దాటిన తొలి జట్టుగా టీమిండియా చరిత్ర సృష్టించింది.



### వింబుల్డన్ టెన్నిస్ టోర్నీ మెయిన్‌కు

## సుమిత్ అర్హత

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక వింబుల్డన్ టెన్నిస్ టోర్నీ మెయిన్ డ్రాకు భారత్ యువ సంచలనం సుమిత్ నాగల్ అర్హత సాధించాడు. లండన్ వేదికగా ఈ వింబుల్డన్ టెన్నిస్ టోర్నీ మెయిన్ డ్రా జూలై 1వ తేదీ నుండి ప్రారంభం కానున్నంది. సుమిత్ తొలి రౌండ్‌లో సెర్బియా టెన్నిస్ ప్లేయర్ మియోమిర్ కెస్‌మానోవిచ్‌తో తలపడనున్నాడు. తొలి రౌండ్ విఘ్నానిన దాటితే మూడో రౌండ్‌లో అతడు వరల్డ్ నంబర్ వన్ ఇటలీకి చెందిన జన్నిక్ సిన్నర్‌తో తలపడే అవకాశాలు ఉన్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ అల్కారజ్, సిన్నర్, జొకోవిచ్‌కు సులువైన డ్రా దక్కగా, ఇటీవలే ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ గెలిచిన ఇగా స్వియాటెక్ మొదటి రౌండ్‌లోనే బలమైన ప్రత్యర్థి అమెరికాకు చెందిన సోపియా కెనిన్‌తో ఆడనుంది.

# ద్వీప దేశంలో విండీస్ విన్

### సొంత గడ్డ మీద శ్రీలంకకు పరాభవం



**ఢిల్లీ:** స్వంత గడ్డ మీద శ్రీలంకకు పరాభవం జరిగింది. ద్వీప దేశమైన లంక మహిళల క్రికెట్ జట్టు మరో ద్వీప దేశమైన వెస్టిండీస్ చేతిలో ఓటమిపాలైంది. మూడు మ్యాచ్‌ల మహిళల టీ 20 సిరీస్‌లో భాగంగా శ్రీలంకలోని హంబనతోట వేదికగా జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్ మహిళా జట్టు 2-1 తేడాతో లంకేయులను ఓడించింది. మూడో టీ 20 వెస్టిండీస్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 141 పరుగులు చేసింది. చమారీ ఆటపట్టు 38 బంతుల్లో 38 పరుగులు, 3 ఫోర్లు, 3 సిక్స్‌లు, హర్షిత సమరవిక్రమ 26 బంతుల్లో 28 పరుగులు, 4 ఫోర్లు, కవిష దిల్హారి 22 బంతుల్లో 26 పరుగులు, 4 ఫోర్లుతో ఒక మోస్తరు స్కోర్లు చేశారు. మిగిలిన ప్లేయర్లు స్కోరు పెంచడంలో ఘోరంగా విఫలమయ్యారు. ఓపెనర్ విస్మి గుణరాథే 2 బంతుల్లో 2 పరుగులు, హాసిని పెరేరా 4 బంతుల్లో 2 పరుగులు, నీలాక్షి ది సెల్వా 8 బంతుల్లో 12 పరుగులు, అమ కాంచన 15 బంతుల్లో 19 పరుగులు, 2 ఫోర్లు, కావ్య కవింది 4 బంతుల్లో 6 పరుగులతో నాటౌట్‌గా మిగిలింది. విండీస్ బౌలర్లలో అలియా అలెన్, అఫీ ప్లెచర్ తలో 2 వికెట్లు, చినెల్ హెన్రీ, రమ్హరాక్ చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం లంకేయుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన వెస్టిండీస్ 19.5 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 142 పరుగులతో విజయం సాధించింది. హేలీ మాథ్యూస్ 40 బంతుల్లో 49 పరుగులు, 5 ఫోర్లు, షిమైని క్యాంప్‌బెల్ 30 బంతుల్లో 41 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో నాటౌట్‌గాను, స్టెఫానీ టేలర్ 30 బంతుల్లో 33 పరుగులు, 4 ఫోర్లు, 1 సిక్స్‌తో వెస్టిండీస్ విజయంలో ప్రధాన పాత్ర పోషించారు. ఇక చీదెన్ నేషన్ 8 బంతుల్లో 9 పరుగులు, అలియా అలియన్ 5 బంతుల్లో 4 పరుగులు, చినెల్ హెన్రీ 6 బంతుల్లో 4 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. లంక బౌలర్లలో కావ్య కవింది 2 వికెట్లు, సుగంధిక కుమారి, కవిష దిల్హారి తలో వికెట్ పడగొట్టారు. కాగా ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ శ్రీలంక గెలుపొందగా, వెస్టిండీస్ వన్డే సిరీస్‌ను శ్రీలంక 3-0 తేడాతో క్లీన స్విప్ చేసింది. మూడు వన్డేలు, మూడు టీ 20ల సిరీస్ కోసం వెస్టిండీస్ మహిళల క్రికెట్ జట్టు శ్రీలంకలో పర్యటించింది.



# ఫ్రాంచైజీ లీగ్‌లో ఆడేలా ప్లేయర్లకు ఆఫర్

### భారత్ వేదికగా అఫ్గానిస్థాన్‌తో మ్యాచ్ వాయిదా

### బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం

**ఢిల్లీ:** ఇతర దేశాల్లో నిర్వహించే లీగ్‌లో ఆడేందుకు బంగ్లాదేశ్ ప్లేయర్లకు ఆ దేశ క్రికెట్ బోర్డు బంపర్ ఆఫర్ ఇచ్చింది. బహుళ ఫ్రాంచైజీ లీగ్‌ల్లో పాల్గొనేందుకు పలువురు జాతీయ క్రికెట్లకు అనుమతి (నో అబ్జెక్షన్ సర్టిఫికెట్(ఎన్‌ఓసి)) మంజూరు చేయాలని కీలక నిర్ణయం తీసుకుంది. ఇతర దేశాల క్రికెట్ బోర్డుల వలె ఆటగాళ్లు దేశానికే ఆడాలని, దేశవాళీ టోర్నీలో సత్తా నిరూపించుకోవాలని పట్టుబట్టకుండా తమ దేశ ప్లేయర్లకు బంగ్లాదేశ్ ఈ వెసులుబాటు కల్పించింది. తద్వారా మెళుకువలు నేర్చుకోవడానికి ఆటగాళ్లకు మంచి అవకాశం ఉంటుందని భావించిన క్రికెట్ బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో ఇతర దేశాల ఫ్రాంచైజీ లీగ్‌లో పాల్గొనేందుకు వీలుగా తమ ప్లేయర్లకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు మంజూరు చేసింది. అందుకోసం వర్షం కారణంగా ఆఫ్గనిస్థాన్‌తో జరగాల్సిన వన్డే, టీ 20 సిరీస్‌లను వాయిదా వేసుకుంది. వాస్తవానికి బంగ్లాదేవ్, ఆఫ్గనిస్థాన్ జట్ల మధ్య భారత్‌లోని గ్రేటర్ నోయిడా వేదికగా జూలై 25, అగస్టు 6 తేదీల మధ్య 3 వన్డేలు, 3 టీ 30ల సిరీస్ జరగాల్సి ఉంది. ఈ సిరీస్‌లను వర్షం ముప్పు ఉన్నటున వచ్చిన నివేదికలను ఆధారంగా చేసుకుని వాయిదా వేసుకున్నట్లు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు కార్యకలాపాల ఇన్‌ఛార్జి షహ రియార్ ప్రకటించారు. రీ షెడ్యూల్ చేయడానికి ఆఫ్గనిస్థాన్, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డులు ఒక అగీకారాఇకి రావడంతో పలువురు క్రికెటర్లకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్‌లు అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇతర దేశాల ఫ్రాంచైజీ లీగ్‌ల్లో ఆడే బంగ్లా క్రికెటర్లలో తస్కిన్ అహ్మత్, తౌహిద్ హృదయ్, ముస్తాఫిజుర్ రెహమాన్, షకీబ్ అల్ హసన్, షక్షరీపుల్ ఇస్లామ్, మహ్మద్ సైపుద్దీన్, రిషాద్ హొస్సేన్, షకీబ్ అల్ హసన్‌లకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్‌లు ఇచ్చింది.

# వొడాఫోన్ ఐడియా టారిఫ్ ధరల పెంపు

**ముంబై, జూన్ 29:** రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్ బాటలోనే ఇప్పుడు వొడాఫోన్ ఐడియా కూడా నడుస్తోంది. దీంతో కంపెనీ మూడేళ్ల తర్వాత తొలిసారిగా టారిఫ్‌లకు దిగింది. 5జి టెక్నాలజీ సేవల కోసం జియో, ఎయిర్‌టెల్ గత రెండేళ్లలో వేల కోట్లు పెట్టుబడి పెట్టగా, దానిని తిరిగి పొందేందుకు తాజాగా టారిఫ్ పెంపులను ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ పెంపులు కంపెనీలకు యావరేజ్ రెవెన్యూ ఫ్రమ్ యూజర్స్ పెరుగుతుందని ఇన్వెస్టర్లు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కంపెనీ ఈ సొమ్మును తమ రుణ భారాన్ని తగ్గించుకునేందుకు వినియోగిస్తాయని తెలుస్తోంది. ప్రస్తుత రౌండ్ టారిఫ్ పెంపు లో భారతీ ఎయిర్‌టెల్ 10-21శాతం, రిల యన్స్ జియో 13- 27 శాతం మేర టారిఫ్‌లను పెంచాయి. ఇక చివరిగా వొడాఫోన్ ఐడియా జులై 4 నుంచి తన టారిఫ్ రేట్లను 17 ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లపై 10శాతం నుంచి 23శాతం మేర పెంచుతున్న ట్లు ప్రకటించింది. దీంతో 28 రోజుల చెల్లుబాటుతో అత్యం త ప్రజాదరణ పొందిన ప్లాన్ ధర గతంలో రూ.719 నుంచి రూ.859కి పెంచబడింది. ఈ ప్లాన్ రోజుకు 1.5 జిబి ఇంటర్నెట్ డేటాను అందిస్తోంది. వొడాఫోన్



ఐడియా వార్షిక ప్లాన్ ధర రూ.2,899 నుంచి రూ.3,499కి అంటే దాదాపు 21శాతం పెరి గింది. దీని తర్వాత 24జిబి డేటా పరిమితి, 365 రోజుల చెల్లు బాటుతో ఉన్న ప్లాన్ ప్రస్తుత ధర రూ.1,799 వద్ద మారదు. భారత్ ప్రపం చంలో రెండవ అతిపెద్ద టెలికం సబ్‌స్క్రై బర్ మార్కెట్ అయినప్పటికీ, ఇప్పటికీ తక్కువ టారిఫ్‌రేట్లను వసూలు చేస్తున్నా యి. భారతీయ టెలికం మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయించే లక్ష్యంతో రంగం లోకి దిగిన జియో, ఉచిత ప్లాన్‌ల నుంచి తక్కువ ధరకు సేవలను అందించడం వరకు చందాదారులను ఆకర్షించే వ్యూహాన్ని ప్రారంభంలో అనుసరించింది. జియో నుంచి వ్యాపార యుద్ధాన్ని తట్టుకునేం దుకు తోటి టెలికం సర్వీస్ కంపెనీలు పోటీని తట్టుకునేందుకు టారిఫ్‌లను తగ్గించడమే కాకుండా సొంతంగా టారిఫ్‌లను పెంచుకోలేని దుస్థితిని ఎదుర్కొన్నాయి. ఈ పరిస్థితిలో ఎయిర్‌టెల్ టారిఫ్‌ల పెంపుకు పిలుపు నిచ్చింది.

# హెచ్‌డిఎఫ్‌సి కొత్త నిబంధనలు

**ముంబై, జూన్ 29:** భారతదేశంలో అతి పెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు క్రెడిట్ కార్డు హోల్డర్‌ల కోసం తన నిబంధనలు, షరతులను సవరిం చింది. కొత్త నిబంధనలు ఆగస్టు 1, 2024 నుంచి అమల్లోకి వస్తాయి. థర్డ్ పార్టీ పేమెంట్ యాప్‌లను ఉపయోగించే ఛార్జీల లావాదేవీలకు ఒకశాతం వసూలు చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. రూ.50వేల కంటే ఎక్కువ లావాదేవీలకు ఒకశాతం ఛార్జ్ చేయను న్నారు. ఒక్కో లావాదేవీకి రూ.3 వేల పరిమితి ఉంది. అయితే బీమా లావాదేవీలు ఈ ఛార్జీల నుంచి మినహా యించబడ్డాయి. రూ.15వేల కంటే ఎక్కువ ఇంధన లావాదేవీలపై ఒకశాతం ఛార్జీ విధించ బడుతుంది. రూ.15వేల కంటే తక్కువ లావాదేవీల పై అదనపు ఛార్జీలు ఉండవు. రూ.15వేల కంటే ఎక్కువ లావాదేవీల కు మొత్తంపై ఒక శాతం ఛార్జ్ చేయబడుతుంది. ఒక్కో లావాదేవీకి రూ.3వేల పరిమితి ఉంది. కళాశాల లేదా పాఠశాల వెబ్‌సైట్, వారి పిఒఎస్ మెషీన్‌ల ద్వారా నేరుగా చేసే



లావాదేవీలకు ఎటువంటి ఛార్జీలు ఉండవు. ప్రతి లావాదేవీపై రూ.3వేల పరిమితి వర్తి స్తుంది. అన్ని అంతర్జాతీయ లేదా క్రాస్ కరెన్సీ లావాదేవీలపై 3.5శాతం మార్కప్ రుసుము విధిస్తారు. ఆలస్య చెల్లింపుల రుసుము బకాయి మొత్తాన్ని బట్టి రూ.100నుంచి రూ.300 కి సవరించబడింది. స్టేట్‌మెంట్ క్రెడిట్ లేదా క్యాష్‌బ్యాక్‌పై రివార్డ్‌లను రీడీమ్ చేసుకునే కస్టమర్‌ల నుంచి రూ.50 రిడీమ్ రుసుము వసూలు చేయబడుతుంది. రివాల్వింగ్ క్రెడిట్ సౌకర్యాలను ఉపయోగించే కస్టమర్లకు నెలకు 3.75శాతం ఛార్జీ విధిస్తారు. ఏదైనా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌స్టోర్‌లో సులభమైన ఇఎంఐఎంపికను పొంద డానికి, కస్టమర్‌లు గరిష్టంగా రూ.299 వరకు ఇఎంఐ ప్రాసెసింగ్ రుసుమును చెల్లించాలి. ఇదికాకుండా, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు టాటా న్యూ ఇన్ఫినిటీ, టాటా న్యూ ప్లస్ క్రెడిట్ కార్డ్‌ల నిబంధనల ను ఆగస్టు 1, 2024 నుంచి మార్చింది.

పేటిఎం, మొబిక్విక్, చెక్ వంటి థర్డ్ పార్టీ చెల్లింపుయాప్‌ల ద్వారా చేసే ఛార్జీల లావాదేవీలపై లావా దేవీ మొత్తంపై కూడా ఒక శాతం ఛార్జీ విధించనున్నారు. ఒక్కోలావా దేవీకి చెల్లింపు పరిమితిరూ.3వేలు. రూ.50వేల కంటే ఎక్కువ యుటి లిటీ లావాదేవీలపై ఒకశాతంఛార్జీ, రూ.50వేల కంటే తక్కువ లావా దేవీలపై అదనపు ఛార్జీలు లేవు. అయితే

# ఇకపై బెంగళూరు నుంచి అబుదాబికి డైరెక్ట్ ఫ్లైట్: ఇండిగో



**ముంబై, జూన్ 29:** ప్రముఖ ఎయిర్‌లైన్ సంస్థ ఇండిగో అబుదాబీకి పెరుగుతున్న ప్రయాణి కుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 1 నుంచి బెంగళూరు-అబుదాబి మధ్య డైరెక్ట్ ఫ్లైట్ ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. భారతీయ ప్రయాణికులకు సేవలందించడం మాత్రమే కాదు, అంతర్జాతీయ పర్యటనను కూడా సులభ తరం చేయడానికి ఇండిగో ఈ నిర్ణయం తీసు కుంది. దీంతో ఇండిగో వారానికి ఆరు సార్లు బెంగళూరు నుంచి అబుదాబికి, అబుదాబి నుంచి బెంగళూరు కు ఫ్లైట్స్ నడపడానికి సిద్ధమైంది. బెంగ ళూరు నుంచి 6ఇ 1438 విమానం మంగళవారం మినహా ప్రతి రోజూ రాత్రి 9:25 గంటలకు బెంగళూరు లోని కెంపెగౌడ విమానాశ్రయం నుంచి బయలుదేరి రాత్రి 11:30 గంటలకు అబుదాబి చేరుకుంటుంది. అదే విధంగా బుధవారం మినహా అబుదాబి నుంచి అర్ధరాత్రి 12:30 గంటలకు బయలుదేఇర 6ఇ 1439 విమానం మరుసటి రోజు ఉదయం 5:45 గంటలకు కెంపెగౌడ విమానాశ్రయంలో ల్యాండ్ అవుతుంది. బెంగళూరు నుంచి అబుదాబి వెళ్లాలనుకునే వారికి ఇండిగో చేసిన ప్రటకన ఓ గుడ్ న్యూస్ అనే చెప్పారు. సంస్థ తన పరిధిని ఎప్పటికప్పుడు విస్తరిస్తూ, ప్రజలను తమదైన రీతిలో సేవలందిస్తూ ఉంది. రాబోయే రోజుల్లో ప్రయాణికుల అవసరాలను బట్టి తన సర్వీసును మరింత పెంచనున్నట్లు తెలిసింది.


### ఐపిఒకు ఎమ్‌క్యూర్ ఫార్మాస్యూటికల్స్

**ముంబై, జూన్ 29:** ఎమ్‌క్యూర్ ఫార్మాస్యూటి కల్స్ లిమిటెడ్ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ రూ.10 పేష్ వాల్యూ కలిగిన ఒక్కో ఈక్విటీ షేర్‌ఖు రూ.960 నుంచి రూ.1,008 వరకు నిర్ణయించారు. ఎమ్‌క్యూర్ ఫార్మాస్యూటికల్స్ ఐపిఒ సబ్‌స్క్రి ప్షన్ కోసం జులై 3 బుధ వారం ఓపెన్ అయి జులై 5 శుక్రవారంతో ముగు స్తుంది. ఎమ్‌క్యూర్ ఫార్మాస్యూటికల్స్ ఐపిఒ కోసం యాంకర్ ఇన్వెస్టర్లకు కేటాయింపు జులై 2 మంగళ వారం జరగనుంది. ఎమ్‌క్యూర్ ఫార్మా ఐపిఒ పబ్లిక్ ఇష్యూలో 50శాతం కంటే ఎక్కువ షేర్లను క్వాలి ఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారులకు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్‌స్టి ట్యూషనల్ ఇన్వె స్టర్లకు 15శాతం కంటే తక్కువ కాకుండా, ఆఫర్ లో 35శాతం కంటే తక్కువ కాకుండా రిజర్వ్ చేసింది. రిటైల్ పెట్టుబడిదారుల కోసం రిజర్వ్ చేశారు. ఉద్యోగుల భారం 1,08,900 ఈక్వి టీ షేర్ల వరకు రిజర్వ్ అవుతుంది. తాత్కా లికంగా ఎమ్‌క్యూర్ ఫార్మా ఐపిఒ ఆధారంగా షేర్ల కేటా యింపు జులై 8, సోమవారం ఖరారు చేశారు. కంపెనీ జులై 9 మంగళ వారం రిఫండ్‌లను ప్రారంభిస్తుంది. అయితే రీఫండ్ తర్వాత అదే రోజుల షేర్లు కేటా యింపుదారుల డీమ్యాట్ ఖాతాలో జమ చేస్తారు. ఎమ్‌క్యూర్ ఫార్మా షేర్ బుధ వారం అంటే జులై 10న బిఎస్‌ఇ, ఎన్ ఎస్‌ఇలో లిస్ట్ అయ్యే అవకాశం ఉంది. సంస్త అనేక చికిత్సా రంగాలలో అంతర్జాతీయంగా విస్తృత శ్రేణి ఔషధ ఉత్పత్తులను తయారు చేస్తోంది.

# ఉక్కు తయారీదారులకు పిసిఐ బొగ్గు

**న్యూఢిల్లీ, జూన్ 29:** భారత్‌లో ఇటీవల కాలంలో ఉక్కుకు డిమాండ్ భారీగా పెరుగుతుంది. దీంతో దేశీయ తయారీదారులు అవసరాల కోసం ఉక్కు తయారీలో ఉపయోగపడే పిసిఐ బొగ్గును ఇతర దేశాల నుంచి ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్నారు. ఈ నేపథ్యం లో వాటి దిగుమతులను తగ్గిం చడానికి వారికి కోకింగ్ కోల్, పిసిఐ బొగ్గును అందించాలని ప్రభుత్వం చూస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన విధివిధా నాలు ఖరారు చేసే ప్రక్రియలో ప్రభుత్వం ఉందని సీనియర్ అధికారి తెలిపింది.

పిసిఐ (పల్వరైజ్డ్ కోల్ ఇంజెక్షన్) బొగ్గు అనేది ఒక రకమైన మెటలర్జికల్ బొగ్గు. దీనికి ఉక్కు తయారీలో ఉపయోగి స్తారు. ఇది స్టీల్ ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచడానికి, కార్బన్ ఉద్గారాలను తగ్గిం చడానికి సహాయపడుతుంది. అయితే దీనిని విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న తరు ణంలో దేశీయంగా ప్రభుత్వమే అందించాలని చూస్తుంది. దీంతో పిసిఐ బొగ్గు కోసం ఇతర దేశాలపై ఆధారపడడం చాలా వరకు తగ్గుతుందని ప్రభుత్వం భావి స్తుంది. సీనియర్ అధికారి మాట్లాడుతూ, ప్రత్యేకంగా ఉక్కు రంగానికి మాత్రమే పిసిఐ బొగ్గును అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం దేశంలోని చాలా ఉక్కు తయారీదారులు పిసిఐ బొగ్గును దిగుమతి చేసుకుంటున్నారు. 2030 నాటికి దాని డిమాండ్ 20-30 మిలియన్ టన్నుల మధనయ పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు అధికారి తెలిపారు. ఉక్కు రంగ డిమాండ్‌ను తీర్చడానికి ప్రభుత్వం ఎనిమిది కోకింగ్ కోల్ వాషరీలను ఏర్పాటు చేస్తుంది. వీటి ద్వారా 2030 నాటికి దేశంలో ఉక్కు రంగ డిమాండ్‌ను తీర్చడానికి కనీసం 60 మిలయన్ టన్నుల వాష్డ్ కోకింద్ బొగ్గును కలిగి ఉంటామని కూడా ఆ అధికారి అంచనా వేశారు. కోకింగ్ బొగ్గు దిగుమతులు ఎఫ్‌వై24లో 57.22 మిలియన్ టన్నులుగా నమోదైంది. ఇది ఎఫ్‌వై23లో 54.46 మిలియన్ టన్నులుగా ఉంది.








Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.